జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జ్‌లు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

రంగారెడ్డి | గురువారం 25 సెప్టెంబర్ 2025 | సంపుటి : 15 | సంచిక : 263 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్నిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

# ఆంధ్రప్రదేశ్ దేశానికి అన్నపూర్ణలాంటిది

- విజయవాడ పర్యటన.. నా జీవితంలో మరిచిపోలేను
- ఈ రాష్ట్రం అన్ని రంగాల్లో దూసుకెళ్తోంది
- విజయవాడ హాట్ సిటీ.. కూల్ పీపుల్
- ఇది అభివృద్ధి చెందిన గొప్ప నగరంగా మారాలి
- చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం వికసిత్ ఆంధ్రప్రదేశ్ దిశగా దూసుకెళ్తోంది.
- దసరా ఉత్సవాలకు ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్



విజయవాడ

ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ పున్నమి ఘాట్‌లో నిర్వహిస్తున్న విజయవాడ ఉత్సవ్‌లో పాల్గొన్నారు. ఉపరాష్ట్రపతి అయ్యాక తొలిసారి విజయవాడ పర్యటనకు రావడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. "ఆంధ్రప్రదేశ్ దేశానికి అన్నపూర్ణలాంటిది. ఈ రాష్ట్రం అన్ని రంగాల్లో దూసుకెళ్తోంది. విజయవాడ హాట్ సిటీ.. కూల్ పీపుల్. ఇది అభివృద్ధి చెందిన గొప్ప నగరంగా మారాలి. చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం వికసిత్ ఆంధ్రప్రదేశ్ దిశగా దూసుకెళ్తోంది. ఈ పర్యటనను నా జీవితంలో మరిచిపోలేను. తెలుగువారి సంస్కృతి, సంప్రదాయాలు చాలా గొప్పవి. ప్రజలందరికీ దుర్గమ్మ ఆశీస్సులు ఉండాలి.. జై ఆంధ్రప్రదేశ్" అని ఉపరాష్ట్రపతి అన్నారు




## భారీగా మావోయిస్టుల లొంగుబాటు

- ఛత్తీస్‌గఢ్ దంతెవాడ జిల్లా ఎస్పి గౌరవ్ రాయ్ ఎదుట లొంగిపోయిన 71 మంది మావోయిస్టులు
- వీరిలో 50 మంది పురుషులు, 21 మంది మహిళలు
- అందులో 30 మందిపై రూ.64 లక్షల రివార్డు




## ప్రయాణం... భారమే

- అమెరికా వద్దంటోంది..
- ఐదు దేశాలు... రా రమ్మంటున్నాయ్
- హెచ్-1బీ వీసా కోసం కొత్తగా దరఖాస్తు చేసుకునేవారు ఏకంగా లక్ష డాలర్లు (సుమారు 88 లక్షల రూపాయలు) ఫీజుగా చెల్లించాలన్న నిబంధన ఇప్పుడు పెను సవాలు




## ఉద్యోగులకు భారతీయ రైల్వే గుడ్‌న్యూస్

- 78 రోజుల బోనస్ ఇచ్చేందుకు కేంద్ర కేబినెట్ ఆమోదం..!
- 10.91లక్షల మంది ఉద్యోగులకు రూ.1865.68 కోట్ల బోనస్
- బిహార్‌లో పలు అభివృద్ధి పనులకు ఆమోదం



## మత్స్యకారులతో త్వరలో సమావేశం

- డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్
- కూటమి ప్రభుత్వం కష్ట జీవులకు భరోసా కల్పిస్తుంది
- ఆ క్రమంలో ఉప్పాడ మత్స్యకారుల సమస్యలను సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్తా
- మత్స్యకారుల సంక్షేమం కోసం తాము ప్రాధాన్యమిస్తా
- ఉప్పాడ మత్స్యకారుల సమస్యలు తన దృష్టిలో ఉన్నాయి
- అసెంబ్లీ సమావేశాలు ముగిసిన అనంతరం తానే స్వయంగా ఉప్పాడ మత్స్యకారులతో సమావేశమై.. అన్ని సమస్యలను వారితో సమగ్రంగా చర్చిస్తా

అమరావతి

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం కష్ట జీవులకు భరోసా కల్పిస్తుందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. ఆ క్రమంలో ఉప్పాడ మత్స్యకారుల సమస్యలను సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్తానని ఆయన హామీ ఇచ్చారు. మత్స్యకారుల సంక్షేమం - మిగతా3లో



- తాము అధికారంలోకి వచ్చిన తర్వాత రిజర్వేషన్లపై 50 శాతం పరిమితిని తొలగిస్తాం
- నేటికీ ఈ దేశంలో అత్యంత వెనుకబడిన తరగతులు, దళితులు, గిరిజనులు, మైనారిటీలవారు ఉన్నారు
- వారిలోని అర్హులైనవారికి అన్నింటా భాగస్వామ్యం లభించడం లేదు.. దేశం అంతటా ఇలానే ఉంది.
- తాము కుల గణన నిర్వహించి, ఈ దేశంలో దళితులు, అత్యంత వెనుకబడిన తరగతుల నిజమైన జనాభాను చూపించాలనుకుంటున్నాం

## బీహార్‌లో విజయానికి.. రాహుల్ 10 పాయింట్ల ప్రణాళిక







## నాలుగు రాజ్యసభ స్థానాలు.. మూడు వేర్వేరు ఎన్నికలు!

- జమ్ముకశ్మీర్‌లో చాలాకాలం నుంచి ఖాళీగా ఉన్న నాలుగు రాజ్యసభ స్థానాలకు ఎన్నికలు
- దాదాపు నాలుగేళ్లుగా నాలుగు రాజ్యసభ స్థానాలు ఖాళీ
- వీటితోపాటు పంజాబ్‌లో ఒక రాజ్యసభ స్థానానికి కూడా ఎన్నికలు
- జమ్ముకశ్మీర్‌లో ఖాళీగా ఉన్న నాలుగు రాజ్యసభ స్థానాలకు మూడు వేర్వేరు ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఎన్నికల సంఘం వెల్లడి

# బీహార్‌లో విజయానికి.. రాహుల్ 10 పాయింట్ల ప్రణాళిక

**న్యూఢిల్లీ:** బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ కూటమి గెలిస్తే, రూ. 25 కోట్లకు పైగా విలువైన ప్రైవేట్, ప్రభుత్వ కాంట్రాక్టులలో అత్యంత వెనుకబడిన తరగతులకు (ఈబీసీ) రిజర్వేషన్లు కల్పిస్తుందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రకటించారు. పట్నాలో జరిగిన అతి పిఛ్రా న్యాయ సంకల్ప్ సింపోజియంలో రాహుల్ మాట్లాడుతూ తాము అధికారంలోకి వచ్చిన తర్వాత రిజర్వేషన్లపై 50 శాతం పరిమితిని తొలగిస్తామని హామీనిచ్చారు. నేటికీ ఈ దేశంలో అత్యంత వెనుకబడిన తరగతులు, దళితులు, గిరిజనులు, మైనారిటీలవారు ఉన్నారు. వారిలోని అర్హులైనవారికి అన్నింటా భాగస్వామ్యం లభించడం లేదు. దేశం అంతటా ఇలానే ఉంది. తాము కుల గణన నిర్వహించి, ఈ దేశంలో దళితులు, అత్యంత వెనుకబడిన తరగతుల నిజమైన జనాభాను చూపించాలనుకుంటున్నామని రాహుల్ పేర్కొన్నారు. బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్‌పై విమర్శలు గుప్పిస్తూ, జేడీయూ ప్రభుత్వం ఈబీసీలను ఓటు బ్యాంకుగా మాత్రమే ఉపయోగించుకుంటున్నదని ఆరోపించారు. న్యాయ సంకల్ప్ సింపోజియంలో పది అంశాల తీర్మానాన్ని రాహుల్




ఆవిష్కరించారు. రాష్ట్రంలో కూటమి అధికారంలోకి వచ్చినప్పుడు దీనిని అమలు చేస్తామని తెలిపారు. 'ఎక్స్'లో కాంగ్రెస్ పోస్ట్ లోని వివరాల ప్రకారం పది అంశాలు..

1. అత్యంత వెనుకబడిన తరగతులపై దురాగతాల నివారణ చట్టానికి ఆమోదం.
2. పంచాయతీలు, పట్టణ స్థానిక సంస్థల్లో ఈబీసీలకు రిజర్వేషన్లను 20శాతం నుండి 30శాతానికి పెంచడం.
3. రిజర్వేషన్లపై 50 శాతం పరిమితిని ఎత్తివేయడానికి రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్‌ను సవరించడం.
4. నియామకాలలో సముచితమైనది కాదు (ఎన్ఎఫ్ఎస్) నిబంధన చెల్లదని ప్రకటించడం.
5. ఈబీసీ జాబితా రూపకల్పనలో సమతుల్యానికి ఒక కమిటీని ఏర్పాటు చేయడం.
6. భూమిలేని కుటుంబాలకు భూమిని కేటాయించడం.
7. పట్టణ ప్రాంతాల్లో, గ్రామీణ ప్రాంతాల్లో ఈబీసీల గుర్తింపునకు ప్రత్యేక చర్యలు.
8. విద్యా హక్కు చట్టం (2010) కింద ప్రైవేట్ పాఠశాలల్లో రిజర్వ్ చేసిన సీట్లలో సగం ఈబీసీ, ఓబీసీ, దళిత, గిరిజన వర్గాల పిల్లలకు కేటాయింపు.
9 రూ.25 కోట్ల వరకు ప్రభుత్వ కాంట్రాక్టులలో ఈబీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, ఓబీసీలకు 50శాతం రిజర్వేషన్లు కల్పించడం.
10. రాజ్యాంగంలోని ఆర్టికల్ 15(5) కింద అన్ని ప్రైవేట్ విద్యా సంస్థలలో రిజర్వేషన్లను వర్తింపజేయడం.

బీహార్ ఈ ఏడాది అక్టోబర్-నవంబర్‌లలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ప్రస్తుతం ప్రముఖ పార్టీల మధ్య సీట్ల పంపకాల చర్చలు కొనసాగుతున్నాయి.

# ప్రయాణం... భారమే

**ముంబై :** అమెరికాలో ఉద్యోగం సాధించి స్థిరపడాలనే ఎందరో భారతీయ నిపుణుల ఆశలకు ట్రంప్ ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త నిబంధన గట్టి దెబ్బ కొట్టింది. హెచ్-1బీ వీసా కోసం కొత్తగా దరఖాస్తు చేసుకునేవారు ఏకంగా లక్ష డాలర్లు (సుమారు 88 లక్షల రూపాయలు) ఫీజుగా చెల్లించాలన్న నిబంధన ఇప్పుడు పెను సవాలుగా మారింది. దీంతో అమెరికాలో ఉద్యోగం అత్యంత ఖరీదైన వ్యవహారంగా మారడంతో, నైపుణ్యం కలిగిన భారతీయులు ఇతర దేశాల వైపు చూస్తున్నారు. మెరుగైన అవకాశాలు, సులభమైన వీసా నిబంధనలు అందిస్తున్న పలు దేశాలు వారికి ఆశాకిరణంగా కనిపిస్తున్నాయి.ప్రస్తుతం భారతీయ నిపుణులకు అత్యంత ఆకర్షణీయమైన దేశంగా కెనడా నిలుస్తోంది. అక్కడి ఫెడరల్ స్కిల్డ్ వర్కర్ ప్రోగ్రామ్ ద్వారా విదేశీ నిపుణులు సులభంగా వర్క్ వీసా పొందవచ్చు. ముఖ్యంగా ఐటీ రంగంలో విస్తృత అవకాశాలు ఉండటం, శాశ్వత నివాసం (పీఆర్) ప్రక్రియ కూడా సులభతరం కావడంతో చాలామంది కెనడాను ఎంచుకుంటున్నారు.యూరప్‌లో ఆర్థికశక్తిగా పేరొందిన జర్మనీ కూడా నిపుణులకు మంచి గమ్యస్థానంగా ఉంది. ముఖ్యంగా తయారీ, ఇంజినీరింగ్ రంగాల్లో ఇక్కడ ఉద్యోగాలు పుష్కలంగా ఉన్నాయి. జాబ్ సీకర్ వీసాతో ఆరు నెలల పాటు అక్కడే ఉండి ఉద్యోగం వెతుక్కునే సౌలభ్యం ఉంది. ఉద్యోగం లభించగానే దాన్ని వర్క్ పర్మిట్‌గా మార్చుకోవచ్చు. యూరోపియన్ యూనియన్ బ్లూ కార్డ్ ప్రోగ్రామ్ కూడా జర్మనీలో పనిచేయడానికి మార్గం సుగమం చేస్తోంది.ఆసియాలోనే మంచి అవకాశాలు కోరుకునే వారికి సింగపూర్ సరైన ఎంపిక. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐటీ), బ్యాంకింగ్, మార్కెటింగ్ రంగాల్లో నైపుణ్యం ఉన్నవారికి 'ఎంప్లాయ్‌మెంట్ పాస్ (ఈపీ)' ద్వారా వీసా ప్రక్రియ వేగంగా పూర్తవుతుంది. ఇక్కడ జీతాలు కూడా చాలా ఆకర్షణీయంగా ఉండటం మరో ప్రత్యేకత.మధ్యప్రాచ్యంలో యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) భారతీయులకు మరో గొప్ప అవకాశం. ఇక్కడ వీసా ప్రక్రియ చాలా సులభం, పైగా ఆదాయపు పన్ను లేకపోవడం అతిపెద్ద ప్రయోజనం. ఐటీ, హెల్త్‌కేర్, హాస్పిటాలిటీ, నిర్మాణ రంగాల్లో ఉద్యోగాలు అధికం. భారతదేశానికి దగ్గరగా ఉండటం, పన్ను రహిత జీతం వంటి కారణాలతో యూఏఈ వైపు మొగ్గు చూపుతున్నారు.అదేవిధంగా, ఆస్ట్రేలియా కూడా మెరుగైన జీవన ప్రమాణాలు, అనుకూలమైన పని వాతావరణంతో నిపుణులను ఆకర్షిస్తోంది. జనరల్ స్కిల్డ్ మైగ్రేషన్ (జీఎస్ఎం) ప్రోగ్రామ్ ద్వారా నైపుణ్యం కలిగిన వారికి మార్గం సులభం.




ఐటీ, ఇంజినీరింగ్, హెల్త్‌కేర్, విద్య వంటి రంగాల్లో డిమాండ్ ఎక్కువగా ఉంది. మొత్తంగా, అమెరికా కొత్త నిబంధనల నేపథ్యంలో భారత నిపుణులు తమ కెరీర్ ప్రణాళికలను మార్చుకుంటూ, స్వాగతం పలుకుతున్న ఇతర దేశాల్లో తమ భవిష్యత్తును వెతుక్కుంటున్నారు.

**ప్రయాణం...భారమే**

మెరికా అధ్యక్షుడు భారత్ తమ మిత్ర దేశం, నరేంద్రమయోదీ తన మిత్రుడు అంటూనే దెబ్బమీద దెబ్బ కొడుతున్నాడు. ఇప్పటికే టారిఫ్‌లు విధించారు. తాజాగా హెచ్?1బీ వీసాలో లాటరీ సిస్టం రద్దు చేశారు. అమెరికా వెళ్లేవారు లక్ష డాలర్లు చెల్లించాలని నిబంధన విధించారు. తాజాగా అమెరికా విమాన ప్రయాణ చార్జీలు కూడా పెంచేశారు. అమెరికా నుంచి ఇండియాకు విమాన ప్రయాణం ఎప్పుడూ ఆసక్తికరం, కానీ ధరలు సీజన్, బుకింగ్ సమయం, ఎయిర్‌లైన్ మీద ఆధారపడి మారతాయి.2025 సెప్టెంబర్?అక్టోబర్ మధ్య ?ఇఅమెరికా నుంచి ఇండియాకు రౌండ్?ట్రిప్ టికెట్లు సగటున 500 నుంచి 800 డాలర్ల మధ్య ఉన్నాయి. ఒక్కో వై టికెట్లు 300 నుంచి 400 నుండి మొదలవుతాయి. డల్లాస్ నుండి ఇండియాకు ధరలు 495?670 (సెప్టెంబర్ 20, 2025 డేటా). ఇదే డల్లాస్ టు ఇండియా (2 రోజుల క్రితం) రూ.49,500 నుంచి రూ.60 వేలు. న్యూయార్క్ టు ముంబై 584 (కువైట్ ఎయిర్‌వేస్, అక్టోబర్ 7?14). వాషింగ్టన్ టు ఢిల్లీ రూ.339 నుంచి (ఎయిర్ ఇండియా, ఒక్కో వై). ఆఫ్?పీక్ సీజన్ (సెప్టెంబర్)లో ధరలు తక్కువగా ఉంటాయి, అయితే పీక్ సీజన్ (డిసెంబర్)లో 1,300 డాలర్ల వరకు పెరుగుతాయి. ఇండియా నుండి అమెరికాకు వెనక్కి వస్తే, టికెట్లు రూ41 వేలు(490 డాలర్లు) నుంచి?మొదలవుతాయి. డల్లాస్ ధరలు గత రెండు రోజుల్లో స్థిరంగా ఉన్నాయి, కానీ డిమాండ్‌తో మారే అవకాశం ఉంది.

**ఈ ఏడాది ధరల ట్రెండ్స్..**

ఫ్లైట్ ధరలు సీజన్, ఫెస్టివల్స్, వీక్‌డేస్‌పై ఆధారపడతాయి. 2025 ట్రెండ్స్ సెప్టెంబర్ (495?777) డాలర్లు, జనవరి, ఫిబ్రవరి (20% తక్కువ). డల్లాస్ నుండి ఇప్పుడు 495?670 డాలర్ల రేంజ్‌లో ఉంది. డిసెంబర్ (1,347 డాలర్లు సగటు), సమ్మర్, ఫెస్టివల్స్ (దీపావళి, హోలీ). డల్లాస్ ధరలు డిసెంబర్‌లో రూ.75,000 (900 డాలర్ల) వరకు పెరిగే అవకాశం. మంగళవారం, బుధవారం ఫ్లైట్స్ 20% చౌక. డల్లాస్ నుండి వీకెండ్ టికెట్లు 50? 100 డాలర్లు ఎక్కువ. గూగుల్ ఫ్లైట్స్ ప్రకారం, ధరలు టేకాఫ్‌కు ముందు 45 సార్లు మారతాయి. డల్లాస్ ధరలు రెండు రోజుల క్రితం రూ.49,500? రూ.60 వేలు నుంచి స్థిరంగా 590? 715 డాలర్ల రేంజ్‌లో ఉన్నాయి. 2025లో ఫ్లైట్ ధరలు 2?3% పెరిగే అవకాశం.

## ఉద్యోగులకు భారతీయ రైల్వే గుడ్‌న్యూస్

ఉద్యోగులకు భారతీయ రైల్వే తీపికబురు చెప్పింది. దీపావళి సందర్భంగా ఉద్యోగులకు 78 రోజుల ఉత్పత్తి ఆధారిత బోస్ ఇచ్చేందుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర కేబినెట్ మంగళవారం సమావేశమైంది. ఈ సందర్భంగా పలు కీలక నిర్ణయాలకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. 10.91లక్షల మంది ఉద్యోగులకు




రూ.1865.68 కోట్ల బోనస్ చెల్లించనున్నది. ఈ సందర్భంగా కేంబినెట్ బిహార్‌లో పలు అభివృద్ధి పనులకు ఆమోదం తెలిపింది. తర్వలోనే బిహార్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో రూ.2,192 కోట్లతో రైల్వే డబ్లింగ్‌కు కేబినెట్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. భక్తియార్‌పూర్-రాజ్‌గిర్-తిలయ్యా రైల్వేలైన్‌కు ఆమోదించింది. అలాగే, రూ.3,822.31 కోట్లతో నాలుగు వరుసల జాతీయ రహదారి నిర్మాణానికి ఆమోదం తెలిపింది. ఇదిలా ఉండగా.. గతేడాది దాదాపు 11 లక్షల మంది రైల్వే ఉద్యోగులకు కేంద్రం బోనస్ ఇచ్చింది. మోదీ ప్రభుత్వం రైల్వే ఉద్యోగులకు రూ.2,029 కోట్ల బోనస్‌ను ఆమోదించింది. అర్హత కలిగిన రైల్వే ఉద్యోగికి 78 రోజులకు గరిష్టంగా రూ.17,951 చెల్లించనున్నారు. ఈ మొత్తాన్ని వివిధ రకాల రైల్వే ఉద్యోగులకు ఇవ్వనున్నారు. ఇందులో ట్రాక్ మెయింటెయినర్లు, లోకోమోటివ్ పైలట్లు, రైలు మేనేజర్లు (గార్డులు), స్టేషన్ మాస్టర్లు, సూపర్‌వైజర్లు, టెక్నీషియన్లు, టెక్నీషియన్ హెల్పర్లు, పాయింట్స్‌మెన్, మినిస్టీరియల్ సిబ్బంది, ఇతర గ్రూప్ సీ ఉద్యోగులు ఉన్నారు. 2024-25 సంవత్సరంలో రైల్వేల పనితీరు చాలా బాగుంది. రైల్వేలు రికార్డు స్థాయిలో 1614.90 మిలియన్ టన్నుల సరుకును.. దాదాపు 7.3 బిలియన్ల ప్రయాణికులను రవాణా చేశాయని ప్రభుత్వం తెలిపింది. నేషనల్ షిప్ బిల్డింగ్ మిషన్‌కు కేంద్ర మంత్రి కూడా ఆమోదం తెలిపారని వైష్ణవ్ వెల్లడించారు

## లేహ్ లద్దాక్‌లో తీవ్ర ఉద్రిక్తత.. కేంద్రం సంచలన నిర్ణయం

ఢిల్లీ: లద్దాఖ్‌లో ఆందోళనలు హింసాత్మకంగా మారాయి. ఈ క్రమంలో నలుగురు మృతిచెందగా, 50 మందికిపైగా గాయాలైనట్లు అధికారులు వెల్లడించారు. లద్దాఖ్‌కు రాష్ట్ర హెూదా ఇవ్వాలంటూ విద్యార్థులు ఆందోళనలు చేపట్టారు. ఆందోళనకారులపై పోలీసులు లాఠీఛార్జ్ చేశారు. లేహ్ నగరంలో ఆందోళనకారులు బీజేపీ కార్యాలయాన్ని తగలబెట్టారు.



పోలీసులతో ఘర్షణకు దిగారు. పెద్ద సంఖ్యలో యువత నిరసన ర్యాలీలో పాల్గొన్నారు. ఈ క్రమంలో నిరసనలపై కేంద్రం బ్యాన్ విధించింది. ఎలాంటి ఆందోళనలకు అనుమతి లేదని కేంద్రం స్పష్టం చేసింది. హింస చెలరేగడంతో లద్దాఖ్ ఉద్యమకారుడు, విద్యావేత్త, పర్యావరణ కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్ తన 15 రోజుల దీక్ష విరమించారు. లద్దాఖ్‌కు రాష్ట్ర హెూదా కోరుతూ జరిగిన ఆందోళనలు హింసాత్మకంగా మారిన నేపథ్యంలో ఆయన దీక్షను ముగించారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో నగరంలో ఆంక్షలు విధించారు. వాంగ్‌చుక్ మాట్లాడుతూ.. ఇది 'జెన్-జెడ్ విప్లవం'గా అభివర్ణించారు. లద్దాఖ్‌ను 6వ షెడ్యూల్ కింద చేర్చాలని ఆయన డిమాండ్ చేస్తున్నారు. ప్రదర్శనలపై నిషేధం విధించిన ప్రభుత్వం.. శాంతి భద్రతల దృష్ట్యా ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది గుమికూడే సమావేశాలు, ర్యాలీలపై నిషేధం విధించింది. ముందుగా అనుమతి లేకుండా ఎలాంటి ప్రకటనలు చేయరాదని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. జమ్మూకశ్మీర్‌కు ప్రత్యేక హెూదా కల్పించే ఆర్టికల్ 370ను 2019 ఆగస్టులో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ సర్కార్ రద్దు చేసిన సంగతి తెలిసిందే. ఆ రాష్ట్రాన్ని జమ్మూకశ్మీర్, లద్దాఖ్ కేంద్ర పాలిత ప్రాంతాలుగా విభజించడంతో.. రాష్ట్ర హెూదా, 6వ షెడ్యూల్ అమలు కోసం డిమాండ్లు ఊపందుకున్నాయి. ఈ క్రమంలో రాష్ట్ర హెూదా, రాజ్యాంగపరమైన భద్రతలు కల్పించాలన్న డిమాండ్‌తో ఆందోళనకారులు లేహ్ రోడ్లపైకి వచ్చి నిరసనలు చేపట్టారు.

## నాలుగు రాజ్యసభ స్థానాలు.. మూడు వేర్వేరు ఎన్నికలు..!



జమ్ముకశ్మీర్‌లో చాలాకాలం నుంచి ఖాళీగా ఉన్న నాలుగు రాజ్యసభ స్థానాలకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. దాదాపు నాలుగేళ్లుగా నాలుగు రాజ్యసభ స్థానాలు ఖాళీగా ఉన్నాయి. వీటితోపాటు పంజాబ్‌లో ఒక రాజ్యసభ స్థానానికి కూడా ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఈసీ తెలిపింది. అయితే జమ్ముకశ్మీర్‌లో ఖాళీగా ఉన్న నాలుగు రాజ్యసభ స్థానాలకు మూడు వేర్వేరు ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఎన్నికల సంఘం వెల్లడించింది. ఆ నాలుగు రాజ్యసభ స్థానాలు మూడు వేర్వేరు ద్వైవార్షిక సైకిళ్లలో ఉన్నాయని, కాబట్టి చట్టప్రకారం ఆ నాలుగు స్థానాలకు వేర్వేరుగా ఎన్నికలు నిర్వహించాల్సి ఉంటుందని తెలిపింది. ఈ మేరకు 'ఏకే వాలియా %జం% భారత ప్రభుత్వం (1994)' కేసులో ఢిల్లీ హైకోర్టు ఇచ్చిన తీర్పును ప్రస్తావించింది. ఖాళీ అయిన రాజ్యసభ స్థానాలు వేర్వేరు కేటగిరీలకు సంబంధించినవై ఉన్నప్పుడు ఆయా స్థానాలకు ఎన్నికలు వేర్వేరుగా నిర్వహించాలని నాడు ఢిల్లీ హైకోర్టు తీర్పు చెప్పింది. జమ్ముకశ్మీర్‌లో రెండు రాజ్యసభ స్థానాలు 2021 ఫిబ్రవరి 15న ఖాళీ కాగా, మరో రెండు స్థానాలు 2021 ఫిబ్రవరి 10 కంటే ముందు ఖాళీ అయ్యాయి. ఆప్ ఎంపీ సంజీవ్ అరోరా తన పదవికి రాజీనామా చేసి రాష్ట్ర క్యాబినెట్‌లో చేరడంతో పంజాబ్‌లో ఒక స్థానం ఖాళీ అయ్యింది. ఈ ఐదు స్థానాలకు ఇప్పుడు ఎన్నికలు జరగబోతున్నాయి. అక్టోబర్ 24న ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరగనుంది. అదేరోజు సాయంత్రం ఐదు గంటలకు ఓట్లను లెక్కించి ఫలితాలు వెల్లడించనున్నారు.

## భారీగా మావోయిస్టుల లొంగుబాటు



**రాయ్‌పూర్:** ఛత్తీస్‌గఢ్‌లో 71 మంది మావోయిస్టులు బుధవారం లొంగిపోయారు. దంతెవాడ జిల్లా ఎస్పీ గౌరవ్ రాయ్ సమక్షంలో లొంగిపోయిన ఈ మావోయిస్టులలో 50మంది పురుషులు, 21మంది మహిళలు ఉన్నారని సమాచారం. లొంగిపోయిన మావోయిస్టులలో 30 మందిపై రూ.64లక్షల రివార్డు ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. మావోయిస్టు వ్యతిరేక ఆపరేషన్లు ముమ్మరంగా అమలు చేయడం, దీనికితోడు ప్రభుత్వ పునరావాస విధానం అమలు అవుతున్నందున నక్సల్స్ కార్యకలాపాలు పూర్తిగా తగ్గిపోతున్నట్లు బస్తర్ ఐజీ సుందర్‌రాజ్ పేర్కొన్నారు. మావోయిస్టుల ఏరివేతను కేంద్ర ప్రభుత్వం మరింత ముమ్మరం చేస్తుండడంతో మావోయిస్టులు లొంగిపోతున్నారన్నారు. లొంగిపోయిన మావోయిస్టులు గతంలో పలు విధ్వంసక సంఘటనలలో పాల్గొన్నారని బస్తర్ ఐజీ వివరించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం వారికి పునరావాసం కల్పిస్తామన్నారు. మావోయిస్టులు హింసాయుత విధానాలు వీడేలా చేయడమే తమ ఉద్దేశమని, జనజీవన స్రవంతిలో కలిసే మావోయిస్టులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు.

**ఛత్తీస్‌గఢ్‌లో ఇద్దరు.. జార?ండ్‌లో ముగ్గురు మావోయిస్టులు మృతి**

ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణపూర్ జిల్లాలో ప్రస్తుతం భద్రతా బలగాల కూంబింగ్ కొనసాగుతోంది. ఈ సందర్భంగా దండకారణ్యంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు మా వోయిస్టులు మృతి చెందారు. అలాగే జార?ండ్‌లో కూడా భద్రతా బలగాలకు, మావో యిస్టుల మధ్య కాల్పులు జరగగా, ఈ కాల్పుల్లో ముగ్గురు మావోయిస్టులు మృతి చెందారు.

## ఇడ్లీ, దోశెపై జీఎస్టీ వద్దు

**చెన్నై :** గతంలో అనేక స్లాబులున్న జిఎస్టి లో సరళీకృతం చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. కేవలం రెండు స్లాబులు మాత్రమే ప్రకటిస్తూ నిర్ణయం తీసుకుంది. అది నిన్నటి నుంచి అమల్లోకి వచ్చింది. ఇది దేశ అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తుందని.. పన్ను విధానంలో సరికొత్త చరిత్రకు నాంది పలుకుతుందని మోడీ ప్రకటించారు. ప్రజల




జీవన విధానంలో కూడా మార్పు వస్తుందని.. ప్రజల ఆదాయం పెరుగుతుందని పేర్కొన్నారు. ఇంతవరకు బాగానే ఉన్నప్పటికీ జీఎస్టీ విధానంలో మోడీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాలలో నిరసనకు కారణమవుతోంది. దక్షిణాది రాష్ట్రాలలో కర్ణాటకలో కాంగ్రెస్, తెలంగాణలో కాంగ్రెస్, ఆంధ్రప్రదేశ్లో కూటమి, తమిళనాడులో డిఎంకె, కేరళలో వామపక్ష పార్టీ అధికారంలో ఉన్నాయి. కర్ణాటక మినహా మిగతా రాష్ట్రాలలో బిజెపి ఇంతవరకు సొంతంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలేకపోయింది. ఏర్పాటు చేసేందుకు అడుగులు వేస్తున్నప్పటికీ అవి అంతగా ఫలప్రదం కావడం లేదు. దక్షిణాది రాష్ట్రాల ప్రజల అవసరాలు ఏమిటో.. ఏ విధంగా అయితే వారు ఆదరిస్తారో ఇప్పటివరకు బిజెపికి ఒక దిశ అంటూ లేకుండా పోయింది. పైగా నాయకత్వం మార్పులను ఎప్పటికప్పుడు చేపడుతూ ఉండడం ఇక్కడి రాష్ట్రాలలో బిజెపికి దెబ్బగా మారింది. అటువంటి వాటి నుంచి గుణ పాఠాలు నేర్చుకోకపోగా.. మరింత పనికిమాలిన నిర్ణయాలను బిజెపి ప్రభుత్వం తీసుకుంటున్నది. అది అంతిమంగా ఇక్కడ ప్రజల జీవితాలపై తీవ్రమైన ప్రభావాన్ని చూపిస్తోంది.కేంద్ర ప్రభుత్వం తాజాగా జిఎస్టి విషయంలో సంచలన నిర్ణయం తీసుకుంది. ఇంతవరకు బాగానే ఉన్నప్పటికీ దక్షిణాది ప్రజలు ఇష్టంగా తినే ఇడ్లీ, దోశలపై జీఎస్టీ విధానాన్ని యధావిధిగా ఉంచడం పట్ల నిరసన వ్యక్తం అవుతుంది. ఉత్తరాది రాష్ట్రాలలో తినే చపాతి, పరోటా పై జిఎస్టి లేకుండా కేంద్రం నిర్ణయం తీసుకుంది. ఇదే సమయంలో దక్షిణాది రాష్ట్రాలలో ప్రజలు ఇష్టంగా తినే ఇడ్లీ, దోశలపై ఐదు శాతం జిఎస్టి విధానాన్ని అమలు చేయడం పట్ల ఇక్కడి ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఉత్తర రాష్ట్రాలలోని ప్రజల తినే అల్పాహారాలపై పన్ను తొలగించి.. ఇక్కడి ప్రజలు తినే వంటకాలపై వివక్ష చూపిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే ఈ విషయాన్ని ఏపీ శాసనసభలో ఎమ్మెల్యే రామకృష్ణ ప్రస్తావించారు. అయితే దానిపై కూటమినేతలు ఎటువంటి మాటలు మాట్లాడలేదు. మరోవైపు కొందరు దక్షిణాది వంటకాలపై కేంద్రం కక్ష కట్టిందని.. జీఎస్టీతో ప్రజల తినే ఆహారంపై కూడా ఉక్కు పాదం మోపుతోందని ఆరోపిస్తున్నారు. కేంద్రం ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు

# చంద్రబాబు సర్కార్‌పై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత

-మొదటిపేజీ తరువాయి

కానీ, మనకే పరిస్థితి ఆ రేంజ్‌లో రివర్స్ అయినప్పుడు, చంద్రబాబు మాదిరిగా మోసాలు చేస్తూ, అబద్దాలు చెబుతున్న వ్యక్తికి తప్పనిసరిగా ప్రజలు బుద్ధి చెబుతారు. కాలం చాలా వేగంగా తిరుగుతోంది. ఈ ప్రభుత్వం ఏర్పడి 16 నెలలు. మామూలుగా ఐదేళ్లు అంటే, చివరి ఏడాది ఎలక్షనీరింగ్ కింద తీసేస్తే నాలుగేళ్లు ఉంటుందనుకోవచ్చు. నాలుగేళ్లలో దాదాపు రెండేళ్లు పూర్తయ్యాయి. కళ్లు మూసితెరిచే లోగా మరో రెండేళ్లు పూర్తవుతాయి. ఇప్పటికే ఈ ప్రభుత్వం మీద ప్రజల్లో తీవ్రమైన వ్యతిరేకత కనిపిస్తోంది. మామూలుగా రెండేళ్ల తర్వాత పరిపాలన ఎలా ఉందనేది చూస్తే ప్రజల్లో ఈ తరహా వ్యతిరేకత కనిపించేది. కానీ చంద్రబాబు ప్రభుత్వం మీద ఇప్పటికే తీవ్రమైన వ్యతిరేకత కనిపిస్తోంది. ఇది ప్రతి ఇంట్లోనూ, ప్రతి గ్రామంలోనూ కనిపిస్తున్న విషయమే.

**సంపద ఎవరికి సృష్టిస్తున్నారు?:**

ఈ పెద్దమనిషి ఎన్నికలప్పుడు ఏం చెప్పి వచ్చాడు? వచ్చాక ఏం చేస్తున్నాడు? అనేది చూస్తే, ఈ మనిషి అప్పట్లో పదే పదే చెప్పిన మాటలు.. సంపద సృష్టిస్తానని చెప్పడం. ఇంకా సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ మాత్రమే కాదు, జగన్ చేసినవన్నీ కూడా చేస్తూ.. ఇంకా ఎక్కువే ఇస్తానన్నాడు. ఎన్నికలప్పుడు ప్రతి మీటింగ్‌లో అదే చెప్పాడు. కానీ, ఈ పెద్దమనిషి ముఖ్యమంత్రి అయిన తర్వాత ఈరోజు పరిస్థితి ఏంటని చూస్తే.. సంపద సృష్టించడం అంటే, కేవలం తనకు, తన మనుషులకే సంపద సృష్టించడం అని. అదే తేటతెల్లం అయింది. అసలు రాష్ట్రానికి సంపద సృష్టించడం దేవుడెరుగు.. స్కామ్‌లు చేస్తూ ఉన్న సంపద ఆవిరి చేస్తున్న పరిస్థితి. సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ ఇస్తానన్న పెద్ద మనిషి వాటి సంగతి దేవుడెరుగు.. అంతకు ముందు మన ప్రభుత్వంలో అమలు చేసిన స్కీములు కూడా పూర్తిగా రద్దయ్యి పోయి, సూపర్ సిక్స్ సూపర్ సెవెన్ పూర్తిగా గాలికెగిరిపోయిన పరిస్థితి స్పష్టంగా కనిపిస్తోంది.

**ప్రభుత్వం అనేది ఎలా ఉండాలి?:**

ఒక ప్రభుత్వం నడుస్తూ ఉందంటే ఎవరైనా ఏమేం ఆశిస్తారు? ఆ ప్రభుత్వ కనీస బాధ్యతలు ఏవి అంటే.. ఆ ప్రభుత్వం విద్యాపరంగా మంచి విద్యావ్యవస్థను ఇస్తుందని అనుకుంటాం. వైద్యపరంగా ప్రతి పేదవాడికి మంచి చేస్తుందని, ఒక మంచి వైద్య వ్యవస్థ రాష్ట్రంలో ఉంటుందని అనుకుంటాం. రైతుకు అండగా, దండగా ఉంటుందనుకుంటాం. అలాగే ఒక ప్రభుత్వం ఏర్పడితే లా అండ్ ఆర్డర్ బ్రహ్మాండంగా పని చేయాలని, అది కూడా ఎలాంటి వివక్ష లేకుండా కొనసాగాలని, అలాంటి పరిస్థితి ప్రభుత్వంలో ఉంటుందని ఎవరైనా ఆశిస్తారు. ఓట్లు వేసినప్పుడు ఎవరైనా ఇవన్నీ కోరుకుంటారు. కానీ ఇప్పుడు విద్య, వైద్యం, వ్యవసాయం, లా అండ్ ఆర్డర్.. ఇలా ఏది తీసుకున్నా, కనిపించేది తిరోగమనమే.

**'ఈ ప్రభుత్వం మాకొద్దు బాబోయ్'..!:**

ఇప్పుడు రాష్ట్రంలో పరిస్థితులు ఎలా ఉన్నాయంటే ఏ విద్యార్థిని కదిలించినా, ఏ నిరుద్యోగిని కదలించినా, ఏ యువకుడిని కదిలించినా, ఏ మహిళను కదిలించినా చివరికి ఏ ప్రభుత్వ ఉద్యోగిని కదిలించినా కూడా ఈ ప్రభుత్వం గురించి వారు చెప్పేది ఏమిటో తెలుసా?.. 'ఈ ప్రభుత్వం మాకొద్దు బాబోయ్' అని ప్రతి నోటా వినిపిస్తోంది. ఇది నిజంగా వాస్తవం. ఈరోజు రాష్ట్రంలో 16 నెలల కాలంలోనే ఇంత తక్కువ వ్యవధిలోనే ఇంతగా ప్రజల్లో వ్యతిరేకత మూటగట్టుకున్న పరిస్థితులు గతంలో మనం ఎప్పుడూ చూసుండం. కానీ ఇప్పుడు కనిపిస్తోంది.

**పథకాలు మాయమైపోయాయి:**

ఈమధ్య ఈ పెద్ద మనిషి ఒక అడ్వర్టైజ్‌మెంట్ ఇచ్చాడు. అనంతపురంలో విజయోత్సవ సభ అని పెట్టబోతున్నప్పుడు ఆ ప్రకటన ఇచ్చాడు. సూపర్‌సిక్స్ సూపర్‌హిట్ అంటూ అనంతపురంలో విజయోత్సవ సభ అని ఒకటి ఈ మధ్యే చేశారు. అప్పుడు ఇలా ఈ మాదిరిగా వాళ్ల పాంప్లెట్ పేపర్‌లో అడ్వర్టైజ్‌మెంట్ ఇచ్చారు. సూపర్ సిక్స్ సూపర్ హిట్ అని హెడ్డింగ్ పెట్టారు. అప్పుడు మనం ఏమనుకుంటాం.. అందులో చెప్పినవన్నీ అమలు చేశామని అనుకుంటాం కదా?. కానీ ఆ అడ్వర్టైజ్‌మెంట్‌లో ఏముంది? అంతకు ముందు ఎన్నికలప్పుడు ఇచ్చిన అడ్వర్టైజ్‌మెంట్‌లో ఏముందో చూడాలంటూ.. (ఆ రెండు అడ్వర్కెటజ్‌మెంట్స్ పీపీటీలో చూపారు)

రెండింటిలో తేడా చూస్తే.. సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ అంశాలు మారిపోయాయి. ఎన్నికలప్పుడు యువతకు నెలకు రూ.3 వేల నిరుద్యోగ భృతి అన్నారు. అది మొన్నటి అడ్వర్కెటజ్‌మెంట్‌లో కనిపించలేదు. అలాగే ఎన్నికలప్పుడు ప్రతి మహిళకు ఆడబిడ్డ నిధి కింద నెలకు రూ.1500, ఏడాదికి రూ.18 వేలు ఇస్తామన్నారు. కానీ, తాజాగా ఇచ్చిన అడ్వర్కెటజ్‌మెంట్‌లో అవి కనిపించలేదు. ఇంకా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు 50 ఏళ్లకే పెన్షన్ ఇస్తామన్న హామీ కూడా కనిపించలేదు. ఏ స్థాయిలో వీరి మోసం ఉందంటే, వీరు చెప్పే అబద్ధాలు ఎలా ఉన్నాయంటే.. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు 16 నెలల తర్వాత కూడా అమలు చేయకపోయినా, సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ చేసేశామంటూ.. వాటికి సంబంధించి ఎన్నికల ముందు ఇచ్చిన అడ్వర్టైజ్‌మెంట్స్‌లోని అంశాలను మార్చివేశారు. బలవంతపు విజయోత్సవాలు జరిపించేసి.. అన్నీ చేసేశాం అంటూ గోబెల్స్ ప్రచారం చేశారు. బహుశా ఈ స్థాయిలో మోసం చేసే వారు ప్రపంచ చరిత్రలో చాలా తక్కువగా ఉంటారేమో?. ఇంకా చెప్పాలంటే ఇలాంటోడు ప్రపంచ చరిత్రలో మరొకరు ఉండరు.

**ఇంటింటికీ బాండ్లు. సంతకాలతో ప్రతిజ్ఞలు:**

సూపర్‌సిక్స్, సూపర్‌సెవెన్ అంటూ, నిరుద్యోగులకు నెలకు రూ.3 వేల భృతి చొప్పున ఏడాదికి రూ.36 వేలు ఇస్తామని ప్రతి ఇంటికీ బాండ్లు పంపించారు. అవి ఎలా ఉన్నాయంటే.. బాండ్లకు సంబంధించి ప్రతి ఫోన్‌కు ఓటీపీ వస్తుంది. దాన్ని ఎంటర్ చేస్తే అది ఓపెన్ అవుతుంది. అందులో మీకు ఆడబిడ్డ నిధి కింద ఇంత, తల్లికి వందనం కింద ఇంత, అన్నదాత సుఖీభవ కింద రూ.20 వేలు, యువగళం (నిరుద్యోగ భృతి) కింద నెలకు రూ.3 వేలు, ఏడాదికి రూ.36 వేల చొప్పున.. ఆ కుటుంబానికి ఏటా ఎంత మొత్తం ఎంత మొత్తం ఇస్తామంటూ బాండ్లు ఇచ్చారు.

**ఇంకా సంతకాలతో పంపించిన ప్రతిజ్ఞా పత్రంలో ఏమన్నారంటే..**

'చంద్రబాబునాయుడు అనే నేను అధికారంలోకి వచ్చాక, భవిష్యత్ గ్యారెంటీలోని హామీలను మన రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయిన తర్వాత త్రికరణ శుద్ధితో నెరవేరుస్తానని, ఎలాంటి వివక్ష లేకుండా, నిబంధనలు విధించకుండా అమలు చేయడంతో పాటు, మన రాష్ట్ర అభివృద్ధికి పునరంకితమవుతానని ప్రతిజ్ఞ చేస్తున్నాను. 2024, జూన్ నుంచి ఈ మొత్తం మీ అకౌంట్‌లో జమ చేయబడుతుంది'.. అంటూ చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ ఫోటోలు, వారి సంతకాలతో కూడిన ప్రతిజ్ఞా పత్రాలు ఇంటింటికీ పంపించారు. ఇంకా ఏకంగా చెక్కు రాసినట్టుగా రాసేయడం.. 'ఇదిగో అమ్మ మీ ఇంట్లో ఇద్దరున్నారు. మీ ఇంట్లో ఒక చదువుకున్న పిల్లాడు ఉన్నాడు. వాడికి నిరుద్యోగ భృతి కింద ఏటా రూ.36 వేలు, మీ ఇంట్లో రైతు ఉన్నారు. ఆయనకు అన్నదాత సుఖీభవ కింద ఏటా రూ.20 వేలు, ఆడబిడ్డ నిధి కింద ఏటా రూ.18 వేలు ఇస్తామని చెప్పారు. రాష్ట్ర ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని త్రికరణ శుద్ధితో ప్రమాణం చేస్తున్నాం' అని చెప్పారు. ఇంకా 2024లో టీడీపీ, జనసేన సంయుక్త కూటమి అధికారంలోకి రావడంతోనే మేమిద్దరం భవిష్యత్ గ్యారెంటీలోని వాగ్ధానాలను అమలు చేయడంతో పాటు, మన రాష్ట్ర అభివృద్ధి, పురోగతికి పరస్పర సహకారంతో సమన్వయంతో పని చేస్తామంటూ బాండ్లు ఇచ్చారు.

**కానీ.. వాస్తవంగా ఏం చేశారు?:**

అలా బాండ్లు, ప్రతిజ్ఞా పత్రాలతో ప్రజలను నమ్మించిన వారి మోసాలు అధికారంలోకి వచ్చాక ఏ స్థాయిలో ఉన్నాయంటే, సూపర్ సిక్స్ సూపర్ సెవెన్‌లో ఉన్న హామీలు అమలు చేయలేదు. కొన్నింటిని ఏదైనా కొద్దో గొప్పో అమలు చేసినా, వాటిని కూడా అందరికీ ఇవ్వకుండా కొద్ది మందికి మాత్రమే ఇచ్చారు. అది కూడా ఎన్నికల్లో చెప్పినంత ఇవ్వలేదు. పీఎం కిసాన్‌తో సంబంధం లేకుండా అన్నదాత సుఖీభవ కింద ఏటా రూ.20 వేలు ఇస్తామని ఎన్నికల ముందు చెప్పారు. ఆ తర్వాత పీఎం కిసాన్‌తో కలిపే రూ.20 వేలు ఇస్తామన్నారు. మొదటి ఏడాది ఎగుర కొట్టారు. ఆ తర్వాత రెండేళ్లకు కలిపి రూ.40 వేలు ఇవ్వాల్సి ఉండగా, ఈ పెద్దమనిషి ఇచ్చింది రూ.5 వేలు మాత్రమే. ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు అన్నారు. రెండేళ్లకు కలిపి ఆరు సిలిండర్లకు ఇచ్చింది ఒక్కటే. అది కూడా కొందరికి మాత్రమే ఇచ్చారు. రాష్ట్రంలో ఎక్కడికైనా బస్సు ప్రయాణం ఫ్రీ అన్నారు. కానీ అది కొన్ని బస్సులకే పరిమితం చేశారు. మనం ఇచ్చిన అమ్మ ఒడి పేరు మార్చి తల్లికి వందనం అన్నారు. ఒక ఇంట్లో ఎంత మంది పిల్లలుంటే అందరికీ రూ.15 వేల చొప్పున ఇస్తామన్నారు. చివరికి 30 లక్షల మంది పిల్లలకు కట్ చేశారు. రూ.15 వేలు ఇస్తానన్నది కాస్తా రూ.13 వేలు చేశారు. అదీ పూర్తిగా ఇవ్వలేదు. కొందరికి రూ.10 వేలు, ఇంకొందరికి రూ.9 వేలు, మరి కొందరికి రూ.8 వేలు మాత్రమే ఇచ్చారు. ఇలా ప్రతి అడుగులోనూ మోసం కనిపిస్తోంది. ప్రతి అడుగులోనూ అబద్ధమే కనిపిస్తోంది చంద్రబాబు నాయుడిగారి పాలనలో.

**రైతులకు అంతులేని కష్టాలు:**

ఈ పెద్ద మనిషి హయాంలో అన్ని వ్యవస్థలూ నీరుగారిపోయిన పరిస్థితి కనిపిస్తోంది. రైతులు ఎంత దారుణ పరిస్థితుల్లో ఉన్నారంటే, ఏ పంటకు గిట్టుబాటు ధర దక్కడం లేదు. యూరియా కోసం రైతులు క్యూలైన్లలో నిలబడాల్సిన పరిస్థితి. అయినా యూరియా దొరకని దుస్థితి. రైతన్నకు ఉచిత పంటల బీమా ఎగిరిపోయిన పరిస్థితి. కనీసం క్రాప్ ఇన్సూరెన్స్ డబ్బులు కూడా పోయిన సంవత్సరం ఈ ప్రభుత్వం కట్టలేదు. నేను అడుగుతా ఉన్నా. మనం ఉన్నప్పుడు గడిచిన ఐదేళ్లలో ఏనాడన్నా ఇలాంటి పరిస్థితి రైతు చూశాడా?. యూరియా దొరక లేదని ఏనాడన్నా ఐదేళ్లలో ఒక్కసారైనా రైతు క్యూలైన్లలో నిలబడిన పరిస్థితులు ఉన్నాయా? ఆశ్చర్యం కలిగించే విషయాలు ఇవన్నీ కూడా.

యూరియా దొరక్క ఈరోజు రైతుల పరిస్థితి ఇంత దారుణంగా ఎందుకు ఉందంటే దళారీలతో ఈ ప్రభుత్వం చేతులు కలిపినందువల్లనే. దళారీలతో వీళ్లే చేతులు కలిపి ప్రైవేటుకి కోటా పెంచేశారు. ఆర్బీకేలను నిర్వీర్యం చేశారు. ఈ%-%క్రాప్ అనేది కనపడకుండా పోయింది. ఇక పనిలో పని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల (ప్యాక్స్)కు వచ్చే సరుకును వీళ్ల కార్యకర్తలు ఎత్తడం మొదలుపెట్టారు. ఇంకా ఆర్బీకేలు లేవు. ఈ%-%క్రాప్ లేదు. మరోవైపు ప్రైవేటుకి యూరియా కోటా పెంచేశారు. దాంతో మార్కెట్‌లో యూరియా లేదు. వాళ్లు బ్లాక్ చేసేశారు. రేట్లు పెంచేశారు. రూ.266 ఉండే యూరియా బస్తాకు మరో రూ.200 ఎక్కువ ఇస్తే తప్ప యూరియా దొరకని పరిస్థితిలో ఇప్పుడు రైతుల బతుకులు దిగజారిన పరిస్థితి కనిపిస్తోంది.

**అదే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో..:**

మన ప్రభుత్వంలో ప్రతి పంటకు గిట్టుబాటు ధరలు రావడమే కాకుండా, రైతుకు ఆర్బీకేల ద్వారా, ఈ%-%క్రాప్ ద్వారా మద్దతు ధర కన్నా రూపాయి తక్కువ ఇచ్చిన పరిస్థితి ఎక్కడా లేదు. గరిష్ట చిల్లర ధర (ఎమ్మెస్పీ) కన్నా ఎక్కువ ఇచ్చాం. ఇంకా జీఎల్టీ (గన్నీ బ్యాగ్స్, లేబర్, ట్రాన్స‌ఫోర్టేషన్) కింద అదనంగా ఎకరాకు దాదాపు రూ.10 వేలు ఇచ్చిన పరిస్థితులు మన ప్రభుత్వంలో కనిపించాయి.

**ఈ ధాన్యం ప్రజలు తినరట! అందుకే గిట్టుబాటు ధర రావడం లేదట!:**

కానీ, ఈరోజు చంద్రబాబునాయుడు వచ్చేసరికి పరిస్థితి మారింది. ధాన్యానికి ఎందుకు గిట్టుబాటు ధరలు దొరకడం లేదు అని అడిగితే, ఈ ప్రభుత్వం ఏం చేస్తా ఉందని అడిగితే ఈ పెద్దమనిషి చంద్రబాబునాయుడు అంటాడు రైతులు పండించిన ధాన్యం తినే పరిస్థితుల్లో ప్రజలు లేరని ఆయన ఇప్పుడు చెప్తాడు. ఈ ధాన్యమంతా కూడా ఇథనాల్ (లిక్కర్‌లో వినియోగించే) తయారు చేసే దానికి వాడతారని ఈయన అంటున్నాడు. అంటే దానర్థం ఏంటి. రాబోయే రోజుల్లో కూడా ధాన్యం సేకరణలో నా విధానం ఇదేనని చెబుతున్నట్టేగా. ధాన్యం పండించిన రైతుకి ఇంకెప్పుడూ గిట్టుబాటు ధర రాదు. మీరంతా పండించడం మానేయండి అని చెబుతున్నాడు. పోనీ ధాన్యం పరిస్థితి గురించి ఇలా చెబుతున్నాడనే అనుకుందాం. ఆయనొచ్చాక రైతు పండించిన ఏ పంటకు గిట్టుబాటు ధర వచ్చింది చంద్రబాబూ అని అడుగుతూ ఉన్నా. చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాక రైతు పండించిన ఏ పంటకైనా గిట్టుబాటు ధర ఉందా అని అడుగుతున్నా. కందులు, మినుములు, పెసలు, సజ్జలు, మిర్చి, పొగాకు, ఉల్లి, అరటి, టమాటో, కోకో, చీనీ, మామిడి.. ఇలా ఏ పంట తీసుకున్నా కూడా ఏ ఒక్క పంటకైనా ఈరోజు గిట్టుబాటు ధర లభిస్తోందా? అని అడుగుతున్నా. ఏ పంటకూ కనీస ధర రావడం లేదు. కారణం.. దగ్గరుండి ఆర్బీకే వ్యవస్థను నిర్వీర్యం చేసి, ఈ-క్రాప్‌ను నిర్వీర్యం చేయడమే.

# స్థానిక సంస్థల ఎన్నికలకు వైసీపీ దూరం

**విజయవాడ :** ఏపీలో స్థానిక సంస్థల ఎన్నికల సందడి ప్రారంభం అయింది. మరో మూడు నెలల్లో స్థానిక సంస్థల ప్రక్రియను ప్రారంభించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్ణయించింది. ముందుగా మున్సిపల్ ఎన్నికలు పూర్తి చేయాలని భావిస్తోంది. తరువాత పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని చూస్తోంది. చివరిగా ప్రాదేశిక ఎన్నికలు పూర్తి చేయాలని సూత్రప్రాయంగా ఒక నిర్ణయం తీసుకుంది. అయితే రాష్ట్ర ప్రభుత్వం నుంచి ప్రతిపాదనలు వెళ్లకుండా ఎన్నికల సంఘం ఈ నిర్ణయానికి రాదు. మరోవైపు మంత్రి నారా లోకేష్ సైతం స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు. కూటమి పార్టీల ఎమ్మెల్యేలు సొంత నియోజకవర్గాల్లో సమీక్షలు జరిపి స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని ఆదేశాలు ఇస్తున్నారు. దీంతో ఎట్టి పరిస్థితుల్లో వచ్చే మార్చిలోపు స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తవుతాయని ఒక అంచనా ఉంది. అయితే ప్రతిపక్షంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి మాత్రం ఎటువంటి కదలిక లేదు. దీంతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అసలు ఉద్దేశం ఏంటి అనేది తెలియడం లేదు.మొన్నటికి మొన్న పులివెందులతో పాటు ఒంటిమిట్ట జడ్పీటిసి ఎన్నికలు జరిగాయి. పులివెందులలో అయితే కనీసం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి డిపాజిట్లు రాలేదు. వాస్తవం చెప్పాలంటే ఉప ఎన్నికల తో పాటు స్థానిక సంస్థల ఎన్నికలు రాష్ట్ర ప్రభుత్వానికి అనుకూలంగా ఉంటాయి. గతంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హయాంలో 2021లో స్థానిక సంస్థల ఎన్నికలు జరిగాయి. మున్సిపల్ ఎన్నికల సమయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికార దుర్వినియోగానికి పాల్పడిందని అప్పటి టిడిపి ఆరోపించింది. అందుకే అటు తరువాత వచ్చిన ప్రాదేశిక ఎన్నికలను బహిష్కరించింది. ముందుగా పంచాయితీ సర్పంచ్ ఎన్నికలు జరిగితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఏకపక్షంగా గెలుచుకుంది. అదే ఊపుతో మున్సిపల్ ఎన్నికలను కొనసాగించింది. అప్పట్లో ఉన్న వాలంటరీలతో పాటు సచివాలయ వ్యవస్థను సద్వినియోగం చేసుకుంది. వ్యవస్థలన్నీ తన చెప్పు చేతల్లో పెట్టుకుని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థల్లో విజయం సాధించిందని టిడిపి ఆరోపించింది. అందుకే ప్రాదేశిక ఎన్నికలను బహిష్కరిస్తున్నట్లు ప్రకటించింది.అయితే ఇప్పుడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ దూకుడుగా ముందుకు అడుగు వేస్తోంది. కానీ ఇప్పటికీ పార్టీ నాయకులు యాక్టివ్ కాలేదు. స్థానిక నేతలు పెద్దగా క్రియాశీలకంగా లేరు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి విముఖత చూపుతున్నారు. అనవసరంగా పోటీకి దిగి చేతులు కాల్చుకోవడం కంటే దూరంగా ఉండడమే మంచిదన్న నిర్ణయానికి వస్తున్నారు. ఈ పరిస్థితుల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకత్వం సైతం కేంద్ర బలగాల పరిధిలో ఎన్నికలు జరగాలని ప్రకటనలు చేస్తోంది. అప్పుడే ప్రజలు స్వేచ్ఛగా ఓటు వేస్తారని చెబుతోంది. అయితే కేంద్ర బలగాలు లేకపోతే మాత్రం స్థానిక సంస్థల ఎన్నికలకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బహిష్కరించే ఉద్దేశం కనిపిస్తోంది. అయితే ఏపీలో స్థానిక ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన తరువాతే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ దీనిపై ఒక ప్రకటన చేసే పరిస్థితి అయితే మాత్రం కనిపిస్తోంది. చూడాలి మరి ఏం జరుగుతుందో.



## మత్స్యకారులతో త్వరలో సమావేశం

-మొదటిపేజీ తరువాయి

కోసం తాము ప్రాధాన్యమిస్తామన్నారు. ఉప్పాడ మత్స్యకారుల సమస్యలు తన దృష్టిలో ఉన్నాయని చెప్పారు. ఈ నేపథ్యంలో అసెంబ్లీ సమావేశాలు ముగిసిన అనంతరం తానే స్వయంగా ఉప్పాడ మత్స్యకారులతో సమావేశమై.. అన్ని సమస్యలను వారితో సమగ్రంగా చర్చిస్తానని పేర్కొన్నారు. అయితే వారికి సంబంధించి అత్యవసరంగా పరిష్కరించాల్సిన సమస్యలను ఇప్పటికే గుర్తించామన్నారు. ప్రస్తుత పరిస్థితుల కారణంగా.. మత్స్యకారుల కుటుంబాలు ఎదుర్కొంటున్న కష్టాలు ఏ విధంగా ఉన్నాయో.. తాను అర్థం చేసుకోగలనని వివరించారు. వీరి సమస్యల పరిష్కారానికి ఉన్నతాధికారులు, మత్స్యకారుల ప్రతినిధులు, స్థానిక నాయకులతో కమిటీ ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రకటించారు. అయితే ప్రస్తుతం తాను అసెంబ్లీ సమావేశాలకు హాజరుకాలేక పోతున్నానన్నారు. ఆ క్రమంలో మత్స్యకారుల సమస్యలపై తాను నేరుగా చర్చించలేక పోతున్నానని వివరించారు. కానీ వారి సమస్యల పరిష్కారం కోసం సోమవారం నుంచి రాష్ట్ర, జిల్లా స్థాయి అధికారులతో చర్చిస్తున్నామన్నారు. మత్స్యకారులు.. ప్రస్తావిస్తున్న ప్రతి సమస్యను పరిగణనలోకి తీసుకొని వాటి పరిష్కార మార్గాలు అన్వేషించాలని ఇప్పటికే అధికారులను ఆదేశించినట్లు ఆయన చెప్పారు. అలాగే కాలుష్య నియంత్రణ మండలి, పరిశ్రమలు, ఫిషరీష్, రెవెన్యూ ఉన్నతాధికారులతోపాటు కాకినాడ జిల్లా కలెక్టర్‌తో ఒక కమిటీని ఏర్పాటు చేస్తామన్నారు. అందులో మత్స్యకార ప్రతినిధులు, స్థానిక నాయకులకు స్థానం ఇవ్వాలని కూడా నిర్ణయించామని తెలిపారు. సమస్యల పరిష్కారంతోపాటు జీవనోపాధిలో మెరుగుదల, తీర ప్రాంత గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనపైనా ఈ కమిటీ దృష్టి పెడుతుందని స్పష్టం చేశారు. అదే విధంగా నష్ట పరిహారం మదింపుపై సైతం ఈ కమిటీ చర్చిస్తుందన్నారు. ఈ కమిటీ మత్స్యకారుల సమస్యలను అధ్యయనం చేసి, అమలు చేయదగిన సిఫార్సులతో కూడిన నివేదికను సిద్ధం చేస్తుందని వివరించారు. ఆ నివేదిక ఆధారంగా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు. ఇప్పటికే వీలైనంత త్వరగా పరిష్కరించాల్సిన సమస్యలను గుర్తించామన్నారు. మరణించిన 18 మంది మత్స్యకారులకు సంబంధించి.. వారి కుటుంబాలకు చెల్లించాల్సిన బీమా మొత్తం చెల్లింపు, ఉప్పాడ ఫిషింగ్ హార్బర్ వద్ద దెబ్బ తిన్న పడవలకు నష్ట పరిహారం చెల్లింపు అంశాలపై అధికారులతో చర్చించానని చెప్పారు. అందుకు తగిన విధంగా చర్యలు తీసుకోవాలని కూడా ఆదేశించానని పేర్కొన్నారు. ఇక మచిలీపట్నం, అంతర్వేది తదితర ప్రాంతాల్లో మత్స్యకారులకు వేటకు వెళ్లేందుకు అవకాశం ఇవ్వడంపైనా ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు ఇప్పటికే స్పష్టం చేశానని వివరించారు. ఈ అంశాలపై కమిటీ నివేదిక కోసం ఎదురు చూడకుండా ప్రాధాన్యంతో పరిష్కరించాలని వారికి సూచించినట్లు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వివరించారు. ఈ మేరకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ లేఖ ద్వారా బుధవారం వెల్లడించారు. ప్రస్తుతం ఆయన అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఈ నేపథ్యంలో కొద్ది రోజులు విశ్రాంతి అవసరమంటూ ఆయనకు వైద్యుల సూచించారు. దీంతో ఈ మేరకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అసెంబ్లీ సమావేశాలకు హాజరుకాలేదు. ఆ క్రమంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ లేఖ ద్వారా మత్స్యకారుల సమస్యలపై స్పందించారు.

## అమరావతిలో వైకాపా కుట్రలతో జరిగిన విధ్వంసాన్ని సరిచేస్తున్నాం

-మొదటిపేజీ తరువాయి

తొలగించేందుకు రూ.30 కోట్లు ఖర్చు పెట్టాల్సి వచ్చిందన్నారు. రాజధానిలో ట్రంక్ రోడ్లు, లే అవుట్ రోడ్లు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, జడ్జీల బంగ్లాలు, అధికారులు, ఉద్యోగుల నివాసాల నిర్మాణాలు వేగంగా జరుగుతున్నాయన్నారు. మార్చి 31 నాటికి 3,500 ఫ్లాట్ల నిర్మాణం పూర్తి చేస్తామని తెలిపారు. 2019కి ముందు పనులు చేసిన కొందరు కాంట్రాక్టర్లకు బిల్లులు రాకపోవడంపై ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు ప్రశ్నించారు. పెద్ద కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లిస్తున్న ప్రభుత్వం.. చిన్న కాంట్రాక్టర్ల విషయంలో తేడా ఎందుకు చూపుతోందని అడిగారు. గతంలో పనులు చేపట్టిన కాంట్రాక్టర్లకు బిల్లుల చెల్లింపును పరిశీలిస్తున్నట్లు మంత్రి నారాయణ తెలిపారు.

"అమరావతిలో వైకాపా కుట్రల వల్ల జరిగిన విధ్వంసాన్ని సరిచేస్తున్నాం. గతంలో పనులు చేసిన కొందరు కాంట్రాక్టర్లు ఇప్పుడు ముందుకు రాలేదు. మళ్లీ టెండర్లు పిలవాల్సి వచ్చింది. హడ్కో, ప్రపంచ బ్యాంకు ద్వారా రాజధాని నిర్మాణానికి రుణాలు తీసుకున్నాం. పనులు ప్రణాళికబద్ధంగా జరుగుతున్నాయి. పనులు పూర్తయ్యాక ప్రధానిని పిలిచి ప్రారంభోత్సవం చేస్తాం. ఆమదాలవలసలో అమృత్-2లో భాగంగా అక్రమాలు జరిగింది నిజమే. కట్ట నిర్మాణ పనులతో పాటు మరికొన్నింటి విషయంలో నిధుల దుర్వినియోగం జరిగింది. కమిటీ నివేదిక వచ్చింది.. దాని ప్రకారం చర్యలు తీసుకుంటాం." అని నారాయణ తెలిపారు

## ఏడుగురు సంతకాలు పెట్టేస్తున్నారే

**విజయవాడ :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు డబుల్ గేమ్ ఆడుతున్నారా? అధినేతకు ఒప్పించుకోలేక సతమతమవుతున్నారా? శాసనసభకు హాజరవుతున్నారా? హాజరైతే సభలో ఎందుకు కనిపించరు? ఇప్పుడు పొలిటికల్ సర్కిల్లో ఇదే చర్చ నడుస్తోంది. మంత్రి నారా లోకేష్ వైసీపీ ఎమ్మెల్యేల హాజరుపై మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ శపథం చేసిందని.. అప్పట్లో సభకు హాజరు కాలేదని.. కానీ ఇప్పుడు జగన్మోహన్ రెడ్డి శపథం చేశారని.. కానీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు సభకు వచ్చామని చెప్పి సంతకాలు పెడుతున్న విషయాన్ని ప్రస్తావించారు. దీంతో కొంతమంది వైసీపీ ఎమ్మెల్యేలు సంతకాలు పెట్టడం పై చర్చ ప్రారంభం అయింది. జగన్మోహన్ రెడ్డి మాత్రం తమకు ప్రతిపక్ష హోదా ఇచ్చేవరకు సభకు హాజరు కామంటున్నారు. ఈ నేపథ్యంలో లోకేష్ ప్రకటన పొలిటికల్ వర్గాల్లో చర్చ జరుగుతోంది.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి 11 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. సంఖ్యా బలంగా ప్రతిపక్ష హోదాకు ఈ సంఖ్య సరిపోదు. అయితే తనకు ప్రతిపక్ష హోదా ఇస్తేనే సభకు హాజరవుతానని జగన్మోహన్ రెడ్డి తేల్చి చెప్తున్నారు. అయితే ప్రతిపక్ష హోదా అనేది తాము ఇచ్చేది కాదని సీఎం చంద్రబాబు చెబుతున్నారు. కోర్టుకు వెళ్లి తెచ్చుకోవాలని సూచిస్తున్నారు. ఇంకోవైపు వైసీపీ ఎమ్మెల్యేలు మాత్రం సభకు హాజరు కావాలని కోరుకుంటున్నారు. జగన్మోహన్ రెడ్డికి ఒప్పించే ప్రయత్నం చేస్తున్నారు. కానీ ఆయన రాజకీయ కారణాలు చెప్పి వారికి చెక్ చెపుతున్నారు. ఇటువంటి తరుణంలో ఏం చేయాలో వైసీపీ ఎమ్మెల్యేలకు పాలు పోవడం లేదు. అందుకే వారు అసెంబ్లీకి వచ్చి సంతకాలు పెట్టి వెళ్ళిపోతున్నట్లు తెలుస్తోంది.వాస్తవానికి వారంతా కొత్తగా ఎమ్మెల్యేలుగా ఎన్నికైన వారే. 11 మంది ఎమ్మెల్యేలు ఏడుగురు కొత్తగా శాసనసభకు ఎన్నికయ్యారు. ఆపై ఆర్థికంగా అంత శ్రీమంతులు కూడా కాదు. సభలో అడుగుపెట్టి అధ్యక్షా అనాలని ప్రతి ఒక్కరికి ఉంటుంది. కానీ తమ అధినేత జగన్మోహన్ రెడ్డి మాత్రం తమను అదుపు చేస్తున్నారన్న బాధ వారిలో ఉంది. పోనీ కూటమి పార్టీలోకి జంప్ చేస్తామంటే అటు నుంచి ఆహ్వానాలు లేవు. అధినేత జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు పాటిస్తే అనర్హత వేటు పడుతుందన్న భయం వారిలో ఉంది. ఇంకోవైపు జీతభత్యాలు సైతం కోల్పోతారు. ఇటువంటి పరిస్థితుల్లో జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు పాటించలేక.. సభ లోపలికి వెళ్లలేక.. సంతకాలు పెట్టి వస్తున్నారన్న టాక్ వినిపిస్తోంది. వైసీపీ ఎమ్మెల్యేలు డబుల్ గేమ్ ఆడుతున్నట్లు కూడా స్పష్టం అవుతోంది. కానీ జగన్ మోహన్ రెడ్డి ఇవేవీ పట్టించుకోవడం లేదు. ఒకసారి శాసనసభ అధికారులకు కానీ.. సిబ్బందిని కానీ సంప్రదిస్తే ఎంతమంది వైసీపీ నేతలు వచ్చి సంతకం పెడుతున్నారు అన్నది తేలిపోనుంది. కానీ జగన్మోహన్ రెడ్డి అంత సాహసం చేయడం లేదు. అలాగని తమ పార్టీ ఎమ్మెల్యేలు సభకు వెళ్లి సంతకాలు పెడుతున్న విషయం ఆయనకు తెలియదు అని కూడా అనలేము.

## ఎమ్మెల్యే వర్సెస్ ఎమ్మెల్యే

**శ్రీకాకుళం :** ఏపీలోకూటమి అధికారంలోకి వచ్చి 15 నెలలు అవుతోంది. మూడు పార్టీలు సమన్వయంతో ముందుకు సాగుతున్నాయి. మరో 15 ఏళ్ల పాటు కూటమి కొనసాగుతుందని అధినేతలు భావిస్తున్నారు. కానీ క్షేత్రస్థాయిలో పరిస్థితి చూస్తుంటే అందుకు విరుద్ధంగా ఉంది. మూడు పార్టీల సమన్వయ లోపం స్పష్టమవుతోంది. ఏకంగా అసెంబ్లీ వేదికగా బిజెపి ఎమ్మెల్యే ఒకరు.. టిడిపి ఎమ్మెల్యే పై ఆవేదన వ్యక్తం చేశారు. తనపై కుట్రలు చేస్తున్నారని.. వైసీపీ నేతలతో చేతులు కలిపారని.. వ్యతిరేక మీడియాలో కథనాలు రాయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసే పరిస్థితి వచ్చింది. కూటమి పార్టీల్లో ఇప్పుడు ఇదే హాట్ టాపిక్ అవుతోంది. శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడికుదుటి ఈశ్వరరావు.. ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ పై అసెంబ్లీ వేదికగా సంచలన ఆరోపణలు చేశారు.శ్రీకాకుళం జిల్లాలో పొత్తులో భాగంగా ఎచ్చెర్ల స్థానాన్ని బిజెపికి కేటాయించారు.

సంపాదకీయం

# ప్రజాస్వామ్యం పేరు మీద అవినీతి

కట్టు బొట్టులో నేపాల్, భారత్ ఒకటేనని మన ప్రధాని అంటున్నారు. అట్లే అక్కడ ఇక్కడ పాలకుల అవినీతిలో, యువత నిరుద్యోగంలో కూడా ఒకటేనా? 187 ప్రపంచ దేశాలలో అవినీతిలో నేపాల్ 107వ స్థానంలో ఉండగా భారత్‌ది 96వ స్థానం. మానవ వనరుల అభివృద్ధిలో నేపాల్ 145వది కాగా, భారత్ 130వది. భారత్‌లో ఒక శాతం సంపన్నుల చేతిలో 40 శాతం పైగా దేశ సంపద ఉండగా, నేపాల్‌లో పది శాతం సంపన్నుల చేతిలో 40 శాతం పైగా ఆ దేశ సంపద ఉన్నది. మన దేశంలో గాని నేపాల్‌లో గాని ఆర్థికవృద్ధి జరిగింది గాని ఆర్థికాభివృద్ధిలో లేదు. అందరినీ కలుపుకొని పోయేదే ఆర్థికాభివృద్ధి. 25 శాతం యువత అటు నేపాల్‌లో ఇటు భారత్‌లో నిరుద్యోగ నిస్పృహలతో కుటుంబాలకు భారంగా మారిన వారే. చదువుకున్న యువత నిరుద్యోగం ఇంకా ఎక్కువ. నిరుద్యోగుల్లో 60 శాతం వరకు చదువుకున్నవారే. బీటెక్ లాంటి కోర్సు చేసిన వారి నిరుద్యోగిత రేటు 2025 లో 83% వరకు ఉన్నదని, ఉన్న ఉద్యోగాలు కూడా ఎప్పుడు పోతాయో అని సందేహాలు ఉన్నాయి. వారే నిరాశ నిస్పృహలతో పని పాట లేకుండా ఉంటే ఈ దేశానికి దిక్కెవరు? పాలకులు నిరుద్యోగ యువతను నిర్లక్ష్యం చేస్తున్నందున యువత జాతి నిర్మాణంలో భాగస్వాములు కాలేకపోతున్నారు. అటు ఆర్థికాభివృద్ధికి ఇటు సామాజిక భద్రతకు నష్టం వాటిల్లేది యువతలో అశాంతి హెచ్చరిల్లడం వల్లే కదా.. దేశంలో పాలకులు వ్యవహరించే తీరు వలన కోట్ల కొలది యువతీ యువకులు నిరాశ నిస్పృహలతో నీరసించి పోతున్నారు. దీనివల్ల కుటుంబం, సమాజం, దేశం అశాంతికి గురి కాబడుతుంది. యువతలో నూతన ఉత్సాహం నింపి జీవితం పట్ల ఆశలు రేకెత్తించి అలాంటి విధాన కార్యక్రమాలు రూపొందించి చేపడితే పాలకులు త్రికరణ శుద్ధిగా యువతీ యువకులను అధునాతన ప్రపంచంలో మమేకం చేయగలిగితే శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంతో కాలాన్ని మించిన వేగంతో యువత పరిగెత్తగలదు. చదివిన చదువుకు సరైన ఉద్యోగం దొరకక కనీస సంపాదనకు సైతం నోచుకోక దుర్భర పరిస్థితిలో మన యువత ఉండటం శోచనీయం. డిగ్రీ పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి వ్యవ సాయ కూలీలుగా పనిచేస్తున్న వైనం పాల కులు ఎందుకు పట్టించుకోవడం లేదో అర్థం కావడం లేదు. సాంకేతిక పరిజ్ఞానం చాలా వేగంగా అభివృద్ధి చెందడం, జాబ్ మార్కెట్ కూడా సాంకేతిక విద్య అభివృద్ధి చెందడం వలన యువతకు అనుకూలమైన కావలసిన నైపుణ్యాలను కల్పించగలిగితే సాంకేతిక సాధికారికతో దేశం మెరిసిపోతుంది. ఎందుకంటే ఇంజనీరింగ్ పట్టభద్రులు కూడా సగానికి పైగా నిరుద్యోగులుగా ఉన్నారు. ప్రపంచంలో అత్యంత అల్ప స్థాయిలో సాంకేతిక నైపుణ్యాలను కలిగిన దేశం మనది. మొత్తం శ్రామి కులలో కేవలం 4.69% మాత్రమే ఎంతో కొంత నైపుణ్యం కలిగి ఉన్నారు. మొత్తం శ్రామికుల విషయానికి వస్తే చైనాలో 24%, అమెరికాలో 52%, యునైటెడ్ కింగ్డమ్ 68%, జర్మనీలో 75%, జపాన్‌లో 80%, సౌత్ కొరియాలో 96% శ్రామికులు పూర్తి నైపుణ్యాలతో ఆర్థిక అభివృద్ధికి ఆయా దేశాలలో సహాయపడుతున్నారు. మన దేశం లో మాత్రమే అత్యంత తక్కువ స్థాయిలో నైపుణ్యం కలిగిన శ్రామికులు ఉన్నారు. కాబట్టి మన దేశంలో శ్రామికుల నైపుణ్య శాతం పెంచాలి. ముఖ్యంగా యువత సాంకేతిక నైపుణ్యాన్ని పెంచగలిగితే దేశా భివృద్ధి వేగంగా జరుగుతుంది. నేపాల్‌లో 2008లో రాచరిక వ్యవస్థను కూలదోసి కమ్యూనిస్టులు అని చెప్పుకునే ప్రజాస్వామ్యవాదులు నేపాల్‌లో ప్రభుత్వాన్ని స్థాపించారు. 2008 నుంచి 18 సంవత్సరాల్లో అక్కడ 15 ప్రభుత్వాలు ఏర్పడ్డాయి. ఈ ప్రభుత్వాలు బహిరంగంగానే అవినీతికి బంధుప్రీతికి పాల్పడుతున్నాయని ఆరోపణలు వచ్చాయి. ప్రభుత్వాల పాలన పట్ల ప్రజలు విసిగిపోయి పాలకులను గద్దె దించేందుకు పోరాడారు. 2025లో మాజీ రాజు నేపాల్ అంతటా పర్యటించారు. ఆయన సభలకు పెద్ద ఎత్తున యువత హాజరయ్యారు. నేపాల్ రాచరిక వ్యవస్థను పారదోలి అవినీతి ప్రభుత్వాలను స్థాపించామని ప్రజల్లో ఆలోచన మొదలైంది. ముఖ్యంగా యువత నేపాల్ ప్రభుత్వాన్ని కోలదోయడంలో యువతకూ ఆ దేశ సైన్యాన్ని ఎదుర్కొన్నారు. రాజకీయ వేత్తలను తరిమికొట్టారు. వారి ఆగ్రహానికి తట్టుకోలేక ప్రధాని కేపీ శర్మ ఓలి, ఆయన మంత్రివర్గ సహచరులు నేపాల్ విడిచి పారిపోయారు. అక్కడి యువత నిరుద్యోగమే ప్రధాన కారణంగా మనకు కనబడుతుంది. ప్రపంచ బ్యాంకు ప్రకారం నేపాల్ యువతలో ఐదుగురిలో ఒకరు నిరుద్యోగులు.. పాలకులు ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క వాగ్దానాన్ని నిలబెట్టుకోలేక పోయారు. మనదేశంలో కూడా 2014లో మన ప్రధాని ప్రతి ఏటా రెండు కోట్ల మందికి ఉద్యోగ కల్పన చేస్తానని వాగ్దానం చేశారు. కానీ దానిని నిలబెట్టుకోలేకపోయారు. ఈ పది సంవత్సరాల కాలంలో ఆ లెక్కన 20 కోట్ల మందికి ఉపాధి అవకాశాలు కల్పించి ఉంటే మన దేశం మెరిసిపోయేది. అలా కాకుండా బిలీనీయర్ల సంఖ్య పెరిగితే దేశం మెరిసిపోతుందనుకోవడం యువతకు అర్థం కావటం లేదు. అందుకే ఇలాంటి పరిణామాలు. ఇలాగే కొనసాగితే భారత్ యువత కూడా నేపాల్ బాట పట్టక తప్పని పరిస్థితి ఎదురవుతుంది. తస్మాత్ జాగ్రత్త!

# మానవవాద సిద్ధాంత కర్త

కొందరు మరణించేవరకు జీవిస్తారు, కొందరు మరణించిన తర్వాత కూడా జీవిస్తారు. రెండవ కోవకు చెందిన వారు పండిత దీనదయాళ్ ఉపాధ్యాయ. అతి సామాన్య కుటుంబం లో జన్మించి అసామాన్య వ్యక్తిగా ఎదిగారు. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ మాజీ అధ్యక్షుడు, భారతీయ జనసంఘ్ మాజీ అధ్యక్షుడు, భారతీయ జనతా పార్టీ హైందవ రాష్ట్రం సిద్ధాంతకర్త దీనదయాళ్ ఉపాధ్యాయ. పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ 1916 సెప్టెంబర్ 25న ఉత్తర ప్రదేశ్ లోని మధుర దగ్గర 'నగ్ల చంద్రభాన్' అనే గ్రామంలో జన్మించారు. చిన్నతనంలోనే తల్లి, తండ్రి మరణించిన దీనదయాళ్ జీ మేనమామ ఇంటిలో పెరిగారు. 1925 ప్రాథమిక విద్యకు శ్రీకారం చుట్టిన దయాళ్ కాన్పూర్‌లో బి.ఎ, చదువు తున్నప్పుడు ఆర్ఎస్ఎస్‌తో పరిచయం ఏర్పడింది. 1937లో మొదటి కొద్దిమంది స్వయం సేవకులలో ఒకరిగా చేరి ప్రాదేశిక సహ ప్రచారక్ స్థాయికి ఎదిగారు. అప్పటి నుండి ఆయన జీవిత విధానం, గమ్యం మారిపోయింది. సంఘ్‌లో పనిచేస్తూనే బి.ఎ, డిగ్రీ, ఉపాధ్యాయ శిక్షణ ఎం.ఎ, ప్రథమ సంవత్సరం పూర్తిచేశారు. సంఘ్ విస్తరణకు పూర్తి సమయం ఇచ్చేందుకు చదువుకు స్వస్తి పలికారు. ఉత్తర ప్రదేశ్‌లోని లఖంపూర్ ప్రాంతానికి ప్రచారకులుగా నియుక్తులైన కొద్ది సంవత్సరాల లోనే ఆ ప్రాంతంలో సంఘ్ కార్యక్రమాలను వికసింప జేశారు. అది గమనించిన సంఘ్ పెద్దలు వారిని ఉత్తరప్రదేశ్ ప్రాంత సహ ప్రచారకులుగా నియమించారు. ఆయన అసామాన్యమైన ప్రతిభా పాటవాలు అందరినీ ఆకట్టు కున్నాయి. సంఘ్ కార్యక్రమాలు చూస్తూనే పత్రికారంగంపై దృష్టి సారించి రాష్ట్ర ధర్మ ప్రకాశన్ అనే సంస్థ ఏర్పాటు చేశారు. ఆ ప్రకాశన్ ద్వారా "రాష్ట్ర ధర్మ", అనే ఒక మాస పత్రిక, "పాంచజన్య" అనే వారపత్రిక, "స్వదేశ్" అనే దిన పత్రిక ప్రారంభించారు. ఆ పత్రికలు దీనదయాళ్ జీ కార్యదీక్షకు ప్రతీకలుగా నిలిచాయి. 1952లో భారతీయ జన సంఘ్ లో చేరి ఉపాధ్యక్షులుగా నియమితుడైనారు. 1967లో జన సంఘ్ అధ్యక్ష పదవి చేపట్టేవరకు ఆ పదవిలో కొన సాగారు. శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ మరణించాక, పార్టీ బాధ్యతలు భుజాన వేసుకొని విజయ పథంలో నడిపించారు. అలాగే ఆర్.ఎస్.ఎస్ వారపత్రిక పాంచజన్య, లక్నో దినపత్రిక 'స్వదేశ్'లకు సంపాదకులుగా వ్యవహరించారు. భారతీయ జనతా పార్టీ హైందవ రాష్ట్రం సిద్ధాంతానికి పునాదిగా చెప్పబడే ఏకాత్మతా మానవతా వాదం, శంకరాచార్య జీవిత చరిత్ర వంటి పుస్తకాలు, హిందీలో 'చంద్రగుప్త మౌర్య' నాటకం, మరాఠీ నుండి ఆర్.ఎస్.ఎస్ వ్యవస్థాపకులు డా. హెడ్గేవార్ జీవిత చరిత్ర అనువాదం వంటి పలు రచనలు చేశారు. భారతీయ జనసంఘ్‌కు సిద్ధాంతాలు ఉన్నాయని



వివరించే క్రమంలో "ఏకాత్మతా మానవతా వాదం" అనే సిద్ధాంతాన్ని ప్రతిపాదించారు. అట్టడుగున పడివున్న మానవుడు ఐహిక సుఖంతో వర్ధిల్లి, ఆధ్యాత్మిక దృష్టితో మానవసేవ చేయడమే సరైన జీవిత విధానమని అందులో వాదించారు. గాంధీజీని కాల్చి చంపిన నేరాన్ని హిందూ మహాసభతో పాటు ఆర్ఎస్ఎస్ పై కూడా మోపిన నేపథ్యంలో, ఆనాటి ప్రధాని నెహ్రూజీ సంఘ్‌ను నిషేధించారు. ఆ నిషేధాన్ని తొలగించాలంటూ జరిగిన ఉద్యమానికి ఉత్తర ప్రదేశ్‌లో దీనదయాళ్ జీ నిర్వహించిన పాత్ర గణనీయమైంది. ఈ హత్యానేరంలో సంఘ్ పాత్ర లేదని దీనదయాళ్ జీ పాంచజన్యలో స్పష్టం చేస్తూ ప్రభుత్వ అణచివేత విధానాలకు వ్యతిరేకంగా రాసిన రాతలకు ఆనాటి ప్రభుత్వం పాంచజన్యను నిషేధించింది. దానికి బదులుగా "హిమాలయ" అనే మరో వార పత్రికను ప్రారంభించి తన కలంతో నాటి ప్రభుత్వానికి కలవరం పుట్టించారు. ఈలోగా గాంధీజీ హత్యా నేరంలో ఆర్ఎస్ఎస్ పాత్ర లేదని భారత అత్యున్నత న్యాయస్థానం తీర్పునిచ్చింది. జాతి, జాతీయత, భారతీయ సంస్కృతి, ధర్మం మొదలైన విషయాలపై ఆయనలోని అభిప్రాయాలు, మౌలిక సిద్ధాంతాలు తదితరాలపై ఆయన రచనా వ్యాసంగం కొనసాగింది. నాటి సామాజిక, ఆర్థిక, రాజకీయ విధానాలు, భారతీయ తత్వజ్ఞాన సారాన్ని దేశ కాల మాన పరిస్థితులకు అనుగుణంగా అన్వయించి సామ్రాట్, చంద్రగుప్త, జగద్గురు శంకరాచార్య అనే చారిత్రక నవలలను కూడా దయాళ్‌జీ రాశారు. 1951లో డాక్టర్ శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ ప్రధాని నెహ్రూ విధానాలకు నిరసనగా కేంద్ర మంత్రి పదవికి రాజీనామా చేసి బయటికి వచ్చారు. ఆనాడు దేశవ్యాప్తంగా అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రధానమంత్రి నెహ్రూ అనుసరిస్తున్న, ముస్లిం సంతుష్టీ కరణ, హిందూ ధర్మ వ్యతిరేక విధానాలను ఎదుర్కొనడానికి, భారతీయ సంస్కృతి సభ్యులతో, జాతీయ భావాలతో కూడుకున్న రాజకీయ పార్టీని స్థాపించాలనే ఉద్దేశంతో ఆనాటి ఆర్ఎస్ఎస్ సర్ సంఘ్ చాలక్ గురూజీ సహాయాన్ని అర్థించారు. ఆయన కోరిక ప్రకారంగా పండిత దీనదయాళ్ ఉపాధ్యాయ, అటల్ జీ, జగన్నాధరావు జీ, సుందర్ సింగ్ భాండారి లాంటి మరి కొందరు యువకులను అప్పగించారు. డాక్టర్ శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ 1951 అక్టోబరు 21న ఏర్పాటు చేసిన జనసంఘ్ పార్టీకి ప్రధాన కార్యదర్శిగా దీనదయాళ్ జీ ఎన్నికైనారు. పార్టీ స్థాపించిన మూడు మాసాలకే 1952లో జరిగిన జనరల్ ఎన్నికలలో పోటీ చేసిన నాలుగు జాతీయ రాజకీయ పార్టీలలో ఒకటిగా జనసంఘ్ ఎన్నికల కమిషన్ గుర్తింపు పొందింది. తన ఉనికిని సాధారణ ఎన్నికలలో రుజువు చేసుకో గలిగింది. దీనికి శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ నాయకత్వంతో పాటు దీనదయాళ్ జీ సమన్వయ కౌశలం కూడా తోడైంది. శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ మరణం తర్వాత జనసంఘ్ నామరూపాలు లేకుండా పోతుందని ఆశించిన వారి ఆలోచనలను తలకిందులు చేస్తూ పార్టీని దేశ వ్యాప్తంగా పటిష్ఠ పరచిన ఘనత దీనదయాళ్‌జీకి ఆయన సహచరులకు దక్కుతుంది. భారతీయ జనసంఘ్‌కు సిద్ధాంతాలు లేవన్నవారికి సవాలు విసురుతూ, ఏకాత్మతా మానవతా వాదం అనే సిద్ధాంతాన్ని ప్రతిపాదించారు. అట్టడుగున పడివున్న మానవుడు ఐహిక సుఖంతో వర్ధిల్లి, ఆధ్యాత్మిక దృష్టితో మానవసేవ చేయడమే సరైన జీవిత విధానమని అందులో వాదించాడు. భారతీయ జనసంఘ్ అఖిల భారత కార్యదర్శిగా ఎక్కువ కాలం పనిచేసిన దీనదయాళ్‌జీ కార్యకర్తల హృదయాలను మలిచి వారి మనస్సులలో అతి స్థిర స్థానాన్ని చూరగొన్నారు. సుఖమంటే ఏమిటో తెలియక కష్టాలనే చవిచూస్తూ దేశ సేవ నిమగ్నమై దానినే జీవన కార్యంగా స్వీకరించాడు. జనసంఘ్‌లో చేరినప్పటి నుంచి మహారథియై పార్టీకి సారథ్యం వహించి, దేశ రాజకీయాలలో జనసంఘ్‌కు ప్రత్యేక స్థానాన్ని కల్పించడంలో కృతకృత్యులై 1967లో పార్టీ అఖిల భారత అధ్యక్షుడు కాగలిగారు. కాలికట్‌లో జరిగిన అఖిల భారత జనసంఘ్ మహాసభలో భారత దర్శనాన్ని ప్రదర్శింపచేసి విశేష కీర్తి నార్జించారు. ఆ కీర్తియే జనసంఘ్ సిద్ధాంత వ్యతిరేకుల కినుకకు కారణమైంది. రాజకీయాలకు చిత్త శుద్ధి గల నేత బలి అయినారు. ఉత్తర ప్రదేశ్‌లోని మొగల్ సరాయి రైల్వే స్టేషన్‌లో 1968 ఫిబ్రవరి 11న రైలు పట్టాల వద్ద శవమై కనిపించారు. డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ మరణం మాదిరిగానే దీనదయాళ్‌జీ మరణం కూడా పలు అనుమానాలకు దారితీసింది.

# బ్రిటీష్ ఇండియాలో తొలి తరం వైద్యురాలు

రుక్మాబాయి రావత్ (నవంబర్ 22, 1864 – సెప్టెంబర్ 25, 1955) బ్రిటీష్ ఇండియాలో తొలి మహిళా వైద్యులలో ఒకరు. కాదంబినీ గంగూలీ, ఆనందీబాయి జోషిలు 1886లో వైద్యశాస్త్రంలో డిగ్రీ పొందిన తొలి భారతీయ మహిళలు కాగా కాదంబినీ గంగూలీ మాత్రం ప్రాక్టీసు చేపట్టింది. తద్వారా రుక్మాబాయి వైద్యవృత్తిని అవలంబించిన రెండవ మహిళగా పేరు పొందింది. చారిత్రాత్మకమైన "ఏజ్ ఆఫ్ కన్సెంట్ చట్టం 1891" ఏర్పడటానికి రుక్మాబాయి ముఖ్య కారణం. రుక్మాబాయి మహారాష్ట్రకు చెందిన ఒక వడ్రంగి కుటుంబంలో జనార్ధన్ పాండురంగ్, జయంతిబాయి దంపతులకు జన్మించింది. రుక్మా బాయికి ఎనిమిదేళ్ల వయసులో తండ్రి మరణించాడు. జయంతి బాయి తన ఆస్తినంతటిని రుక్మాబాయి పేరుమీదకు మార్పించింది. ఆమెకు 11 యేళ్ల వయసులో తల్లి ఆమెను 19 యేళ్ల దాదాజి భికాజీకి ఇచ్చి వివాహం జరిపించింది. జయంతి బాయి డా.సఖారాం అర్జున్ ను వివాహం చేసుకుంది. కానీ రుక్మాబాయి వారితో పాటు జీవిస్తూ ఫ్రీ మిషన్ చర్చ్ లైబ్రరీ పుస్తకాలను చదువుతూ విద్యను గడించింది. రుక్మాబాయి, ఆమె తల్లి ప్రార్థనా సమాజం, ఆర్య మహిళా సమాజం సభలకు వారం వారం హాజరయ్యే వారు. దాదాజి తల్లి మరణించిన తర్వాత అతడు తన మేనమామ వద్ద పెరిగాడు. అక్కడ వాతావరణం కారణంగా దాదాజీ సోమరి పోతుగా, దుర్మార్గుడిగా తయారయ్యాడు. రుక్మాబాయి తన 12వ యేట తన భర్త దాదాజీ వద్దకు వెళ్లడానికి తిరస్కరించింది. ఆమె పెంపుడు తండ్రి డా.సఖారాం అర్జున్ ఆమె నిర్ణయానికి మద్దతుగా నిలిచాడు. దానితో దాదాజీ కోర్టును ఆశ్రయించాడు. పేనీ, గిల్బర్ట్, సయానీ మొదలైన వకీళ్ల ద్వారా రుక్మాబాయి దాదాజీతో కలిసి జీవించక పోవడానికి కల కారణాలను కోర్టుకు తెలిపింది. "వివాహ హక్కుల పూర్వస్థితి" ని కోరుతూ కోర్టులో దాదాజీ భికాజీ వేసిన భికాజి వర్సస్ రుక్మాబాయి కేసుపై 1885లో రాబర్ట్ హిల్ పిన్హే అనే న్యాయమూర్తి తీర్పు వెలువరిస్తూ వివాహ హక్కులపై పూర్వపు ఇంగ్లీషు తీర్పులు



అక్కడ వర్తించవని, అవి పరిణతి చెందిన వయోజనులకు మాత్రమే ఉద్దేశించినవని, ప్రస్తుత కేసులో రుక్మాబాయికి నిస్సహాయ స్థితిలో బాల్యంలో వివాహం అయ్యిందనీ, ఇటువంటి కేసులపై ఇంతకు ముందు హిందూ చట్టాలలో తీర్పు వెలువడ లేదని పేర్కొంటూ కేసును కొట్టివేశాడు. 1886లో ఈ కేసు పునర్విచారణకు వచ్చినప్పుడు జె.డి.ఇన్వెరారిటి, తెలాంగ్ మొదలైన లాయర్లు రుక్మాబాయి పక్షాన వాదించారు. ఈ కేసుపై సమాజంలో రుక్మాబాయిని సమర్థిస్తూ, వ్యతిరేకిస్తూ అనేక చర్చలు జరిగాయి. కొందరు హిందువులు చట్టం హిందూ ఆచార వ్యవహారాలను గౌరవించడం లేదని ఆందోళనకు దిగారు. పిన్హే తీర్పుపై నేటివ్ ఒపీనియన్, మరాఠా అనే పత్రికలు తీవ్ర వ్యతిరేకతను వ్యక్తపరుస్తూ దాదాజీ పక్షాన నిలిచాయి. ఈ సమయంలోనే టైమ్స్ ఆఫ్ ఇండియాలో ఒక భారతీయ మహిళ అనే కలం పేరుతో వరుసగా రుక్మాబాయి వ్రాసిన వ్యాసాలు ప్రజలలో కదలికను తెచ్చింది. ఈ కేసులో 1887, మార్చి 4వ తేదీన జస్టిస్ ఫరాన్ తీర్పు చెబుతూ రుక్మా బాయిని భర్తతో కలిసి ఉండాలని లేదా 6 నెలలు కారాగారంలో ఉండాలని ఆదేశించాడు. రుక్మాబాయి ధైర్యంగా ఈ తీర్పును అంగీకరించే కంటే గరిష్టంగా శిక్షను అనుభవించ దానికి సిద్ధంగా ఉన్నానని బదులు ఇచ్చింది. బాలగంగాధర్ తిలక్ తన "కేసరి" పత్రికలో రుక్మాబాయి తిరుగుబాటు ఇంగ్లీషు చదువుల ప్రభావమని పేర్కొన్నాడు. హిందూ మతం ప్రమాదంలో పడి పోయిందని వ్యాఖ్యానించాడు. మాక్స్ ముల్లర్ ఈ విషయంలో తన అభిప్రాయం చెప్తూ ఈ సమస్యకు న్యాయ పరమైన తీర్పులు సమాధానం కాజాలవని, రుక్మాబాయి విద్యాబుద్ధులే ఆమెను ఆమె కోరిన రీతిలో తీర్పు చెప్పే న్యాయాధి కారిగా మారుస్తుందని అభిప్రాయ పడ్డాడు. 1888లో దాదాజీతో 2000 రూపాయలు చెల్లించి తెగతెంపులు చేసుకునే విధంగా అంగీకారం కుదిరింది. ఆ తరువాత రుక్మాబాయి ఇంగ్లాండులో చదువు కోవడానికి బయలు దేరింది. కామా హాస్పెటల్‌కు చెందిన డా.ఎడిత్ పెచె రుక్మాబాయిని చదువు కోవడానికి ప్రోత్సహించాడు. కావలసిన ధనాన్ని సమకూర్చాడు. ఆమె 1889లో ఇంగ్లాండు వెళ్లి అక్కడి "లండన్ స్కూల్ ఆఫ్ మెడిసిన్ ఫర్ వుమెన్"లో విద్యనభ్యసించింది. అక్కడ ఆమె చదువుకు పలువురు ఆర్థికంగా అండగా నిలిచారు. 1918లో ఆమె వుమెన్స్ మెడికల్ సర్వీస్‌లో చేరే అవకాశాన్ని తిరస్కరించి రాజ్‌కోట్ లోని స్టేట్ హాస్పిటల్ ఫర్ వుమెన్‌లో చేరింది. ఆమె ముఖ్య వైద్య అధికారిణిగా 35 సంవత్సరాలు పని చేసి బొంబాయిలో 1930లో పదవీ విరమణ చేసింది. తరువాత కూడా ఆమె సంఘ సంస్కరణలను కొనసాగించింది. "పరదా, దాని నిషేధానికి ఆవశ్యకత" అనే కరపత్రాన్ని ప్రచురించింది. 2016లో ఆమె జీవితచరిత్ర ఆధారంగా "రుక్మాబాయి భీమరావ్ రావత్" అనే మరాఠీ సినిమా వెలువడింది. అనంత్ మహదేవన్ ఆ సినిమా దర్శకుడు కాగా తనిషా చటర్జీ ముఖ్య భూమికను నిర్వహించింది.

# యూరియా కొరత వెనుక వాస్తవాలు

తెలంగాణ రాష్ట్రంలో యూరియా పంపిణీపై ప్రతికూల వార్తలను ఈ మధ్య సోషల్ మీడియాలో, వార్తా పత్రికలలో కోకొల్లలుగా చూస్తున్నాం. ఒక వికలాంగ రైతు యూరియా కోసం క్యూలైన్‌లో నిలబడి తీవ్రంగా గాయపడిన సంఘటన మహబూబాబా ద్ జిల్లాలో జరిగింది. ఈ ఘటనను తీవ్రంగా పరిగణించిన రాష్ట్ర మానవ హక్కుల సంఘం ఇందుకు కారణమైన జిల్లా యంత్రాంగంపై చట్టరీత్యా చర్యలు తీసుకోవడానికై ఎఫ్ఐఆర్‌ను నమోదు చేయాలని ఆదేశించింది. రాష్ట్రంలో యూరియా పంపిణీని పరిశీలిస్తే వాస్తవంగా కొరత ఉందా? లేదా కృత్రిమంగా సృష్టించబడిందా? అన్న అనుమానాలు కలుగకమానవు. రాష్ట్రానికి కావాల్సిన యూరియా ఎంత అవసరం అనేది రాష్ట్ర వ్యవసాయశాఖ సీజన్‌ల వారిగా గత నాలుగు సంవత్సరాలలోని సరఫరా, పంపిణీల ఆధారంగా లెక్కించి, ఈ సీజన్‌కు ఎంత అవసరమో నిర్ధారిస్తుంది. ప్రతినెలలో ఈ అంచనాల వివరాలు రాష్ట్ర అధికారులు కేంద్ర మినిస్ట్రీ ఆఫ్ కెమికల్స్ అండ్ ఫెర్టిలైజర్ శాఖకు తెలియపరుస్తారు. ఈ వివరాలను కేంద్ర మంత్రిత్వశాఖ పరిగణనలోకి తీసుకుని తదనుగుణంగా చర్యలు చేపడుతుంది. అధికారుల అంచనాల ప్రకారం 2025 వానాకాల సీజన్ అంటే ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ వరకు 9లక్షల 80వేల టన్నుల యూరియా అవసరమని ప్రణాళికలు తయారు చేసుకున్నారు. దీనిని రాష్ట్రవ్యాప్తంగా 2020–24 సంవత్సరాలలో వాడబడిన మొత్తం యూరియా నుంచి యావరేజ్‌గా లెక్కించి రూపొందించారు. ఈ సీజన్‌లో పంపిణీ జరిగిన యూరియాను పరిశీలిస్తే సెప్టెంబర్ మొదటి వారం వరకే దాదాపు 8లక్షల 33వేల టన్నుల పంపిణీ పూర్తి అయ్యింది. గత సంవత్సరంతో పోలిస్తే, ఈ సీజన్‌లో ఇప్పటికే పంపిణీ చేయబడిన యూరియా 85 శాతం దాటింది. కేవలం 10–15 శాతం పంపిణీ తేడా ఉంది. అయితే అప్పటికే రాష్ట్ర ప్రభుత్వం యూరియా కొరత తలెత్తుతుందనే ముందస్తు ఆలోచనతో కేంద్రం నుండి సెప్టెంబర్ మాసం కోటాతో పాటు అదనంగా యురియా కావాలని అడగడం జరిగింది. నిజానికి ఈ కొద్ది యూరియా కొరత రాష్ట్రాన్ని ఇంతలా వేధించదు. కాబట్టి దీని వెనకాల ఉన్న నిగూఢ అంశాలను కూడా మనం అర్థం చేసుకోవాలి. రాష్ట్రంలో రైతులకు యూరియా అందటం లేదనే వార్తలు ఆగస్టు మొదటి వారంలో ప్రారంభమైనవి. అప్పుడే కలెక్టర్లు సరైన రీతిలో స్పందించుంటే బాగుండేది. కానీ యూరియా పంపిణీలపై అప్పటికే జరుగుతున్న దుష్ప్రచారాన్ని అడ్డుకోవడంలో జిల్లా స్థాయి అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించారు. అలాగే ప్రైవేటు డిస్ట్రిబ్యూటర్‌లకు కేటాయించిన 40శాతం యూరియాను సొసైటీలకు మళ్లించి ఉంటే రైతులకు కొంత ఊరట లభించేది. ప్రైవేటు డిస్ట్రిబ్యూటర్‌లకు కేటాయించిన యూరియా కేవలం పెద్ద రైతుల చేతుల్లోకి వెళ్లింది.


# స్వచ్ఛతా హీ సేవ ఉత్సవాల్లో భాగంగా క్లాప్ మిత్రాలకు రక్షణ కిట్ల పంపిణీ

**బాపట్ల సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** స్వచ్ఛతా హీ సేవ ఉత్సవాల్లో భాగంగా బుధవారం బాపట్ల మండలంలోని చెరువు జమ్ములపాలెం గ్రామంలో క్లాప్ మిత్రాలకు రక్షణ కిట్లను బాపట్ల డివిజనల్ డెవలప్మెంట్ అధికారి (డి.డి.ఓ) విజయలక్ష్మి, బాపట్ల ఎంపిడిఓ రామకృష్ణ సంయుక్తంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డి.డి.ఓ విజయలక్ష్మి మాట్లాడుతూ, సమాజంలో ప్రతి ఒక్కరికి పచ్చదనం, పరిశుభ్రత పట్ల అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు స్వచ్ఛతా కార్యక్రమాలను ప్రణాళికాబద్ధంగా చేపట్టింది. ప్రజలు, ప్రజా ప్రతినిధులు, అధికారుల భాగస్వామ్యంతో ఈ కార్యక్రమాలను విజయవంతం చేయడం మనందరి బాధ్యత" అని పేర్కొన్నారు. ఉద్యోగులు కూడా కేవలం అధికార యంత్రాంగ స్థాయిలోనే కాకుండా ప్రజల్లో చైతన్యం కలిగించే దిశగా చురుకుగా వ్యవహరించాలని సూచించారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడంలో, ప్రజా ఆరోగ్యాన్ని కాపాడడంలో క్లాప్ మిత్రాల సేవలు మరువలేనివని ఎంపిడిఓ రామకృష్ణ కొనియాడారు. పరిశుభ్రమైన గ్రామం వల్లే ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పడుతుంది. ఈ దిశగా క్లాప్ మిత్రాలు చేస్తున్న సేవలు ప్రశంసనీయమైనవి అని ఆయన పేర్కొన్నారు. ఈ



కార్యక్రమంలో మండల సర్వేయర్ లక్ష్మీనారాయణ, పంచాయతీ కార్యదర్శి జున్ను మరియమ్మ తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు కూడా ఉత్సాహంగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# పెండెకల్లు రైల్వే స్టేషన్ లో నాకా బంది నిర్వహించిన తుగ్గలి పోలీసులు.





**తుగ్గలి పోలీస్ స్టేషన్ ఇంచార్జ్ ఎస్ఐ మల్లికార్జున ఆధ్వర్యంలో**

**ప్రజా జ్యోతి తుగ్గలి** కొందరు వ్యక్తులు ప్రయాణికుల చాటున ఎటువంటి అనుమానం రాకుండా రైళ్ల లలో డ్రగ్స్ , గంజాయి వంటి అక్రమ రవాణా పాల్పడుతుంటారని రాష్ట్ర ప్రభుత్వం గంజాయి, మత్తు పదార్థాల అక్రమ రవాణా నిర్మూలనే లక్ష్యంగా కర్నూల్ జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపిఎస్ గారు ఆకస్మిక తనిఖీలు, నాకా బంది నిర్వహించాలని తుగ్గలి పోలీసులకు బుధవారం ఆదేశాలు జారీ చేశారు. పత్తికొండ శ్రీ వెంకట్రామయ్య గారు మరియు పత్తికొండ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ పులిశేఖర్ గార్ల సూచనలతో తుగ్గలి పోలీస్ స్టేషన్ ఇంచార్జ్ ఎస్ఐ మల్లికార్జున ఆధ్వర్యంలో ఈ తనిఖిలు జరగమైనది. రైల్వే స్టేషన్ లోని పార్సిల్ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. పార్సిల్ కార్యాలయంలో పార్సిల్స్ అనుమానాస్పదంగా ఉన్నా , నెలల తరబడి ఎక్కువ రోజులు పార్సిల్స్ డెలివరీ కాకుండా ఉన్నట్లయితే అటువంటి సమాచారాన్ని తుగ్గలి పోలీసులకు అందించాలని రైల్వే పార్సిల్ కార్యాలయం సిబ్బందికి తెలియజేశారు. అనంతరం గుత్తి నుండి కర్నూలు కు వెళ్తున్న డెమో రైలులో తనిఖీలు నిర్వహించారు. ఎవరైనా నిషేధిత గంజాయి, మాదక ద్రవ్యాలు రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటమని డ్రగ్స్ గురించి సమాచారం తెలిస్తే ఈగల్ టీం టోల్ ఫ్రీ నెంబర్ 1972 కి సమాచారం అందించాలి. మాదక ద్రవ్యాల పై ఈగల్ టీం, తుగ్గలి పోలీసులు డ్రగ్స్ వద్దు బ్రో అవగాహన కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నారన్నారు. ఈ తనిఖీల్లో తుగ్గలి మరియు జొన్నగిరి పోలీసులు, డాగ్ స్క్వాడ్ , బాంబ్ స్క్వాడ్ పోలీసులు పాల్గొనడం జరిగింది

# రైతులకు వరం లాంటిది కిసాన్ ధన్ ఆరోగ్య యువజన పథకం

**లక్కిరెడ్డిపల్లె సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి)** రైతులు కిసాన్ ధన్ ఆరోగ్య యోజన భీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని పివి ఆర్ గ్రూప్స్ ఆర్గనైజషన్స్ ఆధ్వర్యంలో లక్కిరెడ్డిపల్లి మండలం పర్వత రెడ్డి గారి పల్లి, అప్ప కొండయ్య గారి పల్లి, గంగనపల్లి లలో రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. కిసాన్ ధన ఆరోగ్య యోజన ప్రయోజన పథకం రైతుల కోసం ప్రత్యేక ఇన్సూరెన్స్ పథకం. ఈ పథకం ద్వారా రైతులు సభ్యత్వం తీసుకోవడం వల్ల రైతుల సహాయం కోసం రైతులకు 25,000 వేలువరకు. రైతులకు పట్ట నష్టపరిహారం ?50,000 లవరకు. రైతు ఏదైనా ప్రమాదం జరుగుతేలి 3 మూడు లక్షల వరకు ప్రమాద మరణం. పి టి డి మరియు పి పి డి కవర్ చేయబడతాయి . మహిళలకు యూనిట్ 5 వేల రూపాయల నుండి 1 లక్ష రూపాయలు రుణ సౌకర్యం. మహిళా రైతులు వ్యవసాయ పరికరాలపై 30% వరకు సబ్సిడి. అలాగేఆర్గానిక్ పర్టిలైజర్స్ మీద 40% వరకు సబ్సిడీఇవ్వడం జరుగుతుందన్నారు రైతు సమూహానికి ప్రయోజనాలు - కోళ్ల పెంపకం, గోశాల, చేపల పంపకం, తేనెటి గల పెంపకం, కోల్డ్ స్టోరేజ్. గొడన్స్, మొదలుగున



వాటికి రుణ సౌకర్యం కల్పించబడునని దీనికి సంబంధించిన పూర్తి వివరాల కోసం మీ మండల కోఆర్డినేటర్ ని సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ కో ఆర్డినేటర కే. మల్లికార్జున, కడప అన్నమయ్య జిల్లాల అవేర్నెస్ మేనేజర్ సంపత్, రాయలసీమ అవేర్నెస్ మేనేజర్ మణికంత, మేనేజర్ సాయి ఇంకా సంస్థ ప్రతినిధులు రమాదేవి హరికృష్ణ తేజ తదితరులు పాల్గొన్నారు. మండల కోఆర్డినేటర్లు పి తేజ, రహమత్ జాన్, శివ కుమార్, రైతులు తదితరులు పాల్గొన్నారు,

## మా నియోజకవర్గ ఎమ్మెల్యే వసంతకు ప్రత్యేక కృతజ్ఞత

**అంకేం సురేష్ ,సతీమణి ఇందిరా ప్రియదర్శిని!**

**జి.కొండూరు:(సెప్టెంబర్ 24,ప్రజా జ్యోతి రిపోర్టర్ బి.నాగేశ్వరరావు):** ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం చి కొండూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు మైలవరం నియోజకవర్గం రైతు ప్రధాన కార్యదర్శి అంకేం సురేష్,సతీమణి విజయవాడ పార్లమెంట్ తెలుగు మహిళ కార్యదర్శి అంకేం ఇందిరా ప్రియదర్శిని బుధవారం పత్రికా ప్రకటన ద్వారా తెలియచేస్తూ...రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన వివిధ కార్పొరేషన్ చైర్మన్, డైరెక్టర్ ల కమీటీ లలో భాగంగా రాష్ట్ర ఇరిగేషన్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గా అవకాశం కల్పించిన మైలవరం నియోజకవర్గం ఎమ్మెల్యే వసంత వెంకటకృష్ణ ప్రసాద్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగానే వారు మాట్లాడుతూ.





...ఏపీ ఇరిగేషన్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గా విజయవాడ లోని ఇరిగేషన్ కార్యాలయంలో భాద్యతలు చేపట్టడం జరిగిందని,ఈ అవకాశాన్ని కల్పించిన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు,రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి,మంత్రి నారా లోకేష్ కి,విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ చిన్నికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియచేసు కుంటున్నామని, పార్టీ కొరకు, ఇరిగేషన్ రంగం, రైతుల అభివృద్ధి కొరకు నిరంతరం కృషి చేస్తానని ఇరిగేషన్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ అంకేం ఇందిరా ప్రియదర్శిని తెలిపారు.

## అన్నపూర్ణ దేవి అలంకరణ తో వాసవి మాత



**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో** పట్టణంలోని వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారు మంగళవారం అన్నపూర్ణ దేవి గా భక్తులకు దర్శనం ఇచ్చారు. ఉదయం అమ్మవారికి అభిషేకం అర్చన చేశారు. మధ్యాహ్నం మహిళలు భక్తి గీతాలు ఆలపించారు. రాత్రి "వాసవి సహస్ర నామ కుంకుమ అర్చన "వాసవి మాతృ మండలి వారు నిర్వహించారు. బాలలకు వాసవి మాత జీవిత చరిత్ర పై క్విజ్ నిర్వహించారు. వారికి బహుమతి ప్రధానం చేశారు. బాలల్లో అమ్మవారి త్యాగానిరతి పై అవగాహన పెంచి భక్తి మార్గం పెంపొందించేందుకు క్విజ్ ఏర్పాటు చేశామని మాతృ మండలి గౌరవఅధ్యక్షురాలు కె. రాజేశ్వరి , అధ్యక్షురాలు నాగవల్లి అన్నారు

## ఎమ్మెల్యే వసంత ను కలిసిన అంకేం ఇందిరా ప్రియదర్శిని



**జి.కొండూరు:(సెప్టెంబర్ 23,ప్రజా జ్యోతి రిపోర్టర్ బి.నాగేశ్వరరావు):** మండల కేంద్రమైన జి.కొండూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు మైలవరం నియోజవర్గ రైతు ప్రధాన కార్యదర్శి అంకేం సురేష్ సతీమణి విజయవాడ పార్లమెంట్ తెలుగు మహిళా కార్యదర్శి, ఏపీ ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ అంకేం ఇందిరా ప్రియదర్శిని, బుధవారం మైలవరం నియోజకవర్గ ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. విజయవాడలో ఆమె పదవీ బాధ్యతలు స్వీకరించనున్న శుభతరుణంలో గొల్లపూడి లోని శాసనసభ్యుని కార్యాలయంలో ఎమ్మెల్యే వసంతను కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ ఆమెను, ఆమె భర్త టీడీపి నాయకులు అంకేం సురేష్ ను శాలువా కప్పి ఘనంగా సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. కూటమి ప్రభుత్వం అప్పగించిన పదవీ బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వర్తిస్తూ, అత్యుత్తమంగా సేవలు అందించి, ప్రభుత్వానికి పార్టీకి మంచి పేరు తీసుకురావాలని ఆమెకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు.


## ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన ఏపీ లైవ్‌స్టాక్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్లు



**జి.కొండూరు:(సెప్టెంబర్ 23,ప్రజా జ్యోతి రిపోర్టర్ బి.నాగేశ్వరరావు):** మైలవరం నియోజకవర్గం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ ను ఏపీ లైవ్‌స్టాక్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్లు బుధవారం గొల్లపూడిలోని శాసనసభ్యుని వ కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత మాట్లాడుతూ ఏపీ లైవ్‌స్టాక్ డెవలప్మెంట్ కార్పొరేషన్ రాష్ట్రంలో పశుపోషణ రంగాన్ని ఆధునికీకరిస్తూ, రైతులకు ఆధునిక బ్రీడింగ్, ఆరోగ్య సేవలు అందించడంలో ప్రధాన పాత్ర పోషిస్తోందన్నారు. అలాగే ఏపీలో పశుపోషణ రంగాన్ని అభివృద్ధి చేసే విధంగా సంబంధిత కార్యక్రమాలు అమలు చేయడంలో తగు రీతిలో సేవలు అందించి ప్రభుత్వ లక్ష్యాలను సాధించాలని వారికి ఎమ్మెల్యే వసంత వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ పరిధిలోని కీర్తిరాయునిగూడెం గ్రామానికి చెందిన డైరెక్టర్ దొండపాటి విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## దుర్గమ్మ సేవలో ఎమ్మెల్యే..

**దుర్గమ్మ ను దర్శించుకున్న... ఎమ్మెల్యే వసంత!**



**జి.కొండూరు:(సెప్టెంబర్ 23,ప్రజా జ్యోతి రిపోర్టర్ బి.నాగేశ్వరరావు):** ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజవర్గం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్,విజయవాడలో ఇంద్రకీలాద్రిపై కొలువుదీరిన శ్రీదుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానంలో నిర్వహిస్తున్న దసరా ఉత్సవాల్లో నేడు అన్నపూర్ణాదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారిని బుధవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత మాట్లాడుతూ అమ్మవారి చల్లని ఆశీస్సులతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. ఆలయ మర్యాదలతో ఆయన్ని సాదరంగా స్వాగతించారు. వేదపండితులు ఆశీర్వదించి, అమ్మవారి చిత్రపటం, తీర్థప్రసాదాలను అందజేశారు.

## లంక గ్రామాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించండి:

**కలెక్టర్ ఆదేశం**



**బాపట్ల సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** కృష్ణానది పరివాహక లంక గ్రామాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడానికి సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ అధికారులను ఆదేశించారు. బుధవారం రేపల్లె డివిజన్‌లోని కొల్లూరు మండలంలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలను ఆయన పరిశీలించారు. గాజులంక, చింతలంక, సగ్గునలంక గ్రామాల రెండువేల మంది ప్రజలకు జడ్‌పి హైస్కూల్‌లో వసతి, వివేకానంద హైస్కూల్‌లో 213 కుటుంబాలకు 12 గదులు, చైతన్య విద్యావిహార్‌లో వెయ్యి మందికి సదుపాయాలు కల్పించినట్లు కలెక్టర్ తెలిపారు. త్రాగునీరు, మరుగుదొడ్లు, భోజన వసతి వంటి అవసరాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. అనంతరం కలెక్టర్ పెసర్లంక, పెద్దలంక, ఈపూరులంక తదితర ముంపు గ్రామాల్లో పర్యటించి ప్రజలతో మాట్లాడారు. నిత్యావసరాల పంపిణీకి పౌరసరఫరాల శాఖ సిద్ధంగా ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు ప్రభాకర్, అనంతరాజు, డాక్టర్ విజయమ్మ, లవన్న, ఆర్డిఓ రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# వైకాపా అధినేతతో జిల్లా అధికార ప్రతినిధి కోట గోవింద రావు

- తాడేపల్లి కేంద్ర కార్యాలయంలో జగన్మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన కోట
- గోవిందన్న బాగున్నావా అంటూ ఆప్యాయంగా పలకరించిన మాజీ సీఎం
- జగన్మోహన్ రెడ్డి చిత్రపటాన్ని ప్రేమతో బహుకరించిన కోట
- చిరు కానుకకు ఆనందం వ్యక్తం చేసిన అధినేత
- నియోజకవర్గ పరిస్థితులపై ఆరా
- ప్రజల్లోకి కూటమి వైఫల్యాలను విస్తృతంగా తీసుకువెళ్లాలని ఆదేశాలు
- వైకాపాకు పూర్వ వైభవం తీసుకువచ్చేలా పార్టీ బలోపేతానికి కృషి చేయాలి
- పార్టీ కోసం కష్టపడిన వారికి తప్పకుండా గుర్తింపు ఉంటుంది
- పార్టీకి కష్టపడి పనిచేసే మీలాంటి వాళ్ళు అత్యవసరం
- పలు సూచనలు అందజేసిన మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి





**శ్రీకాకుళం ,ప్రజా జ్యోతి న్యూస్ :** వైకాపా అధినేత ,మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ని తాడేపల్లి కేంద్ర కార్యాలయంలో శ్రీకాకుళం జిల్లా వైకాపా అధికార ప్రతినిధి కోట గోవింద రావు బుధవారం నాడు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జగన్మోహన్ రెడ్డి గోవింద రావు భుజం తట్టి బాగున్నావా గోవింద అన్న అంటూ ఆప్యాయంగా పలకరించారు. అనంతరం జగన్మోహన్ రెడ్డి చిత్రపటాన్ని మాజీ సీఎం జగన్ కు కోట ప్రేమతో బహుకరించారు.చిరు కానుకను చూసి జగన్మోహన్ రెడ్డి ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం ఆమదాలవలస నియోజకవర్గ పరిస్థితులపై ఆరా తీశారు. నియోజకవర్గంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు ,రాజకీయ పరిస్థితుల గురించి అడిగి తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ,అరాచకాలను ,చేస్తున్న దౌర్జన్యాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలని ఈ సందర్భంగా జగన్మోహన్ రెడ్డి కోటకు చెప్పారు. పార్టీ బలోపేతానికి కృషి చేసినందుకు తగిన గుర్తింపు తప్పకుండా ఉంటుందన్నారు. రాబోయే ఎన్నికల్లో ఆమదాలవలస నియోజకవర్గం లో వైకాపా జెండా ఎగరవేయడం ఖాయమని ,వైకాపా పూర్వ వైభవానికి ప్రతీ ఒక్కరు కృషి చేయాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి వైఎస్సార్సీపీ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రతీ ఒక్క వైకాపా నాయకుడు కృషి చేయాలన్నారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసే మీ లాంటి వాళ్ళు పార్టీకి అత్యవసరమని ,సేవలకు గుర్తింపుగా రాబోయే రోజుల్లో నియోజకవర్గ ప్రతినిధిగా గుర్తింపు పొందే అవకాశాలు మెండుగా ఉన్నాయని భరోసా కల్పించారు.

# శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ దినోత్సవ కార్యక్రమం





**రాయచోటి సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం నాడు ఎన్ఎస్ఎస్ దినోత్సవాన్ని బుధవారం నాడు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాయచోటి పట్టణానికి చెందిన నవ్యత క్లినిక్ నిర్వాహకురాలు డాక్టర్.చమర్తి నవ్యత ఎంబిబిఎస్ ఎండి( డెర్మటాలజీ) హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ నవ్యత మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వస్థనారి- శశక్తు పరివార అభియాన్ పథకం కింద ప్రతి కుటుంబంలోని మహిళల ఆరోగ్యం కోసం అనేక చర్యలు చేపట్టిందని, వివరిస్తూ ప్రతి కుటుంబంలో మహిళ ఆరోగ్యకరంగా ఉంటే అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందని, మహిళ సాధికారత సాధించినప్పుడే దేశం అన్ని రంగాల్లో ముందంజలోఉంటుందని అభిప్రాయపడ్డారు. పరిపూర్ణమైన ఆరోగ్యం కోసం యోగ, సమీకృత ఆహారం, రెగ్యులర్ హెల్త్ చెకప్ అంశాలపై సూచనలు సలహాలు వివరించారు. కళాశాల డైరెక్టర్ హీరా రాజపుత్ మాట్లాడుతూ విద్యార్థుల దశలో జాతీయ సేవా పథకం ప్రతి విద్యార్థి జీవితాన్ని బంగారు భవిష్యత్తుకు పునాదులు వేస్తుందని వివరించారు. కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం.సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ పథకం ద్వారా విద్యార్థుల్లో సేవా గుణాన్ని అలవర్చి, సమాజంలో ఐక్యత ఏర్పరిచి, ఆచార సంప్రదాయాలు పై అవగాహన ఏర్పరిచి గౌరవప్రదమైన పౌరునిగా తీర్చిదిద్దుతుందని వివరించారు. మహిళలకు స్వేచ్ఛ స్వతంత్రాలను కల్పించినప్పుడు అన్ని రంగాల్లో దేశం ప్రగతి సాధిస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో రక్తదానం చేసిన ఎన్ఎస్ఎస్ సభ్య విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో అతిథిని మరియు విశిష్ట అతిథిగా హాజరైన ప్రజా చైతన్య సేవా సంఘం అధ్యక్షురాలు తుమ్మల స్వాతిని సన్మానించారు. ఈ కార్యక్రమం లో అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# భట్టిప్రోలు, కొల్లూరు పోలీస్ స్టేషన్లు తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ







**బాపట్ల సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** రేపల్లె సబ్ డివిజన్ పరిధిలోని భట్టిప్రోలు, కొల్లూరు పోలీస్ స్టేషన్ లను జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ఐపీఎస్ బుధవారం తనిఖీ చేశారు. స్టేషన్ పరిసరాలు, రికార్డులు, లాకప్స్, మహిళా హెల్ప్ డెస్క్, సీసీ కెమెరాలను పరిశీలించారు. పోలీస్ సిబ్బందితో ప్రత్యేకంగా సమావేశమై శాఖాపర సమస్యలను తెలుసుకున్నారు. వృత్తిపట్ల నిబద్ధతతో ఉంటూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వరద ముంపు పరిస్థితుల్లో వెంటనే సురక్షిత ప్రదేశాలకు తరలించేందుకు పోలీస్ శాఖ రెవెన్యూ, ఇరిగేషన్ తదితర విభాగాలతో సమన్వయంతో ముందస్తు చర్యలు తీసుకుంటోందని తెలిపారు. కరకట్టలు, లో లెవెల్ బ్రిడ్జిల వద్ద తగిన జాగ్రత్తలు చేపడుతున్నామని తెలిపారు .రోడ్డు ప్రమాదాల నియంత్రణకు ప్రత్యేక యాక్షన్ ప్లాన్ సిద్ధం చేస్తున్నామనీ, హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే వారు, వేగ పరిమితిని అతిక్రమించే వారు, ఓవర్ లోడ్ వాహనదారులపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించి కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ చెప్పారు. ప్రమాదం జరిగిన తర్వాత బాధపడే కంటే ముందస్తు చర్యలతో ప్రమాదాలు జరగకుండా కాపాడటమే తమ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రేపల్లె డిఎస్పి ఏ.శ్రీనివాసరావు, ఎస్.బి ఇన్స్పెక్టర్ జి.నారాయణ, వేమూరు సిఐ పి.వి.ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## దాతల సహకారంతో బీద కుటుంబాలకు సరుకుల పంపిణీ

**వైయస్సార్ కడప జిల్లా సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** అభి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ ఎన్ విజయబాబు ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబాలకు సీఐ రోషన్ చేతుల మీదుగా అవసరమైన ఇంటి సరుకులు, నిత్యవసర వస్తువులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐ మాట్లాడుతూ ఇలా పంపిణీ చేయడంలో ట్రస్ట్ కృషితో పాటు, దాతలు, కూడా భాగస్వామ్యం ఎంతో ఉందన్నారు. వీటి ద్వారా ఎంతోమంది బీద కుటుంబాలకు సహాయం సహకారం అందుతోంది.ట్రస్ట్ ఆధ్వర్యంలో నిరుపేద ప్రజలకు అవసరమైన వస్తువులు, నిత్యవసర సరుకులు పంపిణీ చేస్తుందన్నారు. అలాగే ట్రస్ట్ ద్వారా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నటువంటి వీరిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యుడు ముదిరాజ్ రాము సచివాలయం -3 ఏఎన్ఎం రోజా , విఆర్ఓ రమేష్ ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## కృష్ణానది వరదలపై మత్స్యశాఖ అధికారులతో కలెక్టర్ సమావేశం



**బాపట్ల సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** కృష్ణానది వరదల నేపథ్యంలో లంక గ్రామాల ప్రజలు, పశువులకు ఎటువంటి నష్టం జరగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ మత్స్యశాఖ అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం మొదటి ప్రమాద హెచ్చరిక అమల్లో ఉందని, త్వరలో రెండవ హెచ్చరిక వచ్చే అవకాశం ఉందని తెలిపారు. ఈ క్రమంలో లంక గ్రామాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు 73 పడవలను సిద్ధం చేయాలని, ఆహార పదార్థాలు, వైద్య సేవలు అందుబాటులో ఉంచాలని సూచించారు.స్థానిక మత్స్యకార సంఘాల అధ్యక్షులు ప్రజలను రక్షించే బాధ్యత తీసుకోవాలని కలెక్టర్ కోరారు. లైఫ్ జాకెట్లు, పడవలకు డీజిల్ వంటి సదుపాయాలు కల్పిస్తున్నట్టు తెలిపారు.

## మట్కా రాస్తున్న వ్యక్తి పై కేసు నమోదు

ఎస్సై ఎన్. సి. మల్లికార్జున




**ప్రజా జ్యోతి తుగ్గలి** తుగ్గలి మండల పరిధిలోని జొన్నగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో బోడిబండ తాండ గ్రామము బయట ఉదయం 10:00 గంటల సమయంలో పక్కిరప్ప స్వామి గుడి వద్ద ప్యాపిలి గ్రామమునకు చెందిన వెంకటేష్ అను వ్యక్తి మట్కా రాస్తూ పట్టుబడగా అతనిని అదుపులోకి అతని వద్ద నుండి .1,650/- డబ్బులు,దానికి సరిపడా మట్కా చీటీ సీజ్ చేసి సదరు వ్యక్తి పైన కేసు నమోదు చేయడమైనది.ఎవరైనా జొన్నగిరి పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలలో పేకాట గాని, మట్కా గాని ఆడినట్లయితే జొన్నగిరి పోలీస్ వారికి సమాచారం (ఎస్ఐ 9121101133) ఇవ్వాల్సిందిగా ప్రజలకు తెలపడం అయింది. సమాచారం ఇచ్చినటువంటి వ్యక్తుల పేర్లు గోప్యంగా ఉంచబడుతుంది.

## కన్యకా పరమేశ్వరి అమ్మవారు గాయత్రి అలంకరణ భక్తులకు దర్శనం



**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు** పామిడిలో గాయత్రి అలంకరణ తో వాసవి మాత మూల విరాట్ కు పూజలు చేస్తున్న వాసవి మాతృమండలి సభ్యులు పామిడి పట్టణంలో వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారు గాయత్రి అలంకరణ భక్తులకు దర్శనం ఇచ్చారు నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఈరోజు ఉదయం అభిషేక పూజలు చేశారు మధ్యాహ్నం బాగి తలాపన చేశారు రాత్రి బాలికలచే నృత్య ప్రదర్శన చేశారు వారికి బహుమతులు అందించారు

## అమ్మవారి ని దర్శించుకున్న తెలుగు యువత అధ్యక్షులు లంక లితీష్

**ప్రజలపై అమ్మవారి దీవెనలు ఎల్లప్పుడూ ఉండాలి!**

**దేవీ నవరాత్రుల సందర్భంగా అన్నదాన కార్యక్రమానికీ 5 వేలు విరాళం!**



**జి.కొండూరు:(సెప్టెంబర్ 23,ప్రజా జ్యోతి రిపోర్టర్ బి.నాగేశ్వరరావు):**ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజవర్గం మైలవరం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ తెలుగు యువత అధ్యక్షులు లంక లితీష్ బుధవారం మైలవరం లోని కృష్ణా కోపరేట్ బ్యాంకు దగ్గర మోటార్ పీల్డ్ వాళ్ళు ఏర్పాటు చేసిన నవరాత్రుల సందర్భంగా దేవీ మండపం వద్ద అన్నపూర్ణ దేవిగా కొలువైన అమ్మవారి ని దర్శించుకున్నారు.ఈ సందర్భంగానే అమ్మవారి నీ దర్శించుకున్న లంక లితీష్ అన్నపూర్ణ దేవిగా కొలువై ఉన్న అమ్మవారి పూజా కార్యక్రమంలో పాల్గొని,రాష్ట్ర ప్రజలపై అమ్మవారి దీవెనలు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటూ,ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ స్ఫూర్తితో.....అన్నదాన కార్యక్రమానికి కమిటీ మెంబర్స్ కు,తన సొంత నిధుల నుండి 5 వేల రూపాయల విరాళం అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ సెక్రటరీ దూరు బాలకృష్ణ, పిఎసిఎస్ కోపరేటివ్ చైర్మన్ కర్రెడ్ల వెంకటనారాయణ, హాస్పిటల్ అభివృద్ధి కమిటీ డైరెక్టర్ జల్లి కృష్ణ, సొసైటీ కమిటీ డైరెక్టర్ ఒరుగు వెంకటేశ్వరరావు, బిఎస్ఎన్ఎల్ ఎడ్వైజర్ కమిటీ డైరెక్టర్ మైక్ బాబురావు, మద్దినేని శ్రీనివాసరావు, బీసీ నాయకులు బుడిపూటి వెంకటరావు, బిటిఎస్ శ్రీను, దుర్గాప్రసాద్,జీనత్, బాజీ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే తలారి జన్మదిన వేడుకలు



**తాళ్లపూడి, సెప్టెంబర్ 24, ప్రజాజ్యోతి న్యూస్** కొవ్వూరు నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ సమన్వయ కర్త మాజీ శాసన సభ్యులు తలారి.వెంకట్రావు జన్మ దిన వేడుకలను తాళ్లపూడి మండలం తాడిపూడి గ్రామంలో అడ్వకేట్ గోతం. మల్లిఖార్జునరావు ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహించారు.కేక్ కట్ చేసి స్కూలు విద్యార్థులకు పుస్తకా లు, పెన్నులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మల్లిఖార్జునరావు మా ట్లాడుతూ ప్రజలకు మరింత సేవ చేసే విధంగా ఆ భగవంతుడు తలారి కి ఆయురారోగ్యాలు ప్రసాదించా లన్నారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని ఆ కాక్షించారు. అంతే కాకుండా తలారి నాయకత్వంలో మాజీ ముఖ్య మంత్రి వైసీపీ పార్టీ అధ్యక్షులు జగ న్మో హన్ రెడ్డి ఆశీస్సులతో పార్టీ కోసం అంద రం కష్టపడి పనిచేస్తా మని తెలియజేశారు. ఈ కార్య క్రమంలో అక్కాబత్తుల.జాకబ్, ఈదూరి,చిట్టిరాజు,తురక.కనకదుర్గం,పిట్టా.రాజు మరియు యూత్ సభ్యులు తదితరులు పాల్గొ న్నారు

# కనుమరుగవుతున్న ఉమ్మడి కుటుంబాలు.



ఎవరికి వారే యమునా తీరే!

**జి.కొండూరు:(సెప్టెంబర్ 24,ప్రజా జ్యోతి రిపోర్టర్ బి.నాగేశ్వరరావు,స్పెషల్ స్టోరీ):** సమాజంలో ఆధునికత విదేశీ సంస్కృతి నాగరికత పెరిగి ఉమ్మడి కుటుంబ వ్యవస్థలో మౌలిక మార్పులు సంభవిస్తున్నాయి.త్వరలోనే ఉమ్మడి కుటుంబ వ్యవస్థ కనుమరుగయ్యే పరిస్థితులు రానున్నాయి. నేటి రోజుల్లో ఎవ్వరూ ఫ్యామిలీ అంటే ఇష్ట పడటం లేదు. చిన్న కుటుంబాలు చింతలేని కుటుంబాలు నాటి సామెత నేడు చిన్న కుటుంబాలలో చింతలు ఎక్కువ గొడవలు వ్యసనాలు' గౌరవాలు తక్కువై వ్యక్తి కేంద్రంగా కుటుంబాలు రూపు మార్చు కుంటున్నాయి. ఒక నాడు సుఖ దుఃఖాలకు సంతోషాలకు ఆనందాలకు వేదికగా నిలిచిన కుటుంబ వ్యవస్థ నేడు అహానికి .....వ్యక్తి స్వార్థానికి బిందువైంది.కలిస్తే కలహాలు. ....పలకరింపులకు బదులు పగలు,ప్రతీకారాలకు వేదికలుగా మారిన దౌర్భాగ్య స్థితి నెలకొంది.ఫ్యామిలీ అంటే ఇష్టంలేని పరిస్థితులు ఏర్పడ్డాయి.ఇష్టం లేకున్నా ఏదో తూ.....తూ మంత్రంగా ఇష్టం ఉన్నట్టు నటిస్తున్నారు.మనుషులతో కలవడానికి మాట్లాడటానికి ఇష్టపడటం లేదు.మనుష్యులు అంటేనే జనాలకు అలెర్జీ పుడుతుంది. దగ్గరి వారు అంటే నచ్చడమే లేదు.అతి తెలివి అహం ఇతరులను తక్కువగాచూసే మనస్తత్వం అధికార చెలాయింపు చిన్న తప్పును భరించే శక్తి , సహనం ఓర్పు లేకపోవడం....స్వేచ్ఛా యుత జీవితాన్ని కోరుకోవడం పెద్దల భయం లేకపోవడం....పెద్దలు, పిల్లలు అందరు కూర్చొని భోజనం చేయక పోవడం మాట్లాడుకొక పోవడం.సమిష్టి బాధ్యతలు లోపించడం వల్ల ఉమ్మడికుటుంబాలు రాను రాను కనుమరుగై పోతున్నాయి. కుటుంబ సభ్యులు ఎంతసేపూ ఎంటర్ టైన్ మెంట్ ప్రోగ్రాంలలో మునిగి పోవడం. ఎక్కడో ఉన్న సినిమా నటులు ఈరోజు ఏమి చేశారో చెప్ప గలుగుతున్నారు. కానీ, ఇంట్లోని వారు ఎప్పుడు ఏమి చేస్తున్నారో చెప్పలేని దుస్థితి నెలకొంది.....భార్యా' భర్తలు (తల్లి దండ్రులు) మధ్య అవగాహన లేకపోవడం ప్రతి చిన్న విషయానికి తగాదా పడుతూ ఉంటే ఇంటిల్లి పాది ఏదో దిగులుకు గురై ఇంటి నుండి వెళ్లిపోవడం. ఫ్యామిలీల్లో గొడవలు, కొట్లాటలు తగాదాలు చూసి ఫ్యామిలీ అంటే దడుసు కుంటున్నారు. అన్యోన్యత ఆత్మీయత అనురాగాలు, ప్రేమతో, అవగాహనతో ఉన్న ఫ్యామిలీ కనుమరుగై పవిత్రమైన పునాదుల కలిగిన ఉమ్మడి కుటుంబాలు దూరమై కుటుంబ వ్యవస్థ దెబ్బతింటుంది.అలాగే కుటుంబ వ్యవస్థలోని మార్పులు పరిస్థితులు యువతను ప్రభావితం చేస్తున్నాయి.పిల్లలను హాస్టళ్లలో వుంచి చదివించడం వల్ల సురక్షిత భావన లోపించి ఒంటరితనం వ్యసనాలు పెరిగాయి .యువత లో మాదక ద్రవ్యాల ( డ్రగ్స్) వినియోగం పెరిగింది.వయసు 31 యేళ్లు దాటినా యువత పెళ్లి ముచ్చట ఎత్తడమే లేదు.గత నాలుగు దశాబ్దాలుగా కుటుంబాల్లో జరుగుతున్న మనస్పర్థలు, గొడవలతో విసిగి వేసారిన జనం ఫ్యామిలీ వ్యవస్థ వద్దు....బాబోయ్ అని తమ పిల్లలకు నేరుగానే చెప్పే విచిత్ర పరిస్థితి ఏర్పడింది.కుటుంబాలలో మమత మానవీయత' నైతిక విలువలు సహకారం' ప్రేమ 'దయ 'కరుణ జాలి 'అంతరించాయి. వ్యక్తుల్లో భౌతిక వాదం పెరిగి స్వార్థపూరిత మనస్తత్వం పగలు ద్వేశాలు పెరిగాయి .మనుష్యులు అంటే విలువ లేదు. మనిషికి మరో మనిషి అంటే బోర్ వచ్చేసింది. మానవీయ బంధాలు అంతరించి "మనీ" సంబంధాలే రాజ్యమేలుతున్నాయి.అధిక జనాభా, విలాస జీవనశైలి తమ సుఖ సంతోషాలకు అడ్డు వచ్చిన వారిని అంతమొందించే హింసా....ప్రవృత్తి కుటుంబాల్లో పెరిగి నేర సంస్కృతి నెలకొనడం గమనార్హం .. ఉమ్మడి కుటుంబాలు విచ్ఛిన్నమై స్వేచ్ఛా స్వతంత్ర కుటుంబాల సంఖ్య పెరిగింది . కుటుంబాలలో ఏర్పడే వివాదాలు..... తగాదాలు తీర్చే పెద్దల కౌన్సెలింగ్ వ్యవస్థ లేదు. మధ్య వర్తిత్వం వహించే పెద్దలు వృద్ధులు ఓల్డేజ్ హోంల్లో ఉంటున్నారు.రాజీ కుదిర్చే వ్యవస్థ లేకపోవడం కుటుంబాలను కంట్రోల్ చేసే సామాజిక వ్యవస్థ లోపించడం వల్ల వ్యక్తుల ఇష్టాలకు ప్రాధాన్యత పెరిగింది. ఎవరికి వారే........యమునా తీరే మెరుగైన మానవ సంభంoదాలు సత ప్రవర్తన సచ్ఛీలత మర్యాధలు అవగాహన కుటుంబ విలువలు పాటించే పరిస్థితులు క్షిణిస్తున్నాయి. మొండిగా మొరటుగా ప్రవర్తిస్తున్నారు. నేను నాభార్య....భర్త నా పిల్లలు అనే సిద్దాంతం పోయి.నాది నాదే అనే పాలసీ వచ్చింది. పిల్లలకు పెళ్లి కాగానే వేరు పడేయటం...వేరు పడి సొంత ఇల్లు... అద్దె ఇల్లు తీసుకొని పెళ్లి చేసుకునే సంపూర్ణ స్వతంత్ర వ్యక్తుల సంఖ్య పెరిగపోవటం నూతన ఆచారమైంది. ఎవరికి వారే యమునా తీరే సంస్కృతి ఏర్పడింది. కుటుంబ విలువలు,కట్టు బాట్లు ఇక ఉండవు. ఇష్టారాజ్యం రోజులు వచ్చాయి. అన్నా దమ్ములు, అన్నా చెల్లెళ్ల, అక్కాతమ్ముళ్ళ, భార్యా భర్తల మధ్య బలమైన బంధాలు ఇప్పుడు లేనే లేవు. సమస్త మానవ సంబంధాల స్వభావ స్వరూపాలు మారిపోయి కుటుంబ పరువు ప్రతిష్టలు మసక బారుతున్నాయి.మనిషి తత్వం అంతరించి" మనీ"తత్వం పెరిగిపోయింది.ఉమ్మడి కుటుంబ వ్యవస్థ పతనానికి సమాజంలోని అన్ని వ్యవస్థలు సమాన బాధ్యత వహించాలి. ప్రభుత్వం నూతన విద్యా విధానం లో నైతిక విలువలు మానవీయ....విలువలను పాఠ్యాంశంగా చేర్చాలి .పాఠశాల కళాశాల స్థాయిలో హిందూ సంస్కృతి 'ఆధ్యాత్మికత' వేదాలు ఉపనిషత్తులు 'భగవద్గీత పారాయణం పట్ల విద్యార్థులకు శిక్షణ తరగతులు నిర్వహించాలి. ఉమ్మడి కుటుంబం పవిత్రత ప్రాముఖ్యత పట్ల ప్రతి కుటుంబంలో చర్చించాలి . పర్యావరణం విద్వంసం వల్ల జరిగే ఉపద్రవాల కన్న ఉమ్మడి కుటుంబ వ్యవస్థ పతనమైతే...జరిగే సామాజిక ఆర్థిక ఉపద్రవాల గురించి మీడియా సినిమా ప్రచారం చెయ్యాలి. ప్రభుత్వం' స్వచ్ఛంద సామాజిక సంస్థలు ధార్మిక సంస్థలు మహిళా సంఘాలు యువజన సంఘాలు గ్రామ పంచాయితీలు సమిష్టిగా కృషి చెయ్యాలి.లేనిపక్షంలో రాను...రాను ఉమ్మడి కుటుంబాలు కనుమరుగవటం ఖాయం...!!

# శరన్నవరాత్రి ఉత్సవాల్లో మూడో రోజు అన్నపూర్ణ దేవిగా వాసవి మాత

**గుంతకల్లు సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి):**శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గుంతకల్లు పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారు రోజుకో అలంకారంలో భక్తులకు దర్శనమిస్తోంది. మొదటి రోజు బాలా త్రిపుర సుందరీదేవి, రెండో రోజు మహా గౌరీదేవి అమ్మవారి అలంకారంలో కనిపించిన అమ్మవారు మూడో రోజైన సెప్టెంబర్ 24 బుధవారం అన్నపూర్ణాదేవిగా భక్తులను దర్శనమిచ్చింది. శరన్నవరాత్రి మూడో రోజైన ఆశ్వయుజ శుద్ధ తృతీయ రోజు అన్నపూర్ణ అలంకారం వేస్తారు. అన్నపూర్ణాదేవిని ఆహార దేవతగా పూజిస్తారు. ఈ అలంకారంలో ఉన్న అమ్మవారి దర్శనం దారిద్ర్యాన్ని దూరం చేస్తుందని భక్తులవిశ్వా సం.సకల జీవరాశికి ఆహారం ప్రసాదించే అన్నపూర్ణ ఆకలిదప్పులను దూరం చేస్తుంది. సాక్షాత్తు పరమేశ్వరుడికే భిక్షపెట్టిన అన్నపూర్ణను దర్శించుకుంటే ఐశ్వర్య సిద్ధి కలుగుతుందని నమ్మకం. జీవుల ఆకలి తీర్చడాన్ని మించినది ఇంకే లేదని చెప్పడమే ఈ అలంకారం వెనుకున్న పరమార్థం. ఈ రూపాన్ని అర్చిస్తే బుద్ధివికాసం, సమయస్ఫూర్తి, బుద్ధి కుశలత సొంతమవుతుంది. పురోహితులు భక్తులకు తెలిపారు. అనంతరం సాయంకాలం సంస్కృతి కార్యక్రమంలో భాగంగా శ్రీ నటరాజ నృత్యలయం గుంతకల్ వారిచే ప్రదర్శనలో ప్రముఖ నాట్యా చార్యుడు పి.నాగేశ్వరరావు బృందం నాటు ప్రదర్శన నిర్వహించారు.



# బాలిక చేతిలో పుస్తకాలు ఉండాలి. పెళ్లి బంధాలు కాదు:

డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ వేణుగోపాల్

**గుంతకల్లు సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి):** బాలికల చేతుల్లో పుస్తకాలు ఉండాలి కానీ పెళ్లి బంధాలు కాదని డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేటర్ ఆఫీసర్ వేణుగోపాల్ అన్నారు. బుధవారం గుంతకల్ పట్టణంలోనే పోర్టర్ లైన్ కాలనీ-01( 30వ వార్డు) లో బాల్యవివాహాలు, టీనేజ్ పై గ్నెన్సీ వాటి దుష్ప్రభావాలు పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ వేణుగోపాల్ మాట్లాడుతూ గుంతకల్ పట్టణం కొన్నిచోట్ల లో బాల్యవివాహాలు జరుగు తున్నాయన్నారు. చిన్న వయసులోనే అమ్మాయిలకు పెళ్లిళ్లు చేస్తున్నారన్నారు. దీని వలన చిన్న వయసులో గర్భధారణ జరిగితే, పుట్టబోయే శిశువులు అనారోగ్యంతో జన్మించే అవకాశాలు ఉంటాయన్నారు. అంతేకాక ప్ర సవ సమయంలో తల్లి ప్రాణాపాయం వంటి తీవ్రమైన సమస్యలు ఎదురవుతాయి అని తెలియజేశారు.బాల్యవివాహాలు చట్టరీత్యా నేరం. ఎవరు ప్రోత్సహించినా లేదా నిర్వహించినా వారికి శిక్షలు జరిమానాలు విధించే నిబంధనలు చట్టంలో ఉన్నాయన్నారు .అందువల్ల ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా అవగాహన పెంచుకొని, అమ్మాయిలకు 18 సంవత్సరాలు, అబ్బాయిలకు 21 సంవత్సరాలు నిండిన తరువాత మాత్రమే వివాహం జరిపిం చాలన్నారు. పిల్లలు తప్పక చదువు కోవాలన్నారు. వారి చేతిలో పుస్తకాలు ఉండాలి, పెళ్లి బంధాలు కాదు అని సూచించారు.ఈ కార్యక్రమ లో వార్డ్ హెల్త్ కార్యదర్శి శ్రీలత,అంగన్వాడీ టీచర్ చంద్రకళ,యం ఓ అసిస్టెంట్ రియాజ్ తదితరులు పాల్గొన్నారు.



## పెంచిన పనిగంటలు ఉప సంహారించుకోవాలి.

**పోడూరు, సెప్టెంబర్ 24,ప్రజాజ్యోతి న్యూస్(రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** పెంచిన పనిగంటలు ఉపాసంహారించు కోవాలని సి ఐ టి యు జిల్లా కౌన్సిల్ పిల్లిప్రసాద్ కేంద్ర ప్రభుత్వం ని డిమాండ్ చేశారు.సి ఐ టి యు ఆధ్వర్యంలో పోడూరు హెచ్ పి గ్యాస్ కంపిణీవద్ద ధర్నానిర్వహించారు ఇసందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ పూర్వం కార్మికులకు దినాసమయాన్ని. మూడు భాగాలుగా విభజించారన్నారు అసమయాన్ని కేంద్రం ప్రభుత్వం రెండు గామార్చి పని భారం పెంచు తుందని తేలిపారూ అందు వల్ల కార్మికులకు శ్రమశెక్తి కోల్పోయే ప్రమాదం ఉందన్నారు వేంటనే పెంచిన సమయాన్ని తగ్గించాలని కోరారు ఈ కార్యాక్రమంలోసి ఐ టి యుమండల నాయకులు బురాబత్తుల వెంకటరావు గ్యాస్ కార్మిక సంగం అధ్యక్షులు సాపే విష్ణును కార్యదర్శి జి దోసపండు పెద్దిరాజు శేషయ్య పిల్లి నాగరాజు గెద్దాడ రాజేష్ గార్లయ్య సతీష్ బురాబత్తుల రాజు తదితరులు పాల్గని మాట్లాడారు.



## మహిళల ఆరోగ్యం కొరకే స్వస్థ నారి స్వశక్త్ పరివార్ అభియా న్ క్యాంపులు



**సెప్టెంబర్, సెప్టెంబర్24, ప్రజాజ్యోతి న్యూస్** తాళ్లపూడి మండలం అన్న దే వరపేట పేట సచివాలయం 1 పరిధి లో గల ఆయుష్మాన్ ఆ రోగ్యమందిర్ నందు స్వస్థ నా రీస్వశక్త్ పరివార్ కార్యక్ర మం లో భాగం గా మెడికల్ క్యాంపు ను వైద్యాధికారిణి పి. స్వర్ణల త పర్యవేక్షణ లో నిర్వ హించా రు. ఈ సందర్భంగా ఆమె మా ట్లాడుతూ గర్భిణీ స్త్రీలకు ప్రత్యే క వైద్యసేవలు, అలాగే చిన్న వ్యాధులతో బాధ పడుతున్న రోగులకు చికిత్సలు అందించి కొన్ని సూచనలు చేసి మందు లు పంపిణీ చేయడం జరిగింద న్నారు. ఈకార్యక్రమం లో అన్నదేవరపేట సొసైటీ డైరెక్టర్, జనసే న గ్రామ అధ్యక్షులు చెవ్వూరి. బంగారాజు , సొసైటీ డైరెక్టర్ బి జెపి గ్రామ అధ్యక్షులు వెలుగు బంటి బాలకృష్ణ , ఏఎంసీ డైరెక్ట ర్ టీడీపీ నాయకులు కవల.రా మాంజినే యులు , జనసేన యువనాయకుడు చెవ్వూరి. రాము, మానవతా తాళ్లపూడి మండలం అధ్యక్షులు వెలుగు బంటి. శ్రీనివాస్ , సీసాల. నాగ రాజు, ఎంఎల్ హెచ్ పిలు , ఏఎ న్ఎంలు, ఆశావర్కర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు


## స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఇంచార్జ్ ఇర్ఫాన్ బాషా



**వైయస్సార్ కడప జిల్లా సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్మార్ట్ రేషన్ కార్డులను విడుదల చేయగా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఎస్ ఇర్ఫాన్ భాష బుధవారం ఉదయం ప్రొద్దుటూరు స్థానిక శ్రీనివాస నగర్ నందు ప్రజలకు స్మార్ట్ రేషన్ కార్డులను స్వయంగా వినియోగదారుల ఇంటి వద్దకు వెళ్లి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్మార్ట్ రేషన్ కార్డులను ప్రభుత్వం విడుదల చేసిందని, రేషన్ షాపుల వద్ద ప్రజలు పడిగాపులు కాసే పరిస్థితి ప్రస్తుతం ఏర్పడిందని అయితే దీనిని అధిగమించడానికి అలాగే పారదర్శకంగా వ్యవహరించటానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రంలోని 1.46 కోట్ల కుటుంబాలకు స్మార్ట్ రేషన్ కార్డులను అందిస్తోంది, వీటిలో క్యూఆర్ కోడ్ ఉంటుందనీ, ఇది రేషన్ పంపిణీలో పారదర్శకతను పెంచుతుందన్నారు. ఈ కార్డులను పొందడానికి లబ్ధిదారులు కేవైసీ ప్రక్రియను పూర్తి చేయాలని, లబ్ధిదారులు రేషన్ కార్డు స్థితిని, డౌన్‌లోడ్ లను పౌర సరఫరాల శాఖ అధికారిక పోర్టల్‌లో తనిఖీ చేసుకోవచ్చు లేదా డిజిలాకర్‌లోని వారి పత్రాల విభాగం నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చన్నారు. రేషన్ పంపిణీలో పారదర్శకత, సరుకుల సరఫరాను మెరుగుపరచడం ఈ స్మార్ట్ రేషన్ కార్డుల లక్ష్యం అన్నారు. కేవలం రాష్ట్రానికి చెందిన నివాసితులకు మాత్రమే ఈ కార్డుల ద్వారా ప్రయోజనాలు అంతనున్నాయని పారదర్శకతకు స్మార్ట్ డిజిటల్ రేషన్ కార్డులు దోహదపడతాయని ఆయన ఆశాభవం వ్యక్తం చేశారు. కార్డుల పనితీరును, వినియోగాన్ని, వినియోగదారులకు వివరించారు. పంపిణీ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. శ్రీనివాస్ నగర్ ప్రజలు ఇంచార్జ్ ఇర్ఫాన్ బాషా కు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రభుత్వ భూములను కబ్జా చేస్తున్నా వారి పై చర్యలు తీసుకోవాలని గాలివీడు తహసిల్దార్ గారికి వినతిపత్రం

సిపిఐ( ఎం ఎల్ )లిబరేషన్ పార్టీఅన్నమయ్య జిల్లా కార్యదర్శి మావులూరి విశ్వనాథ్



**గాలివీడు సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** మండల పరిధిలోని ప్రభుత్వ భూములను రెవెన్యూ అధికారులు కాపాడాలని బుధవారం గాలివీడు మండల డిప్యూటీ తహసిల్దార్ గారికి వినతి పత్రం సమర్పించిన సిపిఐఎంఎల్) లిబరేషన్ జిల్లా కార్యదర్శి మా(వులూరి విశ్వనాథ్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని కొంతమంది ప్రభుత్వ భూములను కబ్జా చేసిన వారిపై చట్టపరమైన చర్యలుతీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు గాలివీడు టౌన్ పరిధిలో సర్వేనెంబర్ 475 లో షేక్ నసీబ్ జాన్ పేరుమీద డీకేటి పట్టా అక్షరాల 71 సెంటు ఉందన్నారు అయితే ఆమే వెలిగల్లు డ్యామ్ ఆనుకోని ఉన్న దాదాపు 80 సెంట్లు ప్రభుత్వ భూమిని కబ్జా చేసిందన్నారు దీని అంతటికి కారుకులైన షేక్ నసీబ్ జాన్ ను వెనకనుంచి నడిపించి భూ కబ్జాదారులకు అండగా ఉంటున్న పోరెడ్డి రమణారెడ్డి అనే వ్యక్తి పై క్రిమినల్ కేసులు తీసుకోవాలన్నారు అంతే కాకుండా 477లో పట్టా భూమి అయినా ఇతరులది 67 సెంట్లు. కూడ ఆమే కబ్జా చేసిందన్నారు అధికారులు ప్రభుత్వ భూమిని స్వాధీన పరుచుకొని గాలివీడు టౌన్ పరిధిలో ఇల్లు లేని నిరుపేదలందరికీ మూడు సెంట్ల చొప్పన ఇంటి స్థలాలు మంజూరు చేయాలని ఆయన కోరారు లేనిపక్షంలో సిపిఐ(ఎంఎల్) లిబరేషన్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేస్తామని ఆయన హెచ్చరించారు స్థానిక ఎమ్మార్వో ను కలిసిన వారిలో సిపిఐ(ఎంఎల్) లిబరేషన్ జిల్లా కమిటీ సభ్యులు ఎం రఘునాథ నాయుడు పాల్గొన్నారు.

## విద్యార్థులు దేశపురోభివృద్ధిలో భాగస్వామ్యులు కావాలి

– భాగస్వామ్యులు కావాలని ఎన్.ఎస్.ఎస్ కో ఆర్డినేటర్ , జువాలజీ అధ్యాపకులు డి రవి




**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్ :** విద్యార్థులు దేశపు రోభివృద్ధిలోనూ ,ఉద్యమాలలోనూ భాగస్వామ్యులు కావాలని ఎన్.ఎస్.ఎస్ కో ఆర్డినేటర్ , జువాలజీ అధ్యాపకులు డి రవి అన్నారు. పొందూరు మండల కేంద్రంలో స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్.ఎస్.ఎస్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డి. రవి మాట్లాడుతూ ఎన్.ఎస్.ఎస్ డే చారిత్రక నేపథ్యం, ఉపయోగాలు, వాలంటీర్లు చేసే కార్యక్రమాలు గురించి విధి విధానాలు వివరించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ సి.హెచ్ మధుసూదన రావు మాట్లాడుతూ ఎన్.ఎస్.ఎస్ మోటో గురించి నాట్ మీ బట్ యూ గురించి తెలియజేశారు. సమాజంలో మన అవసరం ఎప్పుడైనా ,ఎక్కడైనా ఉంటుందని ఎన్.ఎస్.ఎస్ బ్యాడ్జ్ గుర్తుచేస్తుందన్నారు. విద్యాభాసంతో పాటు భావి భారతాన్ని నిర్ణయించవలసిన యువతీ యువకులు దేశ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐ.క్యూ.సి కో ఆర్డినేటర్ సూర్యారావు, వైస్ ప్రిన్సిపాల్ వాసుదేవ రావు,శ్రీదేవి ,భోధన బోధనేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు

# శ్రీశ్రీ లక్ష్మీనారాయణ స్వామి రాతి దేవాలయంలో ధనలక్ష్మి పూజ



**గుంతకల్లు సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి):** శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శ్రీ శ్రీ లక్ష్మీనారాయణ స్వామి రాతి దేవాలయం కసాపురం గ్రామంలో రెండో రోజైన ధనలక్ష్మి పూజలో భాగంగా ఉదయం అమ్మవారికి అభిషే కం అలంకరణ శ్రీ సూక్త ధనలక్ష్మి హెూమం నిర్వహించారు.రెండో రోజు పూజలో పాల్గొన్న ఉభయ దారులు పూర్వాన్స్,బండి నారాయణస్వామి ఉమాదేవి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం తీర్థ ప్రసాద వితరణ చేశారు.రాకేష్ స్వామి మాట్లాడుతూ అష్టలక్ష్మి పూజలో భాగంగా రెండో రోజు ధనం మూలం ఇదం జగత్ ఈ జగత్తు ధనంతో నడుస్తున్నదని అర్థం కోరికలు తీర్చుకోవడానికి ధనం అవసరం మోక్షం కావాలంటే ధర్మం చేసి ఉండాలి అంటే పుణ్యం చేసి ఉండాలి ఈరోజు విశేషంగా ధనలక్ష్మి అమ్మవారి అలంకరణ ధనలక్ష్మి అమ్మవారి ఆశీస్సులు భక్తాదులందరి పైన, పాల్గొన్న ఉభయదారులందరి పైన ఉండాలని ధనలక్ష్మి అమ్మవారి ని కోరుకున్నారు.ధర్మకర్త తలారితేజ మాట్లాడుతూ ఈరోజు శ్రీ లక్ష్మీనారాయణ స్వామి దేవస్థానం కి విచ్చేసిన బ్రహ్మకుమారి ఈశ్వరి విశ్వ విద్యాలయం నుంచి వచ్చిన పావని ధనలక్ష్మి అమ్మవారికి వెండి పుష్పం అందించారు. ఆమెకు ప్రత్యేకంగా కృతజ్ఞత లు తెలిపారు.ఈ హెూమంలో పాల్గొనడం వల్ల ధన ధాన్యాని కి పాడిపంటలకు ఎటువంటి లోటు ఉండదని భక్తులకు తెలిపారు.ప్రతి ఒక్కరు శ్రీ లక్ష్మీనారాయణ స్వామి దేవస్థానం నందు జరిగే అష్టలక్ష్మి శ్రీ సూక్త హెూమం లో పాల్గొని శ్రీ లక్ష్మీనారాయణ స్వామిఅమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఓంశాంతి ప్రసాద్, పావన,శివరత్న,మురళి, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు జీవితంలో భాగం కావాలి




**గుంతకల్లు సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి):**ప్రతి మనిషి జీవితంలో క్రీడలు దైనందిక జీవితంలో భాగం కావాలని ఆ నలుగురు సేవా సమితి వ్యవస్థాపకులు వి.మంజుల వెంకటేష్, ఎస్ కె పి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.లక్ష్మయ్య, రాష్ట్రపతి అవార్డు గ్రహీత జయ మారుతి అన్నారు. బుధవారం స్థానిక ఎస్.కే.పి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో భారత ప్రభుత్వం యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ మైభారత్ ఆధ్వర్యంలో ప్రగతి పథం యూత్ అసోసియేషన్ సమన్వయంతో క్లస్టర్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ విజయవంతంగా నిర్వహించబడింది.ఈ మహెూత్సవానికి ముఖ్య అతిథులుగా ఆ నలుగురు సేవా సమితి వ్యవస్థాపకులు వి.మంజుల వెంకటేష్, ఎస్ కే పి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.లక్ష్మయ్య,రాష్ట్రపతి అవార్డు గ్రహీత జయ మారుతి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ నారాయణ మరియు పలువురు అధ్యాపకులు పాల్గొని మాట్లాడుతూ విద్యతో పాటు క్రీడలు ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలి,క్రీడలు శరీరానికి బలాన్ని, మనసుకు ధైర్యాన్ని ఇస్తాయి.ఓటమి మనోధైర్యా న్ని పెంచుతుంది.విజయం కృషిని సార్థకం చేస్తుంది. నిజమైన విజేత అంటే గెలిచే వాడు మాత్రమే కాదు, స్ఫూర్తినిచ్చేవాడు కూడా" అని అతిథులు ప్రేరణాత్మకంగా సందేశం ఇచ్చారు.ఈ సందర్భంగా క్రీడల్లో ప్రతిభ కనబరిచిన యువతకు మెడల్స్, ప్రశంసాపత్రాలు, ట్రోఫీలు అందజేసి ఘనంగా సత్కరించారు.ఈ స్పోర్ట్స్ మీట్ విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తి, క్రమశిక్షణ, ఐకమత్యం, పట్టుదల వంటి విలువలను నింపుతూ,భవిష్యత్తు విజయాలకు మార్గం చూపిస్తుందన్నారు.

# ఏపీఎస్పీసీఎల్ కు భూమి కేటాయింపుపై ప్రతిపాదనలు వెంటనే పంపండి

జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్




**రాయచోటి, సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** ఆంధ్రప్రదేశ్ సోలార్ పవర్ కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్ వారికి లీజ్ ప్రాతిపదికన భూముల కేటాయింపుకు సంబంధించిన ప్రతిపాదనలను ఆలస్యం చేయకుండా వెంటనే పంపించాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అధికారులకు సూచించారు.బుధవారం విజయవాడలోని సీసీఎల్ఏ కార్యాలయం నుంచి సీసీఎల్ఏ జయలక్ష్మి ఆధ్వర్యంలో సంబంధిత జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో భూ కేటాయింపుపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాయచోటి జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ తో జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ కలెక్టరేట్ ల్యాండ్ సెక్షన్ సూపరింటెండెంట్ శ్రావణి తదితర అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ సోలార్ పవర్ కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్ వారికి గాలివీడు సోలార్ పవర్ ప్రాజెక్ట్ నిర్మాణం కోసం గతంలో భూమి కేటాయింపు ప్రతిపాదనను సమర్పించారు.ఈ గాలివీడు సోలార్ పవర్ ప్రాజెక్ట్ సంబంధించిన తూము గుంట, వెలిగల్లు కు సంబంధించిన లీజ్ ప్రక్రియ పనులను ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం తయారుచేసి ఫైళ్లను వేగవంతం చేయాలని, శనివారం లోపు నివేదికలను పంపే విధంగా చూడాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, ల్యాండ్ సెక్షన్ సూపరింటెండెంట్ శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

## దొంగ ఓట్లు తొలగించడంలో ఈసీ నిర్లక్ష్య వైఖరి వీడాలి

కాంగ్రెస్ పార్టీ కడప జిల్లా అధ్యక్షురాలు ఎన్.డి.విజయ జ్యోతి



**బద్వేల్ సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి న్యూస్)** దొంగ ఓట్లు తొలగించడంలో ఈసీ నిర్లక్ష్య వైఖరి విడాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఎన్ డి విజయ జ్యోతి హెచ్చరించారు ఈరోజు బద్వేల్ నియోజకవర్గం లోని కాసినాయన మండలం నరసాపురం గ్రామంలో నీ ఓటర్ల జాబితా అవకతవకలపై కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్త నిరసనలో భాగంగా ఈరోజు బద్వేల్ నియోజకవర్గం కాశి నాయన మండల అధ్యక్షుడు పుల్లూరు పెద్ద ఖాజావలి ఆధ్వర్యంలో సంతకాల సేకరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఎన్.డి.విజయ జ్యోతి మాట్లాడుతూ ఎలక్షన్ కమిషన్ ఓటర్ల జాబితా విషయంలో అనేక అవకతవకలు సృష్టించి ఒకే ఇంట్లో అనేక ఓట్లు సృష్టించి అదే విధంగా మరణించిన వారికి కూడా ఓట్లు సృష్టించి రకరకాలుగా ఓటర్ల నమోదు ప్రక్రియలో అవకతవకలు చేసి, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుందని దీనిపైన కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా ఉద్యమం చేపట్టిందని ఆమె అన్నారు కార్యక్రమం చేస్తూ ఉండగా నరసాపురం గ్రామంలోని ప్రజలు ఓబులాపురం నుండి వరికుంట్ల వరకు రోడ్డు దీనమైన స్థితిలో ఉన్నది దీనిపైన కలెక్టర్ గారితో మాట్లాడి మాకు న్యాయం చేయమని కాంగ్రెస్ పార్టీ కడప జిల్లా అధ్యక్షురాలు ఎన్.డి విజయ జ్యోతి గారిని అడగగా అందుకు ఆమె స్పందించి వెంటనే కలెక్టర్ గారికి దృష్టికి తీసుకువెళ్లి న్యాయం చేసేంతవరకు పోరాడుతానని హామీ ఇచ్చారు అంతేకాకుండా ఈ కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వై.యస్.షర్మిల రెడ్డి ఆదేశాల మేరకు, ఈరోజు నరసాపురంలో సంతకాల సేకరణ కార్యక్రమం జరుగుతుందని ఆమె అన్నారు అంతేకాకుండా జిల్లావ్యాప్తంగా లక్ష సంతకాల సేకరణ చేసి ఓట్ చోరీకి వ్యతిరేకంగా ఎన్నికల కమిషన్ కి నివేదిక సమర్పించే దానికోసం ప్రతి ఓటరు ఈ కార్యక్రమంలో భాగమై ఓట్ చోరీకి వ్యతిరేకంగా సంతకం చేసి, ఈ కార్యక్రమానికి మద్దతు తెలపాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పీసీసీ సభ్యులు మరియు పోరుమామిళ్ల మండల పార్టీ అధ్యక్షుడు డాక్టర్ అన్వర్, బద్వేల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు పుల్లూరు భాష, కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ రైతు సంఘం అధ్యక్షుడు చిన్న రామిరెడ్డి, కలసపాడు మండల అధ్యక్షుడు వెంకటేశ్వర్ రెడ్డి , కాశినాయన మండలం నాయకులు సయ్యద్ రఫీ, ఉప్పలూరు వెంకట రమణారెడ్డి, పాపిరెడ్డిపల్లె నారాయణరెడ్డి, మూలపల్లె భాష, ముజాహిద్ , నాయబ్ రసూల్, జయరాజు, పుల్లయ్య, రాయప్ప, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న మక్కా సాయిబాబు నాయుడు



**జి సిగడాం, ప్రజా జ్యోతి న్యూస్:** జి సిగడం మండలం పెంట గ్రామం లో దుర్గా దేవి శరన్నవరాత్రులు పురస్కరించుకొని కమిటీ వారి ఆహ్వానం మేరకు దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో తూర్పు కాపు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మక్కా సాయిబాబు నాయుడు కుటుంబ సభ్యులతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి పురోహితుల వేద మంత్రోర్చనలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూ. సత్యనారాయణ ,కె సత్యనారాయణ,లంఖవలస ప్రసాద్ ,ఎం దుర్గారావు , జుట్టాడ. రమణ ,పొందూరు. లక్ష్మణ రావు ,పి మురళి కృష్ణ , పి పారయ్య ,బి సూర్యనారాయణ , పి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం చేయండి ప్రాణదాతలు అవ్వండి:




**గుంతకల్లు సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి):** రక్తదానం చేయండి ప్రాణదాతలు అవ్వాలని గుంతకల్లు ప్రభుత్వ బ్లడ్ బ్యాంక్ ఇన్చార్జి డాక్టర్ ప్రజ్ఞ తెలిపారు. జాతీయ రక్తదాతల దినోత్సవం పురస్కరించుకొని బుధవారం భారత రాజ్యాంగ అవగాహన వేదిక ఆధ్వర్యంలో ప్రభుత్వ బ్లడ్ బ్యాంక్ లో రక్తదాన కార్యక్రమం నిర్వహిం చడం జరిగింది.భారత రాజ్యాంగ అవగాహన వేదిక ప్రతినిధి ఏ చంద్రశేఖర్ ఈ కార్యక్రమానికి అధ్యక్ష వహించగా బ్లడ్ బ్యాంక్ ఇన్చార్జి డాక్టర్ ప్రజ్ఞ ఆధ్వ ర్యంలో విద్యార్థి యువకులైన 20 మంది రక్తదానం చేయడం జరిగింది.అనంతరం రక్తదాత లకు ప్రశంస పత్రాలను అందజే యడం జరిగింది.ఈ కార్యక్రమ ము గురించి వక్తులు మాట్లాడు తూ రక్తదానం సామాజిక బాధ్యత అని ఒకరి రక్తదానం తో ముగ్గురు ప్రాణాలు కాపాడవచ్చు అని రక్తదానంపై అపోహలు వీడండిలని తర చు రక్తదానం వల్ల దాతల ఆరోగ్యం మెరుగుపడి చురు కుగా తయారవుతారని అందు వల్ల రక్తదానం కొరత లేకుండా యువత పెద్ద ఎత్తున తరలిరా వాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో భారత రాజ్యాంగ అవగాహన వేదిక ప్రతినిధులు జింకల వేణుగోపాల్,న్యాక్ ఇనిస్టిట్యూట్ ఇంచార్జ్ సుధాకర్,ల్యాబ్ టెక్నీషియన్లు సత్య,ఉమా మరియు రక్తదా తలు తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఈ నెల 28 న జిల్లా స్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీలు

**– యంగ్ స్టార్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో జిల్లా 39 వ పురుషుల , 24వ మహిళల పోటీలు**

**– ప్రతీ ఒక్క వెయిట్ లిఫ్టర్ ఈ పోటీలను సద్వినియోగం చేసుకోవాలి**

**– యంగ్ స్టార్ యూత్ క్లబ్ అధ్యక్ష ,కార్యదర్శులు గుడ్ల చంద్రశేఖర్ రావు, మన్యాన వెంకటరావు**



**పొందూరు ,ప్రజాజ్యోతి న్యూస్ :**పొందూరు మండల కేంద్రంలో గల యంగ్ స్టార్ యూత్ క్లబ్ స్వర్ణోత్సవ వేడుకల్లో భాగంగా యంగ్ స్టార్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఈ నెల 28వ తేదీన జిల్లా స్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీలు నిర్వహించడం జరుగుతుందని యంగ్ స్టార్ యూత్ క్లబ్ అధ్యక్ష , కార్యదర్శులు గుడ్ల చంద్రశేఖర్ రావు, మన్యాన వెంకటరావు ,వెయిట్ లిఫ్టింగ్ కార్యదర్శులు ధర్మవరపు పోలినాయుడు , మల్లిక రవణ మూర్తి (బుజ్జి) తెలిపారు. శ్రీకాకుళం జిల్లా 39 వ పురుషుల ,24 వ మహిళల పోటీలు 28 వ తేదీ ఆదివారం నాడు ఉదయం 9 గంటలకు స్థానిక నెహ్రూ పార్క్ ఆవరణంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. సీనియర్స్ ,జూనియర్స్ , సబ్ జూనియర్స్ విభాగాల్లో పోటీలు నిర్వహిస్తున్నామని ,జిల్లాకు చెందిన ప్రతీ ఒక్క వెయిట్ లిఫ్టర్ ఈ పోటీలలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే రాష్ట్ర పి. యు.సి చైర్మెన్ కూన రవికుమార్, కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు , రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు , జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ముఖ్య అతిథులుగా పాల్గొనున్నారని పేర్కొన్నారు. పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేయడం జరుగుతుందన్నారు.

## అత్తిరాల దేవస్థానం నూతన కమిటీ సభ్యులు ప్రమాణస్వీకారం





**రాజంపేట సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** రాజంపేట నియోజకవర్గ పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీ శ్రీ శ్రీ కామాక్షి త్రేతేశ్వర స్వామి ఆలయ కమిటీ నేడు బుధవారం అత్తిరాల దేవస్థానం నందు చైర్మన్ గా పూల నాగమణి, ఎక్స్ అఫీషియల్ సభ్యులుగా పద్మనాభ శాస్త్రి, ఆలయ ధర్మకర్తల మండల సభ్యులు రమాదేవి, వెంకటేశ్వర్ల నాయుడు, భారతి, కడప నరసింహులు, ముమ్మిడి చిన్నయ్య, వేణు మాధవ్ వర్మ, కే రమేష్, వారి చేత ఆలయ ఇన్స్పెక్టర్ జనార్దన్ గారు ప్రమాణ స్వీకారం చేయించడం జరిగినది. అనంతరం చైర్మన్ ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ దేవాలయ అభివృద్ధికి కూటమి ప్రభుత్వంలో మన రాజంపేట టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు గారి ఆధ్వర్యంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుంది. అంతేకాకుండా ఆలయానికి వచ్చే భక్తులకు సౌకర్యాలు కల్పిస్తామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పలువురు టిడిపి ముఖ్య నాయకులు పూజారులు, భక్తులు పాల్గొన్నారు.

# 9 మంది తమిళనాడు ఎర్రచందనం స్మగ్లర్లు అరెస్ట్






**రూ.34.40 లక్షల విలువైన 12 ఎర్రచందనం దుంగలు స్వాధీనం**
**వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్**

**అన్నమయ్య జిల్లా సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** అన్నమయ్య జిల్లా టి. సుండుపల్లె మండలం మాచిరెడ్డిపల్లి అటవీ ప్రాంతంలో అక్రమంగా ఎర్రచందనం తరలిస్తున్నారని సమాచారం అందింది.జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి, ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు, రాయచోటి రూరల్ సీఐ వరప్రసాద్, సీఐ మధు, కలికిరి సీఐ అనిల్, టి. సుండుపల్లె పోలీసులుప్రత్యేక బృందాలుగా ఏర్పడి తొగురుపల్లి క్రాస్ వద్ద ఎర్రచందనం దొంగల కోసం కాపు కాశారు. ఈరోజు ఉదయం 5:30 గంటల సమయంలో మాచిరెడ్డి గారి పల్లె వైపు నుండి ఒక కారు రాగా, దొంగలు మామిడి తోట నుండి ఎర్రచందనం దుంగలను కారులో లోడ్ చేయడానికి ప్రయత్నించారు. కాపు కాసిన పోలీసులు వారిని అడ్డుకోవడానికి ముందుకు వెళ్ళగా,కొంతమంది కారులో ఎక్కి పోలీసులను ఢీకొట్టే ప్రయత్నం చేసి తప్పించుకున్నారు. 9 మందిని పోలీసులు వెంటాడి పట్టుకొని అరెస్ట్ చేశారు. మొత్తం 12 ఎర్రచందనం దుంగలు (344 కిలోలు) రూ.34,40,000/- విలువ గలవి స్వాధీనం చేసుకున్నారు. అరెస్టయిన తమిళ ముద్దాయిలు.. 1??బాకియరాజ్ అన్నామలై నాచమలై గ్రామం, తిరువన్నామలై జిల్లా 2??రజిత్ కుమార్ గోవిందన్ కుంబలమరత్తూర్, తిరువన్నామలై జిల్లా 3??సామినాధన్ జి వోడమంగళం, తిరువన్నామలై జిల్లా 4??సురేష్ కుమార్ శివ కుమార్ పదురి గ్రామం, తిరువన్నామలై జిల్లా 5??దురైసామి ఆర్ కురనూర్ గ్రామం, వేలూరు జిల్లా 6??రాజా మణి కనిసాయిపుతూర్ గ్రామం, వేలూరు జిల్లా 7??పరశాంత్ చంద్రన్ నెక్కిని గ్రామం, వేలూరు జిల్లా 8??రాజా విజయ కుమార్ నెక్కిని గ్రామం, వేలూరు జిల్లా 9??తిరుమలై చిన్నయాన్ (26 ఏళ్లు) ఉరగౌండనూర్ గ్రామం, తిరువన్నామలై జిల్లా ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ గారు మాట్లాడుతూ అరెస్టయిన ముద్దాయిలు ఇచ్చిన సమాచారంతో ఇంకా కొంతమంది స్మగ్లర్లు పారిపోయినట్లు తెలిసింది. వారిని త్వరలోనే అరెస్ట్ చేస్తామని ఎస్పీ గారు స్పష్టం చేశారు.ఎర్రచందనం వంటి విలువైన వనరులను అక్రమంగా రవాణా చేయడం, దోపిడి చేయడం కఠిన నేరం. మేము ఈ రకమైన చట్టవిరుద్ధ కార్యకలాపాలపై పట్టుదలతో చర్యలు తీసుకుంటున్నాం. ఏవరైనా వ్యక్తులు ఎర్రచందనం లేదా ఇతర అటవీ వస్తువులను అక్రమంగా తరలిస్తే, కఠిన చట్టం వర్తింప బడుతుంది, కేసులు నమోదు చేసి, కఠిన చర్యలు తీసుకుంటాం.ప్రజల సహకారం చాలా ముఖ్యం ఈ రకమైన స్మగ్లింగ్ కార్యకలాపాలను చూసినట్లయితే పోలీసులకు వెంటనే సమాచారం ఇవ్వాలి.మన వనరులను రక్షించడం, నేరాలకు అవకాశాలు ఇవ్వకుండా చేయడం మనం కలసి చేసే బాధ్యత. ప్రజల భద్రత, ప్రకృతి వనరుల రక్షణకు పోలీసులు నిరంతరం కృషి చేస్తున్నారు. కాబట్టి ఎర్రచందనం అక్రమ రవాణా జరుగుతుంటే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలకు ఎస్పీ గారు విజ్ఞప్తి చేశారు.ప్రశంసలుతమిళ స్మగ్లర్లను పట్టుకోవడంలో కీలక పాత్ర పోషించిన పోలీసు అధికారులు, సిబ్బంది, బృందాన్ని ఎస్పీ గారు అభినందించారు.

# మహిళలు ఆరోగ్యంగా ఉండాలి

**బద్వేల్ సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి న్యూస్)** మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం, దేశం బాగుంటుందని తొట్టిగారి పల్లె వైద్యాధికారి రాజేష్ కుమార్ అన్నారు మండలంలోని తిప్పనపల్లె విలేజ్ హెల్త్ క్లినిక్ లో బుధవారం స్వస్థనారి స్వశక్తి పరివార్ అభియాన్ వైద్య శిబిరాన్ని టిడిపి నాయకులు తిరుపతిరెడ్డి, వైద్య అధికారి రాజేష్ కుమార్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ, ఈ వైద్య శిబిరంలో అన్ని వ్యాధులకు చికిత్స చేయడం జరుగుతుందన్నారు. ఆహార అలవాట్లు ,పరిసరాలను శుభ్రం చేసుకోవడం వల్ల ఆరోగ్యంగా ఉంటామన్నారు. క్యాన్సర్కు భయపడవలసిన అవసరం లేదన్నారు. ప్రాథమిక దశలోనే చికిత్స చేయించుకుంటే ఆరోగ్యం మెరుగవుతుందన్నారు. ప్రతి ప్రభుత్వ ఆసుపత్రులలో ఉచితంగా కాన్పులు చేయడం జరుగుతుందన్నారు. ప్రైవేట్ ఆస్పత్రులకు పోయి వేల రూపాయలు పోగొట్టుకోవద్దన్నారు. సబ్ యూనిట్ అధికారి టి. నరసింహా రెడ్డి మాట్లాడుతు బద్వేల్ మండలంలో జ్వరాలు పూర్తిగా కంట్రోల్లో ఉన్నాయన్నారు. ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రైడే కాకుండా ప్రతిరోజు ఆశాలు సిబ్బంది చేత లార్వా, ఫీవర్ సర్వేలు చేయిస్తునమనారు. మురికి కుంటల వద్ద ఆయిల్ బాల్స్, బ్లీచింగ్, అప్లేట్ను చల్లిస్తున్నామన్నారు. అనుమానం ఉన్నచోట్ల రక్తపరీక్షలు (బీఎస్) తీస్తున్నామన్నారు. ఇంటింటి సర్వేలు జరపడమే కాకుండా పల్లెల్లో ప్రజలకు దోమల పట్ల అవగాహన నిర్వహిస్తూ వారిని చైతన్యం పరుస్తున్నామన్నారు.



ఈ కార్యక్రమంలో డి పి ఎమ్ హెూ శంభో ప్రసాద్, సి హెచ్ వో చంద్రావతి ,సూపర్వైజర్ వెంకటమ్మ, వైద్య సిబ్బంది వీరి జనార్దన్ రావు ,సిహెచ్ఓలు ప్రభావతి ,శుభలేఖ, శిరీష, ఏఎన్ఎం మల్లీశ్వరి ఆశాలు పాల్గొన్నారు.

# బొడ్డేపల్లి ఇసుక ర్యాంప్ పై అధికారుల దాడులు

**- అక్రమ ఇసుక తరలిస్తున్న 10 ట్రాక్టర్లు ,4 జేసీబీలు , 3 టిప్పర్లు స్వాధీనం**
**- పొందూరు పోలీస్ స్టేషన్ కు తరలింపు**
**- నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకుంటాం : డీఎస్పీ వివేకానంద**





**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్:** పొందూరు మండలం బొడ్డేపల్లి ర్యాంపు లో అక్రమ ఇసుక త్రవ్వకాలు జరుగుతున్నాయని సమాచారం రావడంతో పోలీసులు ,మైనింగ్ ,రెవెన్యూ అధికారులు బుధవారం నాడు ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ దాడులలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న 10 ట్రాక్టర్లు , 4 జేసీబీలు, 3 టిప్పర్లను స్వాధీనం చేసుకోవడం జరిగిందని డీఎస్పీ వివేకానంద తెలిపారు. వీటితో పాటు కింతలి , తోలాపి గ్రామాల్లో ఉన్న ఇసుక దిబ్బలను పరిశీలించి స్వాధీనం చేసుకున్నారు. అక్రమ ఇసుక రవాణాకు పాల్పడుతున్నా నిర్వాహకులపై కఠిన చర్యలు తప్పవని వివేకానంద హెచ్చరించారు. పట్టుకున్న వాహనాలను స్థానిక పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ దాడులలో జేసీ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ , విజులెన్స్ మైన్స్ డి డి మోహన్ రావు, ఆర్డీఓ సాయి ప్రత్యూష, విజయలక్ష్మీ ,తహసీల్దార్ వెంకటేష్ రామానుజుల,ఆమదాలవలస ఎస్. ఐ బాలరాజు , తదితరులు పాల్గొన్నారు.

## "స్వస్త్ నారి సశక్త్ పరివార్" ఆరోగ్య శిబిరంలో పాల్గొన్న ముప్పిడి నాగేశ్వరరెడ్డి

**జి.కొండూరు:(సెప్టెంబర్ 24,ప్రజా జ్యోతి రిపోర్టర్ బి.నాగేశ్వరరావు):**ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజవర్గం రెడ్డిగూడెం మండలంలో రెడ్డిగూడెం...2 లో మహిళల ఆరోగ్యాన్ని కాపాడటానికి ప్రత్యేకంగా "స్వస్త్ నారి స శక్త్ పరివార్" ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ నాయకులు ముప్పిడి నాగేశ్వరరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....ఆరోగ్యంగా ఉన్న మహిళ కుటుంబానికి బలం అవుతుందనీ,కుటుంబం సుఖసంతోషాలతో ఉండాలంటే మహిళలు ఆరోగ్యంగా ఉండాలన్నారు. అలాగే ప్రతి కుటుంబం సరైన ఆహారం తినడం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, మరియు అవసరమైతే వైద్య పరీక్షలు చేయించుకోవడం అలవాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు.పౌష్టికాహారాన్ని పెంచే పంటలు పండిస్తే కుటుంబానికి ఆరోగ్యం, రైతుకి ఆదాయం వస్తుందని చెప్పారు."ఆరోగ్యం కోసమే సంపద సంపద కోసమే కాదు ఆరోగ్యం" అని గుర్తుచేస్తూ, ఆరోగ్యంపై అందరూ శ్రద్ధ వహించాలని కోరారు.ఈ



శిబిరానికి పెద్ద సంఖ్యలో మహిళలు, గ్రామస్థులు, వైద్యులు, స్థానిక నాయకులు హాజరయ్యారు.

## దుర్గమ్మా ప్రజలందరినీ చల్లంగా చూడవమ్మా

**రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి సుగవాసి ప్రసాద్ బాబు**



**రాయచోటి సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** రాయచోటి పట్టణం మాసాపేట శ్రీ లక్ష్మి ప్రసన్న వెంకటేశ్వర స్వామి గుడి దగ్గర దసరా ఉత్సవాల శరన్నవరాత్రి సందర్భంగా ఏర్పాటుచేసిన దుర్గమ్మ విగ్రహం దగ్గరికి 3వరోజు దసరా ఉత్సవ కమిటీ సభ్యులు ఆహ్వానం మేరకు రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు శ్రీ సుగవాసి ప్రసాద్ బాబు గారు హాజరై అన్నపూర్ణ దేవి అలంకారంలో ఉన్న అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ప్రసాద్ బాబు గారికి దసరా ఉత్సవ కమిటీ నిర్వాహకులు ఘన స్వాగతం పలికి ఆయన చేత పూజా కార్యక్రమాలు నిర్వహింపచేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అమ్మవారి దయతో అన్నమయ్య జిల్లా, రాయచోటి పట్టణంతో పాటు నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. దసరా ఉత్సవాలును భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహిస్తుండడం ప్రశంసనీయమంటూ దసరా ఉత్సవ కమిటీని ప్రసాద్ బాబు గారు అభినందించారు.ప్రజలందరూ సుభిక్షంగా, సంతోషంగా ఉండాలని ప్రసాద్ బాబు గారు ఆకాంక్షించారు.

## కడప మేయర్ కుర్చీ మళ్లీ పోయింది



**వైఎస్ఆర్ కడప జిల్లా సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** కడప మేయర్ సురేష్ బాబుపై అనర్హతా వేటు వేస్తూ పురపాలక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. గత మేలో ఆయనపై అనర్హతా వేటు వేసినా కోర్టుకు వెళ్లి మళ్లీ వాదన వినిపించుకునేలా ఆదేశాలు తెచ్చుకున్నారు. ఆయన చేసిన వాదనలకు ఆధారాల్లేవని ఆయన నిబంధనలు ఉల్లంగించారని తేల్చిన పురపాలక శాఖ మరోసారి అనర్హతా వేటు వేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.మేయర్ పీఠాన్ని అడ్డం పెట్టుకుని సొంత కుటుంబానికి కాంట్రాక్టులు ఇచ్చుకున్నారు. ఆయన కుటుంబసభ్యులు అక్రమంగా టెండర్లు పొందినట్లుగా తేలడంతో ఎన్ని సార్లు వివరణ అడిగినా పట్టించుకోలేదు. చివరికి తన కుటుంబసభ్యులు కాంట్రాక్టులు చేసినట్లుగా తనకు తెలియదని చెప్పుకొచ్చారు. ఆయన వివరణపై సంతృప్తి చెందని ప్రభుత్వం అనర్హతా వేటు వేసింది. హైకోర్టు సింగిల్ బెంచ్ కూడా సమర్థించింది. అయితే డివిజనల్ బెంచ్ కు వెళ్లి తన వాదన మరోసారి వినాలని స్టే తెచ్చుకున్నారు. ఇప్పుడు కూడా ఆయన అదే వాదన వినిపించారు. ఆయన తప్పు చేసినట్లుగా తేలడంతో అనర్హతా వేటు వేశారు. హైకోర్టు డివిజన్ బెంచ్ ఆదేశాల ప్రకారమే ఇలా చేయడంతో ఇప్పుడు ఆయనకు సుప్రీంకోర్టుకు వెళ్లడమే మార్గం.కడపను అడ్డాగా చేసుకుని చేసిన అరాచకమే ఇప్పుడు ఆయన పదవి పోవడానికి కారణం అయింది. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు కడప మేయర్ సీటు పక్కన కడప ఎమ్మెల్యేకు సీటు వేసేవారు. మేయర్ పక్కనే కడప ఎమ్మెల్యేగా ఉన్న అంజాద్ భాషా కూర్చునేవారు. ఆయన హాజరు కాకపోయినా ఆ కుర్చీ మాత్రం వేసేవారు. ప్రభుత్వం మారిన తర్వాత కడప మేయర్ ఆ సంప్రదాయాన్ని పాటించ లేదు. కడప ఎమ్మెల్యేగా రెడ్డప్పగారి మాధవి గెలవడంతో ఆమెకు ఆ గౌరవం ఇవ్వలేదు. ఈ అంశంపై గొడవలు అయ్యాయి. చివరికి ఆయన కుర్చీకే ఎసరు వచ్చింది.

## స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

**మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి**



**రాయచోటి సెప్టెంబర్ 24 ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్** రాయచోటి రూరల్ లోని అబ్బవరం గ్రామం, నక్కా వాండ్ల పల్లి లో కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని ప్రజలకు స్మార్ట్ రేషన్ కార్డులు అందించిన టీడీపీ నాయకులు డాక్టర్ శ్రీ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి ఈ కార్యక్రమం లో రేషన్ డీలర్ల తో పాటు పలువురు టీడీపీ,జనసేన,బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమీక్షా సమావేశాల్లో పాల్గొన్న ముదునూరి మురళీకృష్ణం రాజు



**అన్నవరం ప్రజా జ్యోతి రిపోర్టర్ బి ఎస్ వి ప్రసాద్** తాడేపల్లి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ అధ్యక్షులు, పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి అధ్యక్షతన జరుగుతున్న సమీక్షా సమావేశాల్లో నరసాపురం పార్లమెంటు పరిశీలకులు ప్రత్తిపాడు నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శ్రీ ముదునూరి మురళీకృష్ణం రాజు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన, పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి పలు అంశాలపై చర్చించారు. సమావేశంలో రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్ గారు, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ యువజన విభాగం అధ్యక్షులు రామచంద్రపురం నియోజకవర్గ ఇంచార్జ్ పిల్లి సూర్యప్రకాశ్, పార్టీ రాష్ట్ర కార్యదర్శి కర్రి పాపారాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఎంఎల్ ఆగ్రో వెంకటరామిరెడ్డి సోదరుడు ఎంఎల్ సహదేవరెడ్డి మృతదేహాన్ని సందర్శించిన మాజీ మార్కెట్ చైర్మన్ రమేష్ రెడ్డి



**రామాపురం, సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి)** అన్నమయ్య జిల్లా రామాపురం మండలం సుద్దమల్ల గ్రామం లో ఓబుల్ రెడ్డి గారి పల్లి ఎంఎల్ ఆగ్రో వెంకటరామిరెడ్డి సోదరుడు సహదేవరెడ్డి చాలాకాలం ఆరోగ్యంతో బాధపడుతూ ఈరోజు తెల్లవారు జామున 3 గంటల సమయంలో మృతి చెందారు. సహదేవ రెడ్డి భౌతిక కాయానికి నివాళులర్పించడం జరిగింది .

# కిడ్నాప్ మరియు హత్య కేసు చేదింపు

నిందితులను అరెస్టు చేసిన ప్రొద్దుటూరు రూరల్ పోలీస్ లు



**వైయస్సార్ కడప జిల్లా సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** 19.9.2025 వ తేదిన 12.10 గంటలకు ప్రొద్దుటూరు మండలం మునిసిపల్ ప్లాట్స్, బొల్లరం కు చెందిన శ్రీమతి కొండా ప్రమీలా దేవి, వయస్సు 50 సం,రాలు భర్త కొండా వేణుగోపాల్ రెడ్డి అను ఆమె తన భర్త ఇంటి నుండి స్కూటీ నందు సాయంత్రం సమయములో బయటికి వెళ్లి రాత్రి అయిన ఇంటికి రాలేదు మరియు ఫోన్ స్విచ్ లో ఉన్నది, ఇంటి కి దగ్గరలో చూడగా స్కూటీ రోడ్డు పైన పడి, స్కూటీ పైన కారం పొడి చల్లి వుండి అక్కడే అతని చెప్పులు కూడ పడి, తన భర్తకు సరిపోని కొంతమంది వ్యక్తులు అప్పుల లాభా దేవిల గురించి కిడ్నాప్ చేసి ఉంటారని అనుమానిస్తూ ప్రొద్దుటూరు రూరల్ పోలీస్ స్టేషన్ నందు పిర్యాదు చేయగా, సదరు పిర్యాదు మేరకు గా కేసు నమోదు చేయడం అయినది. ఈ సంఘటన ప్రొద్దుటూరు పట్టణములో సంచలనంగా మారడముతో, కిడ్నాప్ అయిన వ్యక్తిని ప్రాణాలతో కాపాడాలనే వుద్దేశ్యతో ఈ కేసును చాలెజింగా తీసుకొని ఎలాగైనా అతి త్వరలోనే కేసును చేదించాలని రాజశ్రీ కడప జిల్లా పోలీస్ అధికారి శ్రీ నచ్చికేత్ విశ్వనాథ్, గారు రాజశ్రీ ప్రొద్దుటూరు డి. యస్. పి, శ్రీమతి పి. భావన గారిని ఆదేశించడం జరిగినది. ఆ తరువాత ఈ కేసును త్వరిత గతిన చేదించాలని డి. యస్. పి గారు ప్రొద్దుటూరు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ . యం. నాగ భూషణ్ గారి అధ్యర్యములో ప్రొద్దుటూరు రూరల్ పోలీస్ స్టేషన్ యస్. ఐ లను అనగా శ్రీ బి. అరుణ్ రెడ్డి, శ్రీ కె.సి. రాజు మరియు రాజుపాలెం పోలీస్ స్టేషన్ యస్. ఐ. కె. వెంకట రమణ మరియు సిబ్బందిని పలు టీములుగా నియమించి, నేరస్థలం చుట్టుప్రక్కల మరియు ప్రొద్దుటూరు ఇన్ అండ్ అవుట్ రూట్స్ లో, చుట్టుప్రక్కల టోల్ ప్లాజా లలో మరియు అనుమానిత వ్యక్తుల ఇళ్ళ వద్ద సి. సి కెమెరాలను పరిశీలించి, ఈ కేసులో కొంతమంది అనుమానితులను గుర్తించి వారి యొక్క మొబైల్ ఫోన్ ల సిగ్నల్స్ ను మరియు గూగుల్ టెక్అవుట్స్ ద్వారా నిందుతులపై ప్రత్యేక నిఘా ఉంచడం అయినది. చాపాడు గ్రామము వద్ద కుందు నదిలో శవం గుర్తింపు:- కిడ్నాప్ కు గురి అయిన వేణుగోపాల్ రెడ్డి ని ఎక్కడైనా దుండగులు చంపి చుట్టుప్రక్కల ప్రాంతాలు అయిన కుందు నది ప్రవాహక ప్రాంతాల్లో శవం ను పడేసి ఉండవచ్చు అని అనుమానంతో పోలీస్ ప్రత్యేక బృందాలు మరియు అగ్నిమాపక సిబ్బంది తోటి కలిసి గాలింపు చర్యలు చేపట్టగా, 21.09.2025 వ తేదిన మధ్యాహ్నం సుమారు 2.00 గంటల ప్రాంతములో చాపాడు గ్రామము బ్రిడ్జి క్రింద కుందు నది నందు ఒక మగ శవం గుర్తించగా, సదరు శవం యొక్క ముఖ కవలికలను మరియు వేసుకున్న బట్టలను బట్టి ఈ కేసు లోని పిర్యాది అయిన శ్రీమతి కొండా ప్రమీలా దేవి గారు చనిపోయిన వ్యక్తి తన భర్త కొండా వేణుగోపాల్ రెడ్డి గా గుర్తించి, అదే రోజు అనగా 21.9.2025 వ తేదిన పోలీస్ స్టేషన్ నందు వెన్నపూస లక్ష్మి రెడ్డి, ఎడమకంటి వెంకట సుబ్బా రెడ్డి మరియు కొంత మంది పైన అనుమానం వ్యక్త పరుస్తూ పిర్యాదు చేయగా, సదరు పిర్యాదు పై ప్రొద్దుటూరు రూరల్ పోలీస్ స్టేషన్ లో కేసును 103 (1), 140, 238 3 (5) గా మార్పు చేసి కేసు నమోదు చేయడం అయినది. ఆ తరువాత ఈ కేసును పలు కోణాలలో విచారించి ఈ కేసులోని ముద్దాయిలు అందరిని త్వరిత గతిన అరెస్ట్ చేయడం జరిగినది. ముద్దాయిల వివరాలు: 1. వెన్నపూస లక్ష్మిరెడ్డి, 53 సం.లు, తండ్రి. చెన్నారెడ్డి, వృత్తి. బిల్డర్, సాయికుటీర్ రోడ్డు, ప్రొద్దుటూరు టౌన్. 2. ఎడమకంటి వెంకటసుబ్బారెడ్డి, 55 సం.లు, తండ్రి. దస్తగిరి రెడ్డి, వృత్తి. మెకానిక్, భాకరాపేట స్ట్రీట్, ప్రొద్దుటూరు టౌన్, 3. బోయిని నాగేష్ ఏ హర్ష, 26 సం.లు, తండ్రి. కృష్ణయ్య, అల్లాదుర్గం గ్రామం మరియు మండలం, మెదక్ జిల్లా, తెలంగాణ రాష్ట్రం. 4. లైని అజయ్ కుమార్, 18 సం.లు, తండ్రి. రాముడు, కులం. వృత్తి. కూలి, మర్ది, మెదక్ జిల్లా, తెలంగాణ రాష్ట్రం. 5. చింతల చెరువు ప్రనయ్ కుమార్, 20 సం.లు, తండ్రి. ప్రతాప్ రెడ్డి, వృత్తి. డెలివరి బాయ్, స్నేహ సదన్, బాచుపల్లె, . రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్ సిటి, తెలంగాణ రాష్ట్రం. 6. కొత్త శివ ప్రసాద్, 22 సం.లు, తండ్రి. భీమయ్య, వృత్తి. డెలివరి బాయ్, శ్రీవాని నగర్, అమీన్ పూర్, మియాపూర్, హైదరాబాద్ సిటి, తెలంగాణ రాష్ట్రం నేరం జరిగిన విధానం మరియు కారణం ప్రొద్దుటూరు మండలం మునిసిపల్ ప్లాట్స్, బొల్లరం కు చెందిన కొండా వేణుగోపాల్ రెడ్డి, సుమారు 30 సం,రాల నుండి ప్రొద్దుటూరు టౌన్ లో వడ్డీ వ్యాపారం మరియు రియల్ ఎస్టేట్ చేస్తూ మునిసిపల్ ప్లాట్స్ లో పెద్ద భవంతిని నిర్మించుకొని తన భార్య పిల్లలతో కాపురం ఉండేవాడు. ప్రొద్దుటూరు నగరంలో చాల మందికి వడ్డిలకు డబ్బులను ఇస్తూ వుంటూ, అప్పు డబ్బు సకాలములో చెల్లించని వారి పై కోర్ట్ లలో సివిల్ దావాలు వేసి వసూలు చేసుకుంటూ డబ్బులు కట్టలేని వారి ఆస్తులు అటాచ్ మెంట్ కోరేవాడు. ఈ క్రమములో ఈ కేసులోని మొదటి ముద్దాయి అయిన వెన్నపూస లక్ష్మి రెడ్డి మరియు రెండవ ముద్దాయి ఎడమకంటి వెంకట సుబ్బా రెడ్డి ల ఇళ్ళపై కూడ అటాచ్ మెంట్ ఆర్డర్ కోర్ట్ ద్వార పొందినాడు. అంతేకాకుండా తన అప్పు వసూలు విషయంలో అప్పు తీసుకున్న వారి పట్ల నిక్కచ్చిగా వ్యవహరిస్తూ తన అప్పును వసూలు చేసుకునేవాడు. అంతేకాకుండా 2016 వ సం, రములో అప్పు విషయం అయి కొండా వేణుగోపాల్ రెడ్డి ని లక్ష్మి రెడ్డి కట్టెతో దాడి చేసి గాయపరచగా ప్రొద్దుటూరు మూడవ పట్టణ పోలీస్ స్టేషన్ లో హత్యాప్రయత్నం కేసు నమోదు అయినది. అందువల్ల పై ఇద్దరు వ్యక్తులు మృతుడు కొండా వేణుగోపాల్ రెడ్డి పట్ల కక్ష్య తో వుండి ఎలాగైనా అతని అంతం వందించాలి అని నిర్ణయించుకొన్నారు. రెండవ ముద్దాయి ఎడమకంటి వెంకట సుబ్బా రెడ్డి మరియు మొదటి ముద్దాయి అయిన వెన్నపూస లక్ష్మి రెడ్డి కూడ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తూ హైదరాబాద్ సిటీ లో పఠాన్ చేరవు ఇందిరేస్వరం ప్రాంతములో అపార్ట్మెంట్స్ నిర్మిస్తూ వుండి, తన వద్ద అసిస్టెంట్ గా పనిచేస్తున్న మూడవ ముద్దాయి అయిన బొయిని నగేష్ తమ యొక్క బాధ చెప్పుకొని ఎలాగైనా కొండా వేణుగోపాల్ రెడ్డి ని చంపాలని అడిగి, వారికి ఖర్చులకు సుమారు . 70,000/- రుపాయులు పలుదపాలుగా ఇచ్చి మరియు వారికి జీవనోపాది నిమిత్తం ఏదైనా వ్యాపారం పెట్టిస్తానని చెప్పగా, అందుకు నగేష్ తన మిత్రులైన అజయ్ కుమార్, శివ ప్రసాద్ మరియు ప్రణయ కుమార్ ల ద్వార చంపడానికి ఒప్పుకొన్నాడు. ఇందులో భాగముగా లక్ష్మి రెడ్డి, వెంకట సుబ్బా రెడ్డి లు పైన తెలిపిన నలుగురు యువకులకు కొండా వేణుగోపాల్ రెడ్డి ని మరియు అతని ఇంటిని చూపించి అతని రాకపోకలు తెలియజేస్తూ సుమారు ఒక నెల క్రితం నుండి నాలుగు సార్లు వేణుగోపాల్ రెడ్డి ని కిడ్నాప్ చేసి చంపడానికి ప్రయత్నించగా వీలుకాలేదు. చివరకు ఈ నెల 19.9.2025 రాత్రి సుమారు 8.00 గంటల ప్రాంతములో పై ఆరుగురు వ్యక్తులు ఒక మారుతి వేగనార్ వాహనంలో కిడ్నాప్ చేయాలని వేచిచూసి, కొండా వేణుగోపాల్ రెడ్డి ఒక స్కూటర్ లో బజార్ కు వచ్చి తిరిగి ఇంటికి పోతూ ఉండగా, బొల్లవరం లో అతని ఇంటికి సమీపములో మట్టి రోడ్డు పై పోతూ ఉండగా, అతని పై కారం పొడి చల్లి, కాళ్ళ చేతులతో కొట్టి, అరవకుండా నోరు అదిమి పెట్టి, గొంతు మీద కాలు వేసి తొక్కి, చంపి అతని శవంను హైదరాబాద్ కు చెందిన పై నలుగురు వ్యక్తుల ద్వారా దువ్వూరు కు పోవు రోడ్డు లో కామనూరు బ్రిడ్జి పై నుండి కుందు నది ప్రవాహములో తోసి హైదరాబాద్ కు వెళ్ళినారు. ఆ తరువాత పై ఆరుమంది వ్యక్తులు హైదరాబాద్ లో కలుసుకొని మొబైల్ ఫోన్స్ స్విచ్ ఆఫ్ చేసి తిరుగుతూ ఉండినారు. ఎట్టకేలకు పై ఆరు మంది వ్యక్తులు అరెస్ట్ కావడమే కాకుండా కిడ్నాప్ కు ఉపయోగించిన వేగనార్ కార్ ను మరియు రెక్కి కోసం ఉపయోగించిన లక్ష్మి రెడ్డి యొక్క స్కూటీ ని స్వాదీనం చేసుకోవడం అయినది. స్వాదీనం చేసుకున్న వాహనాలు మరియు మొబైల్ ఫోన్స్ :- 1. మారుతి వేగనార్ కార్ రిజిస్టర్ నెంబర్ -34872. హొండా ఆక్టివా 4స్కూటీ రిజిస్టర్ నెంబర్ -5419.3. ఆరు మొబైల్ ఫోన్స్ ముద్దాయిల నేర చరిత్ర :-. -1 వెన్నపూస లక్ష్మి రెడ్డి పై ప్రొద్దుటూరు మూడవ పట్టణ పోలీస్ స్టేషన్ లో హత్యాప్రయత్నం కేసు క్రైమ్ నెంబర్ : 210/2016 .2.-3 బోయిన నగేష్ ఏ హర్ష పై మెదక్ జిల్లా అల్లదుర్గ పోలీస్ స్టేషన్ లో హత్యాప్రయత్నం కేసు క్రైమ్ నెంబర్ : 13/2022 . 307, 342, 354, 324, 452 తీ/ఽ 34 ఈ కేసులో త్వరిత గతిన చేదించి ముద్దాయిల అందరిని అరెస్ట్ చేసినందుకు కడప జిల్లా యస్. పి శ్రీ నచ్చికేత్ విశ్వనాథ్ గారు ప్రొద్దుటూరు డి. యస్. పి, శ్రీమతి పి. భావన, ప్రొద్దుటూరు రూరల్ అయిన శ్రీ యం. నాగభుషణ్ ప్రొద్దుటూరు రూరల్ అయిన శ్రీ బి.అరుణ్ రెడ్డి, శ్రీ కె. సి. రాజు మరియు రాజుపాలెం యస్. ఐ, శ్రీ కె. వెంకట రమణ మరియు సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించడమైనది. హెచ్చరిక : - ఎవరైనా అధిక వడ్డిలకు డబ్బులు ఇవ్వడం, వాళ్ళ నుండి బలవంతంగా డబ్బులు రాబట్టడం, వాళ్ళను అవమానపరిచే విధంగా మాట్లాడం, తప్పుడు ప్రామిసారి నోట్స్ వ్రాసుకోవడం చేస్తే వారిపై చట్ట పరంగా కఠిన చర్యలు తీసుకోబడును. ఇటివల ప్రొద్దుటూరు రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక వ్యక్తి ఓబుల రెడ్డి అనే వ్యక్తి అప్పుల వాళ్ళు వేదించడం వల్లన ఆత్మహత్య కు పాల్పడ్డాడు. అందువల్ల సఎవరైనా అప్పు గురించి వేదించినా బాదితులు సకాలములో పిర్యాదు చేస్తే వారి పై చట్ట పరంగా తగు చర్యలు తీసుకుంటాము అని కడప జిల్లా యస్. పి శ్రీ నచ్చికేత్ విశ్వనాథ్ గారు తెలియజేయడం అయినది.

# పేదల కళ్ళల్లో ఆనందం చూడటమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**పెద్దపల్లి శాసనసభ్యులు**

**చింతకుంట విజయరమణ రావు**




**పెద్దపల్లి** : మండలంలోని అందుగులపల్లి, దేవునిపల్లి గ్రామాల్లో బుధవారం రూ. 28 లక్షల రూపాయల నిధులతో పలు డ్రైనేజిలు, సిసి రోడ్లకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాలను స్థానిక నాయకులతో కలిసి శాసనసభ్యులు చింత కుంట విజయరమణా రావు అందజేసి, వాటి నిర్మాణాలకు ముగ్గులు పోసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ పెద్దపల్లి మండలంలోని అందుగులపల్లి రాజీవ్ రహదారి నుండి దేవునిపల్లి గ్రామాలను అనుసంధానం చేస్తూ రూ. 5 కోట్లు మంజూరు చేసి బి.టి రోడ్డు నిర్మించడం జరుగుతుం దని అన్నారు. రెండు లక్షల రూపాయల రుణమాఫీ, తిరిగి రుణ సదుపాయం, రూ.500 లకే గ్యాస్ సిలిండర్, ఉచిత కరెంటు, ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం, రేషన్ కార్డు ద్వారా సన్నబియ్యం పంపిణీ, రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా వైద్య సదుపాయానికి రూ. 10 లక్షలకు పెంపు, కటింగులు లేకుండా వడ్ల కొనుగోల్లు, సన్న వడ్లకు రూ. 500ల చొప్పున బోనస్, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రతి కుటుంబానికి ఎమ్మెల్యే విజయరమణ రావు అందజేస్తున్నట్టు చెప్పారు. సంవత్సరంన్నర కాలంలోనే ఇన్ని సంక్షేమ పథకాలను చేపట్టిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నా రు. అలాగే గ్రామాల్లో అనేక అభివృద్ధి పథకాలను, రోడ్లు, డ్రైనేజీలు రవాణా వంటి మౌలిక సదుపాయాలను చేపట్టడం జరుగుతుందన్నా రు. తాను కూడా 24 గంటల్లో 18 గంటలు ప్రజల కోసం నిర్విరామంగా పనిచేస్తున్న విషయాన్ని ప్రజలు గుర్తించాలని కోరారు. రాబో యే స్థానిక సంస్థల ఎన్నికల్లో ను కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులను ఎన్ను కుంటే అభివృద్ధి, సంక్షేమ పథకాలను మరింత ముందు కు తీసుకువెళ్లే వీలుంటుంద న్నారు. కాంగ్రెస్ పార్టీ నిలబెట్టే అభ్యర్థులను స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు మరియు మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,అరె సంతోష్, సంధవేణి రాజేందర్, చింతపం డు సంపత్, బొక్కలా సంతోష్, అర్కుటీ సంతోష్,దొడ్డటి రాజయ్య, గౌస్, సాగర్, లక్ష్మన్, అశోక్, కార్యకర్తలు, అభిమానులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళలు, పలు గ్రామాల ప్రజలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేయాలి

మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

సచివాలయం లోని చాంబర్లో ప్రజా దర్బార్ నిర్వహించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

ఛాంబర్లో పలువురు ప్రముఖులతో మంత్రి సమావేశం



**అమరావతి, సెప్టెంబర్, 24 (ప్రజా జ్యోతి )** రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు సచివాలయంలోని ఛాంబర్ లో ప్రజా దర్బార్ నిర్వహించారు. ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు తక్షణమే ఆదేశాలు జారీ చేశారు. పలువురు ప్రముఖులతో సమావేశమైనారు. ప్రజా సమస్యల పరిష్కారమే తన ధ్యేయమని మంత్రి గారు ఈ సందర్భంగా పేర్కొన్నారు

## దసరా నవరాత్రుల మహొత్సవం సందర్భంగా విజయదుర్గాదేవి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన మండిపల్లి హరితమ్మ



**వైయస్ ఆర్ కడప జిల్లా సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** కడప పట్టణంలో వెలిసినటువంటి దుర్గాదేవి అమ్మవారికి దసరా నవరాత్రులు మూడవరోజు సందర్భంగా పట్టువస్త్రాలు, వడిబియ్యం, సారే సమర్పించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారి సతీమణి హరితమ్మ.

## బోగస్ కిక్ బాక్సింగ్ సంఘాలతో జాగ్రత్త

**కిక్ బాక్సింగ్ క్రీడాకారులు అప్రమత్తంగా ఉండాలి**

**తెలంగాణ కిక్ బాక్సింగ్ అసోసియేషన్ విజ్ఞప్తి**

**హైదరాబాద్ :** కిక్ బాక్సింగ్ పేరిటనకిలీ సంఘాలు ఇచ్చే బోగస్ సర్టిఫికెట్లు తో క్రీడాకారులకు నష్టం కలిగించవద్దని తెలంగాణ కిక్ బాక్సింగ్ అసోసియేషన్ విజ్ఞప్తి చేసింది. ఈరోజు తెలంగాణ ఒలంపిక్ అసోసియేషన్ భవనంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో తెలంగాణ కిక్ బాక్సింగ్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీరామాంజనేయులు, ప్రధాన కార్యదర్శి ఎం మహిపాల్ కోశాధికారి పి శ్రీనివాస్ లు మాట్లాడుతూ, తెలంగాణ కిక్ బాక్సింగ్ అసోసియేషన్ స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ, మరియు తెలంగాణ ఒలంపిక్ అసోసియేషన్ గుర్తింపు ఇచ్చిన ఏకైక సంఘం అని, జాతీయ కిక్ బాక్సింగ్ సంస్థ వాకో ఇండియా కిక్ బాక్సింగ్ ఫెడరేషన్ ను యువజన వ్యవహారాలు క్రీడల మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వం గుర్తించిందని తెలిపారుతెలంగాణ రాష్ట్రంలో అన్ని అధికారిక గుర్తింపులు ఉన్న ఏకైక సంస్థ తెలంగాణ కిక్ బాక్సింగ్ అసోసియేషన్ 2017లో స్థాపించబడి అప్పటినుండి దాని పరిధిని దినదినం విస్తరిస్తూ దాదాపు 25 జిల్లాల్లో పటిష్టమైన సభ్యత్వం నాయకత్వం ఉందని వారు తెలిపారు. ఉండగా కొంతమంది అనధికారికంగా కిక్ బాక్సింగ్ అసోసియేషన్ పేరిట చెల్లుబాటు కానీ రిజిస్ట్రేషన్ లతో క్రీడాకారులను మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారని దీని నుండి కిక్ బాక్సింగ్ క్రీడాకారులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. వారు నిర్వహించే పోటీలకు వారు ఇచ్చే సర్టిఫికెట్లకు ఎటువంటి గుర్తింపు లభించదని వారు తెలిపారు. కాబట్టి బోగస్ సంఘాలతో అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని అన్నారు. కిక్ బాక్సింగ్ క్రీడా పట్ల వారికి అభిమానం ఉంటే తమతో కలిసి పని చేయాలని అంతేకానీ చెల్లుబాటు కానీ సంఘాలు పెట్టి క్రీడాకారుల మోసం చేయడం తగదన్నారు. అధికారికంగా అన్ని గుర్తింపులు ఉన్న తమ సంఘం కు సహకరించాలని క్రీడాకారులకు వారి తల్లిదండ్రులకు క్రీడా అధికారులకు వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కిక్ బాక్సింగ్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు పలువురు పాల్గొన్నారు.

## దుర్గా నవరాత్రి ఉత్సవాలు, బతుకమ్మ, దసరా పండుగ భద్రత పరమైన ఏర్పాట్లు చేయాలి

**జగిత్యాల ట్రాఫిక్,పట్టణ పోలీస్ స్టేషన్ లను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ**

**జగిత్యాల :** దుర్గా నవరాత్రి ఉత్సవాలు, బతుకమ్మ, దసరా పండుగను ప్రశాంతంగా జరిగే విధంగా భద్రత పరమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆన్నారు. జగిత్యాల పట్టణ, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లను జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ లో నిర్వహిస్తున్న రికార్డులు,కేసు డైరీ, రిజిష్టర్ లను పరిశీలించి, రికార్డులన్నీ సక్రమంగా నిర్వహిస్తున్నారా లేదా అని చెక్ చేసి పోలీస్ స్టేషన్లో సిబ్బంది పనితీరును తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ లో ఉన్న పెండింగ్ కేసులు అన్ని పూర్తి చెయ్యాలని సూచించారు. బాధితులతో మర్యాదగా ప్రవర్తించాలి అని నిష్పక్షపాతంగా విచారణ చేసి న్యాయం జరిగే విధంగా చూడాలి అన్నారు. పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాల్లో 5 ఎస్ విధానాన్ని పాటిస్తూ పరిశుభ్రంగా ఉండేటట్లు అదేవిధంగా ఫైల్స్, క్రమపద్ధతిలో నిర్దేశిత ప్రదేశాల్లో ఉండేటట్లు చూసుకోవాలని సూచించారు. పాత నేరస్థుల పై నిఘా ఉంచాలన్నారు. ప్రజలతో సత్సంబంధాలను మెరుగుపరచుకుంటూ ప్రజలకు, యువతకు ప్రత్యేకంగా సైబర్ నేరాల నివారణ, వారు ప్రస్తుతం వినియోగిస్తున్న నూతన పద్ధతులపై వివరించి వారిలో చైతన్యాన్ని తీసుకురావాలని సూచించారు. దయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య పరిష్కరించాలని, బ్లూకోల్ట్స్, పెట్రోల్ కార్ నిరంతరం 24 లీ 7 గస్తీ నిర్వహించాలని సూచించారు.

## రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన చల్ గల్ విద్యార్థిని

**జగిత్యాల :** నిజామాబాద్ లో జరుగనున్న రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు చల్ గల్ జడ్పి హైస్కూల్ విద్యార్థిని శిరిన్ మిత్ర ఎంపికైందని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు లతాదేవి తెలిపారు. బుధవారం విడుదల చేసిన ప్రకటన లో ఈ నెల 25 నుంచి 28 వరకు నిజామాబాద్ లో రాష్ట్ర స్థాయి కబడ్డీ సబ్ జూనియర్ పోటీలు జరుగనున్నాయని పేర్కొన్నారు. ఈ టోర్నీ కి చల్ గల్ జడ్పి స్కూల్ విద్యార్థిని శిరిన్ మిత్ర ఎంపికైందని, ఈ టోర్నీ లో తన ప్రతిభ ను కనబరస్తుందని హెచ్. ఎం. ఆశాభావం వ్యక్తం చేశారు. టోర్నీ కి ఎంపికైన విద్యార్థిని శిరీన్ ను హెచ్. ఎం. తోపాటు పి. డి. వెంకట లక్ష్మి, ఆ పాఠశాల చైర్మన్ నీరటి సుకన్య, ఉపాధ్యాయులు అభినందించారు.

## బిజినెస్

## ఒకే రోజు భారీగా పెరిగిన పసిడి ధర!




ఫెడ్ వడ్డీ రేట్ల తగ్గింపు, ప్రపంచ సంకేతాల మధ్య బంగారం, వెండి ధరలు పెరుగుతూనే ఉన్నాయి. దేశ రాజధాని ఢిల్లీ నగరంలో బంగారం ధర మంగళవారం ఒకే రోజు రూ.2,700 పెరిగి తులానికి రూ.1,18,900 చేరి సరికొత్త గరిష్ట స్థాయికి చేరుకుంది. మరో వైపు యూఎస్ హెచ్1బీ వీసా ఫీజు పెరుగుదల కారణంగా రూపాయి కొత్త కనిష్ఠానికి చేరుకుంది. 22 క్యారెట్ల బంగారం ధర సైతం రూ.2,650 పెరిగి 10 గ్రాములకు రూ.1,18,300 జీవితకాల గరిష్టానికి చేరుకుంది. అదే సమయంలో వెండి సైతం భారీగా పెరిగింది. రూ.3,220 పెరిగి కిలోకు రూ.1,39,600 చేరి ఆల్‌టైమ్ గరిష్ఠ స్థాయికి చేరిందని ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ తెలిపింది. యూఎస్ డాలర్‌తో పోలిస్తూ రూపాయి పతనం కావడంతో బంగారం, వెండి ధరలు పెరిగాయని వ్యాపారులు పేర్కొంటున్నారు. డాలర్‌తో పోలిస్తే మంగళవారం రూపాయి 47 పైసలు తగ్గి 88.75 వద్ద కనిష్టానికి చేరుకుంది. హెచ్1బీ వీసాల ఫీజులు భారీగా పెరగడంతో విదేశీ మూలధనం ఉపసంహరించుకుంటున్నారని.. ఇది భారత ఐటీ సేవల ఎగుమతులకు పెద్ద దెబ్బగా నిపుణులు భావిస్తున్నారు. ఇదిలా ఉండగా.. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్‌లో అక్టోబర్‌లో డెలివరీ కోసం గోల్డ్ ఫ్యూచర్స్ రూ.520 పెరిగి 10 గ్రాములకు రూ.1,12,750 వద్ద ఆల్ టైమ్ గరిష్ఠ స్థాయికి పెరిగింది. అదే సమయంలో డిసెంబర్ కాంట్రాక్ట్ రూ.530 పెరిగి 10 గ్రాములకు రూ.1,13,750కి చేరుకుంది. ఇది సరికొత్త రికార్డు ధర. ఇక వెండి ధరలు సైతం పెరుగుతూ సరికొత్త జీవనకాల గరిష్ఠానికి పెరిగాయి. డిసెంబర్ డెలివరీ కోసం వెండి ఫ్యూచర్స్ రూ.461 పెరిగి కిలోకు రూ.1,34,016 పెరిగి రికార్డు స్థాయికి చేరుకున్నాయి. వచ్చే ఏడాది మార్చిలో డెలివరీ చేయాల్సిన వెండి ఫ్యూచర్స్ వీజఅలో రూ.508 పెరిగి కిలోకు రూ.1,35,397 వద్ద ఆల్ టైమ్ హైకి చేరుకున్నాయి. బులియన్ మార్కెట్‌లో ర్యాలీకి అనేక కారణాలున్నాయని విశ్లేషకులు పేర్కొంటున్నారు. యూఎస్ ఫెడ్ రిజర్వ్ వడ్డీ రేట్లలో కోత ఒకటి. రాబోయే రోజుల్లో మరింత కోత విధించే అవకాశం ఉందని అంచనాలున్నాయి. అదే సమయంలో భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు సైతం ఓ కారణం కాగా.. వివిధ దేశాల సెంట్రల్ బ్యాంకులు సైతం పెద్ద ఎత్తున బంగారం కొంటుండడం కూడా కారణం. బంగారం, వెండి ధరలు తగ్గే సంకేతాలు కనిపించడం లేదని.. బంగారం, వెండి ధరలు కొత్త రికార్డులను చేరుకున్నాయని మెహతా ఈక్విటీస్ లిమిటెడ్ కమోడిటీస్ వైస్ ప్రెసిడెంట్ రాహుల్ కలాంత్రి తెలిపారు. ఫెడ్ రిజర్వ్ వడ్డీ రేట్లలో 25 బేసిస్ పాయింట్ కోత విధించడం.. ఈ సంవత్సరం చివరినాటికి మరింత కోతలు విధించే అవకాశం ఉందన్న అంచనాలు సెంటిమెంట్‌ను బలపరిచాయని కలాంత్రి పేర్కొన్నారు. ప్రపంచ మార్కెట్లలో స్పాట్ గోల్డ్ ఔన్సుకు ఒకశాతం కంటే ఎక్కువ పెరిగి 3,791.10 డాలర్ల వద్ద రికార్డు స్థాయికి చేరుకుంది. స్పాట్ వెండి ఔన్సుకు 0.57 శాతం పెరిగి 44.32 డాలర్ల వద్ద ట్రేడవుతున్నది. హైదరాబాద్‌లో ధరల విషయానికి వస్తే 24 క్యారెట్ల పసిడి రూ.1,15,690 ఉండగా.. 22 క్యారెట్ల పుత్తడి రూ.1,06,050 ధర పలుకుతున్నది. ఇక వెండి రూ.1.50లక్షల వద్ద కొనసాగుతున్నది.

### ఈ-కామర్స్ ప్లాట్‌ఫామ్‌లలో జీఎస్టీ తగ్గింపులను పర్యవేక్షిస్తున్న కేంద్రం



జీఎస్టీ సంస్కరణలకు సంబంధించి అన్ని రకాల నిత్యావసరాలు, వస్తువులు మొదలుకొని బైకులు, కార్ల వరకు ధరలు తగ్గాయి. అయితే, ఈ తగ్గింపు ప్రయోజనాలను ఈ-కామర్స్ ప్లాట్‌ఫామ్‌లు కస్టమర్లకు బదిలీ చేయడం లేదని ఫిర్యాదులు వెల్లువెత్తాయి. వాటిపై స్పందించిన కేంద్ర ప్రభుత్వం ధరల మార్పులకు సంబంధించి ఎప్పటికప్పుడు పర్యవేక్షణ జరుగుతోందని, వచ్చిన ఫిర్యాదులను తక్షణం స్పందించడం వీలవదు. సెప్టెంబర్ 30 నాటికి క్షేత్ర స్థాయిలో జీఎస్టీ పన్ను రేట్ల తగ్గింపు అమలు గురించి నివేదిక వస్తుందని వివరణ ఇచ్చింది. ఇటువంటి ఫిర్యాదులపై మొండిగా స్పందించకూడదని కోరుకుంటున్నామని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ఫిర్యాదుల కోసం యాంటీ-ప్రాఫిటీరింగ్ మెకానిజం ప్రారంభించబడనప్పటికీ, ప్రభుత్వం ధరలను ప్రత్యేకంగా పర్యవేక్షిస్తోంది. చాలా కంపెనీలు స్వయంగా ముందుకు వచ్చి ధరలను తగ్గించాయని, పన్ను తగ్గింపు ప్రయోజనాలను అందజేస్తున్నాయని ఆర్థిక మంత్రిత్వ శాఖ వివరణ ఇచ్చింది. కాగా, ఈ నెల ప్రారంభంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఆధ్వర్యంలోని కౌన్సిల్ జీఎస్టీ చట్టంలో శ్లాబుల సంఖ్యను రెండుకు తగ్గించింది. దీంతో ప్రస్తుతం అన్ని రకాల వస్తువులు, సేవలపై 5 శాతం, 18 శాతం పన్నులు అమలవుతాయి. లగ్జరీ, పొగాకు, అల్కాహాల్‌పై అత్యధికంగా 40 శాతం పన్ను విధించిన సంగతి తెలిసిందే.

### దిగుమతులను తగ్గించి, ఎగుమతులను పెంచాలి



ఎగుమతులను పెంచి, దిగుమతులను తగ్గించుకోవడం జాతీయవాదానికి అత్యంత ముఖ్యమని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. మంగళవారం ఓ కార్యక్రమంలో మాట్లాడిన ఆయన.. జ్ఞానం, పరిశోధనలో ముందుకు సాగే ఏ దేశమైనా 'విశ్వగురు'గా నిలుస్తుంది. విద్య, ఆవిష్కరణలను దేశ అభివృద్ధితో అనుసంధానించాల్సిన అవసరం ఉందన్నారు. భారత్‌ను విశ్వగురువుగా మార్చడానికి అతి ముఖ్యమైనది విజ్ఞానం. ప్రపంచంలో అభివృద్ధి చెందుతున్న ప్రతి దేశం జ్ఞానం, పరిశోధన కారణంగానే ఎదుగుతున్నాయి. రక్షణ, వ్యవసాయం, సమాచార సాంకేతిక రంగాలలో అనేక పరిశోధనలు జరుగుతున్నాయి. గతంలో సైనికులు, ట్యాంకులతో యుద్ధాలు జరిగేవని, ఇప్పుడు డ్రోన్లు, క్షిపణులను ఉపయోగిస్తున్నారని చెప్పారు. ఇది ప్రపంచ డైనమిక్స్‌లో జ్ఞానం ఆధారిత వ్యూహాల వైపు మార్పును సూచిస్తుందని అన్నారు. మనం ఇప్పటికే ఐదు ట్రిలియన్ డాలర్ల ఆర్థికవ్యవస్థగా మారాం. ప్రపంచంలో మూడవ అతిపెద్దదిగా మార్చాలనే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ లక్ష్యాన్ని సాధించాలంటే విజ్ఞానం, పరిశోధనలపై దృష్టి సారించాలి. వాటిని అభివృద్ధి చేస్తూనే, అందరి జీవితాలకు అన్వయించేలా విద్యనందించాలి. యువత భవిష్యత్తు దేశ భవిష్యత్తుతో ముడిపడి ఉంది. మనం దిగుమతి చేసుకునే వస్తువులు... వాటిపై పరిశోధనలు నిర్వహించడం, దిగుమతులను తగ్గించడం, ఎగుమతులను పెంచాలని గడ్కరీ పేర్కొన్నారు.

## త్వరలో 350సీసీ సామర్థ్యంతో ట్రయంఫ్ బైకులు




ఇటీవల భారత ప్రభుత్వం జీఎస్టీ సంస్కరణల్లో భాగంగా 350సీసీ బైకులపై పన్ను రేట్లను తగ్గించింది. ఇదే సమయంలో ఆపైన సీసీ సామర్థ్యం ఉన్న బైకులు లగ్జరీ విభాగం కింద 40 శాతం పన్ను విధించింది. దీంతో ప్రముఖ టూవీలర్ తయారీ కంపెనీలు ట్రయంఫ్, కేటీఎం అధిక పన్ను సమస్యను ఎదుర్కొంటున్నాయి. అయితే, ఈ బ్రాండ్ బైకులను భారత మార్కెట్లోకి అందిస్తున్న బజాజ్ పెంచిన పన్ను భారాన్ని తాము భరిస్తామని వెల్లడించింది. అయితే, భవిష్యత్తులో ఈ సమస్యను పరిష్కరించేందుకు బజాజ్ పెద్ద ప్రణాళికలు కలిగి ఉన్నట్టు సమాచారం. కొత్త జీఎస్టీ రేట్ల గురించి ప్రకటన వెలువడిన తర్వాత, బజాజ్ భారత మార్కెట్లో ట్రయంఫ్‌కు చెందిన 400 మోడళ్ల బైకుల 399సీసీ ఇంజిన్‌లో చిన్న వెర్షన్ తీసుకురావాలని భావిస్తున్నట్టు తెలుస్తోంది. జీఎస్టీ పన్నుల ఆధారంగా వీటిని 350సీసీ పరిధిలోకి వచ్చేలా రూపొందించే అవకాశం ఉంది. కొత్త ఇంజిన్ చిన్న బోర్‌తో పనిచేస్తుంది. 40 శాతానికి, 18 శాతానికి మధ్య వ్యత్యాసం అధికంగా ఉండటంతో 350సీసీ కేటగిరీకి సరిపోయేలా కొత్త స్కేల్డ్-డౌన్ ఇంజిన్‌ను అభివృద్ధి చేస్తున్నారు. ప్రస్తుతం 399సీసీ బైకు 40హెచ్‌పీ, 37.5 టార్క్‌తో పనిచేస్తుండగా, కొత్తగా రూపొందించే బైకులో పవర్‌ను 3-5 హెచ్‌పీ తగ్గించవచ్చు. అయితే, టీ4 మోడల్ బైక్ ఇప్పటికే 31హెచ్‌పీ, 36 టార్క్‌తో ఉంది. కాబట్టి ఈ బైక్ ఇంజిన్ సమార్థ్యాన్ని ఎంత మేరకు తగ్గిస్తారనేది ఆసక్తికరం. అధిక పన్నుల సవాళ్లను అధిగమించేందుకు, ఇప్పటికే ఈ కేటగిరీలో అధిక మార్కెట్ వాటా ఉన్న రాయల్ ఎన్‌ఫీల్డ్‌తో పోటీకి కూడా అవకాశం ఉండటంతో బజాజ్ ఆ దిశగా మార్పులు చేయనుంది. ట్రయంఫ్‌తో పాటు కేటీఎం బైకుల్లోనూ ఇదే తరహా మార్పులకు బజాజ్ సిద్ధమవుతోంది.

## స్పోర్ట్స్

## ఆస్ట్రేలియాపై వైభవ్ విధ్వంసం..

## అత్యధిక సిక్సర్లతో 'ఆల్‌టైమ్ రికార్డు'



ఐపీఎల్‌లో రెండో వేగవంతమైన శతకంతో చరిత్ర సృష్టించిన వైభవ్ సూర్యవంశీ అంతర్జాతీయంగానూ అదరగొడుతున్నాడు. అండర్ -19 విభాగంలో రెచ్చిపోయి ఆడుతున్న ఈ యంగ్‌స్టర్ మరో రికార్డు బద్దలు కొట్టాడు. ఆస్ట్రేలియాతో జరుగుతున్న యూత్ వన్డేలో మెరుపు హాఫ్ సెంచరీ బాదిన వైభవ్.. అత్యధిక సిక్సర్లతో మరో ఫీట్ సాధించాడు. మాజీ టీమిండియా ప్లేయర్ ఉన్ముక్త్ చంద్ పేరిట ఉన్న రికార్డును తన పేరిట రాసుకున్నాడీ చిచ్చరపిడుగు. ఆస్ట్రేలియా పర్యటనలో తనదైన స్టయిల్లో విధ్వంస రచన చేస్తున్నాడు 14 ఏళ్ల వైభవ్. ఐపీఎల్ 18వ సీజన్ ఫామ్ కొనసాగిస్తూ .. ఇప్పటికే ఈ సిరీస్‌లో రెండు మ్యాచుల్లో 40 ప్లస్ స్కోర్‌తో మెరిశాడు. ఈసారి అతడు ఆసీస్ బౌలర్లకు చుక్కలు చూపిస్తూ అర్ధ శతకంతో చెలరేగాడు.

తుఫాన్ ఇన్నింగ్స్ ఆడిన వైభవ్ 4 ఫోర్లు, 6 సిక్సర్లతో వీరంగం సృష్టించి కంగారూ జట్టుపై మొదటి హాఫ్ సెంచరీ నమోదు చేశాడు. అంతేకాదు యూత్ వన్డేల్లో 41 సిక్సర్లతో ఉన్ముక్త్ చంద్ నెలకొల్పిన ఆల్‌టైమ్ రికార్డును బ్రేక్ చేశాడు. ఉన్ముక్త్ 21 ఇన్నింగ్స్‌ల్లో 38 సిక్సర్లు బాదితే.. ఈ లెఫ్ట్ హ్యాండర్ మాత్రం కేవలం 10 ఇన్నింగ్స్‌ల్లోనే 41 సిక్సర్లు కొట్టాడు. ఆకాశమే హద్దుగా విరుచుకుపడిన ఈ యంగ్ గన్ 70 రన్స్ కొట్టడంతో ప్రత్యర్థికి భారత్ భారీ లక్ష్యాన్ని నిర్దేశించింది.

**35 బంతుల్లోనే వంద**

పన్నెండేళ్లకే రంజీల్లో అరంగేట్రం చేసిన వైభవ్‌ను మెగా వేలంలో రాజస్థాన్ రాయల్స్ సొంతం చేసుకుంది. రూ.1.5 కోట్లకు రాజస్థాన్ శిబిరంలో చేరిన ఈ కుర్రాడు తన బ్యాటింగ్‌ను సానబెట్టుకున్నాడు. కెప్టెన్ సంజూ శాంసన్ గాయపడడంతో లక్నోతో మ్యాచ్‌లో వైభవ్‌కు ఓపెనర్‌గా అవకాశం వచ్చింది. తొలి పోరులోనే 35 పరుగులతో ఆకట్టుకున్న ఈ చిచ్చరపిడుగు.. ఆ తర్వాత గుజరాత్ టైటాన్స్‌పై సెంచరీతో గర్జించాడు. ఐపీఎల్ హిస్టరీలోనే రెండో వేగవంతమైన శతకం నమోదు చేశాడు. బౌలర్ మారినా బంతి గమ్యం స్టాండ్స్‌లోకే అన్నట్టు చెలరేగిన వైభవ్.. 35 బంతుల్లోనే వందతో జైపూర్ ప్రేక్షకులకు సెల్యూట్ చేశాడు. అతడి విధ్వంసక ఇన్నింగ్స్‌లో 7 ఫోర్లు, 11 సిక్సర్లు ఉండడం విశేషం.

### నిప్పులు చెరిగిన భారత బౌలర్లు.. బ్యాటింగ్‌లో తడబడినా..!




ఆస్ట్రేలియా-ఏతో జరుగుతున్న రెండో అనధికారిక టెస్ట్ మ్యాచ్‌లో భారత-ఏ బౌలర్లు చెలరేగిపోయారు. అంతకుముందు బ్యాటింగ్‌లో తడబడినా, బౌలింగ్‌లో మాత్రం చెలరేగిపోయారు. తొలి ఇన్నింగ్స్‌లో 194 పరుగులకే ఆలౌటై, ప్రత్యర్థికి 226 పరుగుల భారీ ఆధిక్యాన్ని కట్టబెట్టినా.. రెండో ఇన్నింగ్స్‌లో ఆసీస్‌కు చుక్కలు చూపించారు. రెండో రోజు చివర్లో బౌలింగ్‌కు దిగి కేవలం 7.5 ఓవర్లలో ముగ్గురు ఆసీస్ బ్యాటర్లను పెవిలియన్‌కు పంపారు. 3 పరుగుల వద్దనే ఓపెనర్ల పని పట్టి, మరో 13 పరుగుల తర్వాత నాలుగో నంబర్ ఆటగాడిని ఔట్ చేశారు. ఫామ్‌లో ఉన్న సామ్ కొన్‌స్టాస్‌ను (3) గుర్నూర్ బ్రార్.. మరో ఓపెనర్ క్యాంప్‌బెల్ కెల్లావేను (0) సిరాజ్ ఒలివర్ పీక్‌ను (1) మానవ్ సుతార్ ఔట్ చేశారు. ఫలితంగా ఆసీస్ రెండో రోజు ఆట ముగిసే సమయానికి 16 పరుగులకే 3 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం కలుపుకొని ఆ జట్టు లీడ్ 242 పరుగులుగా ఉంది. కెప్టెన్ నాథన్ మెక్‌స్వీని (11) క్రీజ్‌లో ఉన్నాడు. అంతకుముందు భారత్ తొలి ఇన్నింగ్స్‌లో తడబడింది. ఆసీస్ సాధించిన 420 పరుగుల భారీ స్కోర్‌కు బదులిచ్చే క్రమంలో 194 పరుగులకే ఆలౌటైంది. సాయి సుదర్శన్ (%ఖుఆ ాబఒఫ్ఘుతీయుఅ%) (75) ఒక్కడే ఒంటరిపోరాటం చేశాడు. ఎన్ జగదీసన్ (38), ఆయుశ్ బదోని (21), ప్రసిద్ధ్ కృష్ణ (16 రిటైర్డ్ హర్ట్), కేఎల్ రాహుల్(%ఖూ ఘుఫ్తబశ్రీ%) (11) రెండంకెల స్కోర్లు చేశారు. ?ఆసీస్ బౌలర్లలో థార్న్‌టన్ 4 వికెట్లు తీసి టీమిండియాను దెబ్బకొట్టాడు. మర్ఫీ 2, సదర్‌ల్యాండ్, రొచ్చిక్కియోలీ, కన్నోల్లీ తలో వికెట్ తీశారు. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఆసీస్.. మెక్‌స్వీనీ (74), జాక్ ఎడ్వర్డ్స్ (88), మర్ఫీ (76) అర్ధ సెంచరీలతో రాణించడంతో భారీ స్కోర్ చేసింది. భారత బౌలర్లలో మానవ్ సుతార్ 5 వికెట్ల ప్రదర్శన నమోదు చేశాడు. గుర్నూర్ బ్రార్ 3, సిరాజ్, ప్రసిద్ధ్ తలో వికెట్ తీశారు. కాగా, రెండు మ్యాచ్‌ల అనధికారిక టెస్ట్ సిరీస్, 3 మ్యాచ్‌ల అనధికారిక? వన్డే సిరీస్‌ల కోసం ఆస్ట్రేలియా-ఏ జట్టు భారత్‌లో పర్యటిస్తుంది. ఈ పర్యటనలో ఇదివరకే తొలి టెస్ట్ మ్యాచ్ పూర్తి కాగా.. ఆ మ్యాచ్ డ్రాగా ముగిసింది.

### అమెరికా క్రికెట్ సభ్యత్వంపై సస్పెన్షన్ విధించిన ఐసీసీ

**న్యూఢిల్లీ:** అంతర్జాతీయ క్రికెట్ మండలి కీలక నిర్ణయం తీసుకున్నది. అమెరికా క్రికెట్ సభ్యత్వాన్ని సస్పెన్షన్‌లో పెట్టింది. తక్షణమే తన నిర్ణయాన్ని అమలులోకి తెచ్చింది. గత ఏడాది కాలం నుంచి స్టేక్‌హోల్డర్స్‌తో నిర్వహించిన సమీక్ష ఆధారంగా ఐసీసీ ఈ నిర్ణయం తీసుకున్నది. ఐసీసీ సభ్య దేశంగా యూఎస్ఏ క్రికెట్ వరుసగా ఉల్లంఘనలకు పాల్పడుతున్నట్లు ఐసీసీ తన స్టేట్మెంట్‌లో పేర్కొన్నది. 2028లో లాస్ ఏంజిల్స్‌లో జరగనున్న ఒలింపిక్స్‌లో క్రికెట్‌కు ప్రవేశం కల్పించాలన్న ఉద్దేశంతో ఐసీసీ ఉన్నది. కానీ ఐసీసీ నియమావళిని అమెరికా క్రికెట్ సంఘం పదేపదే ఉల్లంఘిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో యూఎస్ఏ క్రికెట్‌పై సస్పెన్షన్ విధిస్తున్నట్లు ఐసీసీ చెప్పింది. బోర్డు సభ్యుల మీటింగ్‌లో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. క్రికెట్ ఆట దీర్ఘకాలిక ప్రయోజనాల కోసం ఈ నిర్ణయం తప్పలేదని ఐసీసీ పేర్కొన్నది. అయితే ఐసీసీ ఈవెంట్లలో అమెరికా జాతీయ జట్టు పాల్గొనే హక్కు ఉన్నట్లు ఐసీసీ బోర్డు చెప్పింది.



# నాగార్జున 100వ సినిమా డైరెక్టర్ ఇతడే.. అప్పుడే రిలీజ్ ప్లాన్ కూడా..?



ఈ ఏడాది కుబేర, కూలీ సినిమాలతో సూపర్ హిట్స్ అందుకున్నాడు టాలీవుడ్ యాక్టర్ అక్కినేని నాగార్జున. నాగ్ ఇటీవలే కూలీ సినిమాతో సిల్వర్ స్క్రీన్‌పై మెరిసిన విషయం తెలిసిందే. ఇక నాగార్జున కెరీర్‌లో ల్యాండ్ మార్క్ సినిమాగా నిలిచిపోయే 100వ ప్రాజెక్ట్‌పై కొత్త అప్‌డేట్ ఎప్పుడెప్పుడొస్తుందా..? అని మూవీ లవర్స్‌తోపాటు అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. వారి కోసం నాగ్ వందో సినిమాకు సంబంధించిన క్రేజీ వార్త ఒకటి తెరపైకి వచ్చింది. ఈ చిత్రాన్ని తమిళ దర్శకుడు రా కార్తీక్ (%=ఝ ఝుతీష్ట్రఉ౨%) డైరెక్ట్ చేయబోతున్నాడట. త్వరలోనే ఈ సినిమాకు సంబంధించిన అధికారిక ప్రకటన చేయబోతున్నారని ఇన్‌సైడ్ టాక్. అంతేకాదు ఈ మూవీని నాగార్జున 2026 మే నెలలో సమ్మర్ కానుకగా అభిమానుల ముందుకు తీసుకురావాలని ఫిక్స్ అయినట్టు సమాచారం. రాబోయే రోజుల్లో నాగ్ 100 సినిమాకు సంబంధించిన మరిన్ని వివరాలపై స్పష్టత రానుంది. యూనిక్ స్టోరీ టెల్లింగ్, థ్రిల్లింగ్ కథనాలతో తనదైన మార్క్ చూపించే రా కార్తీక్ నాగార్జున కెరీర్ మైల్‌స్టోన్ సినిమాకు దర్శకత్వం వహించబోతున్నాడన్న వార్త ఇప్పుడు ఇండస్ట్రీ సర్కిల్‌లో రౌండప్ చేస్తోంది. ఇంతకీ రా కార్తీక్ నాగ్ కోసం ఎలాంటి కథను సిద్ధం చేశాడు. కూలీలో తొలిసారి నెగెటివ్ షేడ్స్ ఉన్న పాత్రలో నటించిన నాగార్జున మరి రా కార్తీక్‌తో ఎలాంటి కథ చేయబోతున్నాడన్నది అందరిలో ఉత్కంఠ నెలకొంది.

# ఆ మాట నేనెప్పుడూ అనలేదు




మలయాళ యంగ్ బ్యూటీ కళ్యాణి ప్రియదర్శన్ ఇటీవల 'కొత్త లోకా' సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. మలయాళ స్టార్ హీరో దుల్కర్ సల్మాన్ నిర్మాణంలో వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద సంచలనం సృష్టిస్తోంది. సూపర్ హిట్‌గా నిలవడంతో పాటు కళ్యాణి మొట్టమొదటి ఫీమేల్ సూపర్ హీరోగా పేరు దక్కించుకుంది. అలాగే భారీ కలెక్షన్లు రాబడుతూ థియేటర్స్‌లో సక్సెస్‌ఫుల్‌గా కొనసాగుతోంది. ఈక్రమంలో.. కళ్యాణి ప్రియదర్శన్ వరుస ఇంటర్వ్యూలో పాల్గొంటూ పలు కామెంట్స్ చేస్తోంది. ఇక ఇటీవల ఆమె "ఎంతో ఆస్తి ఉన్నప్పటికీ జీవితం విలువ తెలియాలన్న ఉద్దేశ్యంతో మా తల్లిదండ్రులు తనను తన తమ్ముడిని చిన్నతనంలో వియత్నాంలోని ఓ అనాథాశ్రమంలో ఉంచారని.. అక్కడ అనాథ పిల్లలతో కలిసి ఉంటూ వాళ్లు తినే ఆహారమే తిన్నామని అనడం గమనార్హం. నేలపైనే పడుకున్నాం. ఆ అనుభవం జీవితం విలువ ఏంటో నేర్పించింది అని చెప్పుకొచ్చినట్లు తెలుస్తోంది. ఇక ఈ కామెంట్స్ సోషల్ మీడియాలో ఫుల్ వైరల్ అవుతున్నాయి. ఈ విషయం కాస్త కళ్యాణి ప్రియదర్శన్ కంట పడటంతో ఈ అమ్మడు స్పందించి ట్విస్ట్ ఇచ్చింది. ఈ విషయంపై క్లారిటీ ఇస్తూ కీలక విజ్ఞప్తి చేసింది. "ఈ మాట నేనెప్పుడూ అనలేదు. దయచేసి ఇలాంటి అసత్య ప్రచారాలు చేయడం ఆపండి. అసలు నేను అన్నానా లేదా? అనే విషయం తెలుసుకోకుండా తప్పుడు వార్తలు సృష్టిస్తున్నారు. ఇవన్నీ ఫేక్ నమ్మకండి. దయచేసి మీడియా వారు వార్తలు రాసేముందు నిజమా కాదా? అని ధృవీకరించుకోండి. ఈ తప్పుడు వార్తల వల్ల నా కుటుంబ సభ్యులు బాధపడుతున్నారు" అని చెప్పుకొచ్చింది.

# మిరాయ్ టీం సంచలన నిర్ణయం



పవన్ కళ్యాణ్ అభిమానులకు శుభవార్త. 'పవర్ స్టార్' నటించిన 'ఓజీ' సినిమా విడుదల నేపథ్యంలో, తేజ సజ్జా నటించిన 'మిరాయ్' సినిమా నిర్మాణ బృందం ఒక కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతున్న 'మిరాయ్' సినిమాను గురువారం నాడు ప్రదర్శించకుండా, ఆ స్క్రీన్లను పవన్ కల్యాణ్ 'ఓజీ' సినిమాకు కేటాయించారు. ఇది తెలుగు చలనచిత్ర పరిశ్రమలో ఆరోగ్యకరమైన పోటీకి ఉదాహరణగా నిలుస్తోంది. సెప్టెంబర్ 12న విడుదలైన 'మిరాయ్', ఇప్పటికీ అనేక థియేటర్లలో హౌస్‌ఫుల్ కలెక్షన్లతో దూసుకుపోతోంది. ఈ సినిమా ఇప్పటికే రూ. 150 కోట్ల మార్క్‌ను దాటే దిశగా సాగుతోంది. పవన్ కళ్యాణ్ 'ఓజీ' విడుదల రోజు అయిన గురువారం నాడు, తమ సినిమాను ప్రదర్శించకుండా అన్ని థియేటర్ల స్క్రీన్లను 'ఓజీ' సినిమాకు కేటాయించాలని 'మిరాయ్' టీం నిర్ణయించుకుంది. శుక్రవారం నుంచి యథావిధిగా 'మిరాయ్' ప్రదర్శనలు కొనసాగుతాయి. పవన్ కళ్యాణ్ మీద గౌరవంతో తీసుకున్న ఈ నిర్ణయంపై 'మిరాయ్' టీంకు సినీ వర్గాల నుంచి, ప్రేక్షకుల నుంచి ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. సాధారణంగా, పెద్ద సినిమాలు విడుదలైనప్పుడు చిన్న సినిమాల ప్రదర్శనలు నిలిచిపోవడం సహజం. కానీ, మంచి వసూళ్లు సాధిస్తున్న ఒక సినిమా స్వచ్ఛందంగా మరో సినిమా కోసం వైదొలగడం ఒక అరుదైన, ప్రశంసనీయమైన చర్య. ఇది సినిమా పరిశ్రమలో మంచి వాతావరణాన్ని ప్రోత్సహిస్తుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. 'మిరాయ్' సినిమా విజయవంతంగా నడుస్తున్న ఈ సమయంలో, ప్రేక్షకులను మరింత ఆకట్టుకోవడానికి ఇటీవలే 'వైబ్ ఉంది' అనే పాటను కూడా సినిమాలో జతచేశారు. ఈ కొత్త పాటతో సినిమాకు మరింత బలం చేకూరిందని చెప్పవచ్చు.



# బన్నీ మాత్రమే నన్ను ఎంకరేజ్ చేశాడు



తమన్నా.. దాదాపు ఇరవై ఏళ్లుగా సినిమాలు చేస్తూనే ఉంది. కుర్రహీరోయిన్లు వస్తున్నా వాళ్లకి పోటీగా హీరోయిన్, స్పెషల్ సాంగ్స్ చేస్తూ రెండు చేతులా సంపాదిస్తోంది. అయితే తాను ఇప్పుడు ఇలా ఉండటానికి అల్లు అర్జున్ కూడా ఓ కారణం అని చెప్పుకొచ్చింది. రీసెంట్‌గా 'డూ యూ వాన్నా పార్ట్‌నర్' అనే వెబ్ సిరీస్?లో లీడ్ రోల్ చేసింది. దీని ప్రమోషన్స్ కోసం ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ బన్నీ గురించి ఆసక్తికర విషయాన్ని చెప్పుకొచ్చింది. 'అప్పట్లో తెలుగు, తమిళంలో అన్ని రకాల కమర్షియల్ సినిమాలు చేశాను. ప్రతి దానిలోనూ నాలుగైదు సాంగ్స్ ఉండేవి. కానీ అల్లు అర్జున్ మాత్రమే 'బద్రీనాథ్' కోసం నేను కూడా తనతో పాటు సరిసమానంగా డ్యాన్స్ చేయాలని ప్రోత్సాహించాడు. ఫ్లోర్ మూమెంట్స్ నేను కూడా చేస్తానని చెప్పి దర్శకుడిని ఒప్పించి తొలి అవకాశమిచ్చాడు. ఈ మూవీ రిలీజైన తర్వాత నాకు డ్యాన్స్ చేసే ఛాన్సులు చాలా వచ్చాయి. స్పెషల్ నంబర్స్‌కి పాపులర్ అయ్యాను' అని తమన్నా చెప్పుకొచ్చింది. తమన్నా చెప్పింది చూస్తుంటే నిజమే అనిపిస్తుంది. ఎందుకంటే గత కొన్నేళ్లలో బాలీవుడ్?లో హిట్ స్పెషల్ సాంగ్స్ ఈమె కనిపించింది. 'ఆజ్ కీ రాత్', నషా, స్పింగ్ జరా, గఫూర్.. ఇలా తదితర పాటల్లో ఓవైపు గ్లామర్ చూపిస్తూ మరోవైపు తన అందచందాలతో అందరినీ మంత్రముగ్ధుల్ని చేసింది. అలానే అ?ల్లు అర్జున్ ఇప్పుడు పాన్ ఇండియా స్టార్ కావడం చూస్తుంటే చాలా ఆనందంగా ఉందని చెప్పింది.

తమన్నా వ్యక్తిగత విషయానికొస్తే ప్రస్తుతం ఈమె వయసు 35 ఏళ్లు. వయసు పెరుగుతున్నా సరే ఈమెకు అవకాశాలు వరసగా వస్తూనే ఉన్నాయి. అలానే మొన్నమొన్నటివరకు నటుడు విజయ్ వర్మతో డేటింగ్ చేసింది. పెళ్లి కూడా చేసుకుంటారేమోనని అందరూ అనుకున్నారు. కానీ వీళ్లిద్దరూ బ్రేకప్ చెప్పేసుకున్నారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com